
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



అబ్బురపడేలా.. అమరావతి

అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్ఎస్ మెడిసిటీకి ఆయన శంకు స్థాపన చేశారు. బీఆర్ శెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీలు రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు. వచ్చే విజయదశమి నాడు ప్రభుత్వ శాశ్వత భవనాలు నిర్మించటానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఇదంతా రైతులు భూములివ్వడం వల్లే సాధ్యమవుతోందని సీఎం చెప్పారు.



- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- నమ్మకంతో భూములిచ్చినందుకు ధన్యవాదాలు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన

8



పోలీస్ బాస్ కార్యాలయం.. అత్యాధునికం

- పూర్తి హంగులతో రూపుదిద్దుకున్న డీజీపీ కార్యాలయం
- ఈ నెల 16న భవన సముదాయం ప్రారంభం



7

తెనాలి కళాఖ్యాతి ప్రతిధ్వనించాలి

- భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ విజయభాస్కర్
- ఉత్సాహంగా రెండో రోజు బాలల నాటికల పోటీలు

10,11



తప్పెవన్నారు నాటికలో సన్నివేశం

మిర్చియార్డులో మళ్లీ మచ్చు కాయల వివాదం

10,11

స్కూల్ బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- 16 మందికి గాయాలు

3

హాస్టళ్ల క్లోజ్.. గురుకులాలు లేవు..!

- ఎస్సీ విద్యార్థుల ఇక్కట్లు
- విద్యకు దూరమవుతున్న వైనం
- అధికారులు, సిబ్బందికి పని లేకుండానే జీతాలు
- ఇదీ సాంఘిక సంక్షేమ శాఖ తీరు

నరసరావుపేట కాలనీలోని ఎస్సీ బాలుర వసతి గృహం



19

పేద విద్యార్థుల సంక్షేమం కరువవుతోంది. ఎస్సీ వసతి గృహాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. గురుకులాల పేరుతో జిల్లాలో ఎస్సీ బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం మూసి వేసింది. వీటిస్థానంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని రెండేళ్ల క్రితం ప్రకటించింది. హాస్టళ్లు మూసివేసిన పాలకులు గురుకులాల ఏర్పాటును మరిచారు. దీంతో ఎస్సీ విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. వసతి దూరమవ్వటంతో విద్యకూ దూరమవుతున్నారు.

ఇసుక అక్రమాలపై కఠిన చర్యలు

విజిలెన్స్ ఎస్పీ శోభామంజరి



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో ఇసుక అక్రమాలపై కఠినచర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇళ్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని రెండేళ్ల క్రితం ప్రభుత్వం నిర్ణయించింది. ఇసుక క్వారీల నుంచి లారీలు, ఇతర వాహనాల రవాణా ఖర్చులు, లోడింగ్ చార్జీలు మాత్రమే తీసుకోవాలి. కొన్ని ప్రాంతాల్లో లోడింగ్, రవాణా ఖర్చులు రూ.15వేల వరకు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఆయా ప్రాంతాల నుంచి సమాచారం సేకరించి తగిన చర్యలు తీసుకుంటుంది. ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులు జిల్లాలో ఎక్కడైన ఇసుక క్వారీల వద్ద ఎక్కువ ధర తీసుకుంటే తమ దృష్టికి తేవాలి. ప్రభుత్వం ఇసుక పంపిణీ వ్యవహారంలో కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. లబ్ధిదారుల వద్ద దళారులు, కాంట్రాక్టర్లు ఎక్కువ ధర తీసుకుంటే సహించేది లేదు. జిల్లాలో ఇసుక అక్రమాలు, ఎక్కువ ధర తీసుకున్నా, అవకతవకలకు పాల్పడినా లబ్ధిదారులు 80082 03288 అనే నెంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫొటోలు, సమాచారం మెసేజ్ రూపంలో పంపితే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాం.

- మీ ఫొటోతో తపాలా బిళ్లలు
- రూ.300 చెల్లిస్తే చిత్రంతో 12 స్టాంపులు
- వేడుకలకు సరికొత్త బహుమతులు
- ఆదాయ పెంపు మార్గాల్లో తపాలా శాఖ

స్పెషల్.. స్టాంప్



చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రకాశ్ దంపతులు తమ మొదటి పెళ్లిరోజు జరుపుకొంటున్నారు. అతడి స్నేహితుడు వెంకట్ ప్రకాశ్ పెళ్లిరోజు బహుమతిగా ఓ కవరును అందించాడు. తెరిచి చూడగానే అందులో ప్రకాశ్ పెళ్లినాటి చిత్రాలతో కూడిన తపాలా స్టాంపులు ఉన్నాయి. ప్రముఖుల చిత్రాలతో మాత్రమే విడుదలయ్యే తపాలా బిళ్లలు ఇలా తమ జంట చిత్రంతో కనిపించడంతో సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఇది ఎలా సాధ్యమైందని ఆశ్చర్యపోయారు.

చిలకలూరిపేట అర్బన్ : సమాచార, సాంకేతిక రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తపాలా శాఖ ప్రైవేటు రంగం నుంచి విపరీతమైన పోటీని ఎదుర్కొంటోంది. ఇప్పటికే టెలిగ్రాం లాంటి సేవలను నిలిపివేసింది. సాధారణ పోస్టల్ సర్వీసులు నామమాత్రంగానే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సంస్థ మనుగడ కోసం ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే మై ఫొటో.. మై స్టాంపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో వివిధ రంగాల్లో విస్తృత సేవలందించి, గుర్తింపు పొందిన వ్యక్తుల చిత్రాలతో ప్రత్యేక తపాలా బిళ్లలను విడుదల చేసేవారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధులు, సమాజ సేవకుల గౌరవార్థం వారి చిత్రాలతో స్టాంపులు విడుదల చేసేవారు. ప్రస్తుతం సామాన్యుడు సైతం తపాలా బిళ్లలపై తమ చిత్రాలను చూసుకునే వెసులుబాటు లభించింది. ఇందుకు రూ.300 చెల్లిస్తే రూ.5 విలువ కలిగిన 12 బిళ్లలను తపాలా శాఖ ఇస్తుంది. జిల్లాలోని గుంటూరు, తెనాలి, నర్సరావుపేట డివిజన్ పరిధిలోని తపాలా కార్యాలయాలలో ఇందుకోసం 2 వేలకు పైగా దరఖాస్తులు అందాయి. వీటిలో చాలామందికి అధికారులు వారు కోరుకున్న చిత్రాలతో కూడిన స్టాంపులను అందించడం జరిగింది. ఈ పథకానికి మరింత విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలోకి తీసుకువెళ్లి అధిక ఆదాయాన్ని గడించాలని తపాలా శాఖ యోచిస్తోంది. ఇందుకోసం ప్రణాళికలను కూడా సిద్ధం చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

గుర్తింపు పొందవచ్చు..

సమాజంలో గుర్తింపు ఎంతో ముఖ్యం ఇందుకోసం ఎన్నో ప్రయత్నాలు, ఎంతో డబ్బు ఖర్చు చేస్తుంటారు. ఇలాంటి వారు తమ ముఖచిత్రంతో కూడిన స్టాంపు బిళ్లలను తయారు చేసుకొని వాటిని వినియోగించడం ద్వారా గుర్తింపు పొందవచ్చు. తమ స్నేహితులు, బంధువు పెళ్లిరోజు, పిల్లల పుట్టినరోజున బహుమతిగా వారి చిత్రంతో కూడిన స్టాంపు బిళ్లలను అందించవచ్చు. తపాలా శాఖ కూడా దీనిపై విస్తృత ప్రచారం చేసి మరింత ఆదాయం పొందేందుకు ప్రయత్నిస్తోంది.



దంపతుల చిత్రంతో విడుదలైన తపాలా బిళ్లలు

కార్పొరేట్ మై స్టాంపు...

సామాన్యులకే కాకుండా తపాలా శాఖ కార్పొరేట్ సంస్థలు, కళాశాలలు, పరిశ్రమల వారికి కూడా ఈ అవకాశాన్ని కల్పించింది. ఏదైనా సంస్థ తమ పరిశ్రమ, కళాశాల పేరిట స్టాంపులు పొందాలనుకుంటే సంబంధిత అధికారులకు ముందుగా దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకు రూ.15 లక్షల విలువైన 5వేల స్టాంపు షీట్స్‌ను ఆర్డర్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా ఆర్డర్ చేసిన పరిశ్రమలు, కళాశాలలు, కార్పొరేట్ సంస్థలకు తపాలా శాఖ రూ.3లక్షల రాయితీని అందిస్తుంది. అంటే రూ.12లక్షలు మాత్రమే వారు శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా దరఖాస్తున్న వారికి వారి సంస్థ/పరిశ్రమ పేరిట కార్పోరేట్ మై స్టాంపులను అందిస్తారు. ఇవి తపాలా శాఖ ద్వారా పంపించే అన్ని రిజిస్టర్ పోస్టులకు చెల్లుబాటు అవుతాయి.

సద్వినియోగం చేసుకోండి..

మీ చిత్రంతో కూడిన స్టాంపులను కేవలం రూ.300కే అందిస్తున్నాం. ఇందుకోసం పాస్‌పోర్టు సైజు ఫొటోతోపాటు ఆధార్ కార్డు నకలు ఇవ్వాలి. వారంలోగా స్టాంపులు సిద్ధమై వస్తాయి. మైఫొటో.. మైస్టాంపు, కార్పొరేట్ మై స్టాంపులపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధ చేశాం. త్వరలో కళాశాలలు, పరిశ్రమల్లో ప్రచార కార్యక్రమాలను ప్రారంభించనున్నాం.


- శ్రీనివాసులు, సూపరింటెండెంట్, నర్సరావుపేట



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి నవంబర్ 30 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 10వ తేదీకి శుక్రవారం జారీ చేస్తారు.

కాటేజీలు: సెప్టెంబర్ 13 నుంచి 20 వరకు ఖాళీలు ఉన్నాయి.

రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



పేరేచర్లలో స్కూల్ బస్సును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

16 మంది విద్యార్థులకు గాయాలు



చెట్టును ఢీకొట్టిన స్కూల్ బస్సు. గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దీపిక, అన్వర్. క్షతగాత్రులను పరిశీలిస్తున్న ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీహరి

ఫిరంగిపురం/ గుంటూరు (సంగడిగుంట)/ గుంటూరు: స్కూల్ బస్సును ఆర్టీసీ బస్సు ఢీకొనగా 16 మంది బాలలతో పాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన గుంటూరు - కర్నూలు రహదారిపై మండలంలోని అమీనాబాద్ తులసీ సీడ్స్ కంపెనీ వద్ద గురువారం జరిగింది.

పోలీసుల కథనం ప్రకారం... పేరేచర్లకు చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు ఉదయం 8:30 గంటల సమయంలో అమీనాబాద్ గ్రామంలోని బాలలను తీసుకురావడానికి వెళ్తోంది. తులసీ సీడ్స్ కంపెనీలో పని చేస్తున్న కార్మికుల బాలల కోసం బస్సును డ్రైవర్ స్లో చేశాడు. ఇంతలో గుంటూరు నుంచి నరసరావుపేట వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా వస్తూ స్కూల్ బస్సును వెనుక నుంచి ఢీకొంది. దీంతో స్కూల్ బస్సు రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ క్రమంలో స్కూలు బస్సుకోసం వస్తున్న ఎల్‌కేజీ విద్యార్థి అన్వర్, అతడి తల్లి ఆఫ్రిన్‌ను బస్సు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. స్కూల్ బస్సు డ్రైవర్ చుక్కా మాణిక్యరావు, విద్యార్థి రాజేష్ పేరేచర్ల ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన బాలలు, ఆఫ్రిన్ గుంటూరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

గుంటూరు ఆస్పత్రిలో విద్యార్థులకు చికిత్స

పేరేచర్ల వద్ద స్కూల్ వ్యాన్‌ను ఆర్టీసి బస్సు ఢీకొన్న ఘటనలో 16 మంది విద్యార్థులకు గాయాలు కాగా వీరందరినీ గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువచ్చారు. 14 మంది విద్యార్థులకు ప్రథమ చికిత్స అనంతరం పంపించారు. అన్వర్, దీపికలకు గాయాలు తీవ్రం కావడంతో ఐసీయూలో ఉంచి చికిత్సను అందిస్తున్నారు. వీరిద్దరి పరిస్థితి నిలకడగా ఉందని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

ప్రమాదంపై విచారణ: ఆర్టీసీ ఆర్‌ఎం

పేరేచర్లలో స్కూల్ బస్సును ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొన్న ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఆర్‌ఎం శ్రీహరి సంఘటనా ప్రదేశానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం గుంటూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. ప్రమాదంపై విచారణకు ఆదేశించామని, విచారణ నివేదిక అందిన వెంటనే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు చేపడతామని ఆర్‌ఎం స్పష్టం చేశారు.

ఎలుకల మందు తాగి ఆత్మహత్య

పెదగార్లపాడు(దాచేపల్లి): ఎలుకల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని పెదగార్లపాడుకు చెందిన కోడిరెక్కల బ్రహ్మం (40) భార్యాబిడ్డలను వదిలేసి కొద్ది రోజుల తర్వాత మళ్లీ వారి వద్దకే చేరాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై ఎలుకల మందు తాగడంతో జీజీహెచ్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం, గుంటూరు

ఆర్.సి.నెం. 2899/జి1/2017 తేది. 04.08.2017

ప్రకటన

2017-2018 ఆర్థిక సంవత్సరములో గుంటూరు జిల్లాలోని ప్రయివేటు నర్సింగ్ విద్యాసంస్థలలో జనరల్ నర్సింగ్ కోర్సులో (3సంవత్సరములు) చేరుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. కావున జనరల్ నర్సింగ్ కోర్సులో (3 సంవత్సరములు) చేరు అభ్యర్థులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి వెబ్ సైట్ i.e. http://dme.ap.nic.in నందు log in అయిన పిదప వారి అప్లికేషను down load చేసుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయమునకు అందచేయవలయును.

షెడ్యూలు: 01. రిజిస్ట్రేషన్ ఫీజు చివరి తేది. 01.09.2017,

02. అప్లికేషన్లు పెట్టుకొనుటకు చివరి తేది. 01.09.2017,

03. ప్రయివేటు విద్యా సంస్థలలో అప్లయ్ చేసినవారు వారి down load చేసిన అప్లికేషన్లను ఈ కార్యాలయములో కన్వీనరు కోటా వారు. 02.09.2017 సాయంత్రము 05.00 గంటల లోపు అందజేయ వలయును.

వివరములకు వెబ్ సైట్ i.e. http://dme.ap.nic.in నందు చూడగలరు.

సం/- డా॥ ఆర్. శ్యామల

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి, గుంటూరు

బావిలోపడి మృత్యువాత

నరసరావుపేట లీగల్: ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని పెట్లూరివారిపాలెంకు చెందిన వెంకట్రామయ్య(38) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్టు మృతుడి బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడు మంగళవారం నుంచి కనిపించకుండా పోయాడు. గురువారం గ్రామంలోని ఓ బావిలో శవమై తేలాడు.

అలహాబాద్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

ప్రధాన కార్యాలయం: 2, నేతాజీ సుభాష్ రోడ్, కోల్‌కతా 700 001
జోనల్ కార్యాలయం: హిమాయత్‌నగర్, హైదరాబాద్
శాఖ కార్యాలయం: గుంటూరు

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు నిబంధనలలోని రూల్ 4 & 8తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అతని (అధీకృత అధికారి)కి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ శ్రీ శివ నాగరాజ కుమార్ ధీకొండ తండ్రి వెంకటేశ్వర్లు భాగస్వామి, **ఋణగ్రహీత & తనఖాదారు** శ్రీమతి కోమల కుమారి ధీకొండ భర్త శివ నాగరాజ కుమార్ (భాగస్వామి) D.No.12-11-6, 8వ లైన్, గుంటూరు వారి తోట, కొత్తపేట, గుంటూరు జిల్లా వారికి జారీ చేసిన **రూ.80,86,824/- (రూపాయలు ఎనభై లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు మాత్రమే)** మొత్తం కొరకు **08.07.2016** తేదీ గల డిమాండ్ ప్రకటన అందజేసిన 60 రోజుల కాలవ్యవధి తర్వాత **M/s లీల మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్, భాగస్వాములు: శ్రీ శివ నాగరాజ కుమార్ ధీకొండ తండ్రి వెంకటేశ్వర్లు మరియు శ్రీమతి కోమల కుమారి ధీకొండ భర్త శివ నాగరాజ కుమార్**కు చెందిన దిగువ తెలిపిన ఆస్తిని **అలహాబాద్ బ్యాంక్** అధీకృత అధికారి **07.08.2017**న స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా ఋణగ్రహీత, హామీదారులు & తనఖాదారు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

దిగువ తెలిపిన ఆస్తితో ఎటువంటి వ్యవహారాలు జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారులు & తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకం ఇందుమూలంగా హెచ్చరింపబడుచున్నారు మరియు ఆస్తితో జరిపే ఎటువంటి వ్యవహారమైనా సదరు మొత్తంపై మొత్తం వడ్డీ మరియు ఇతర సకలవిధ చార్జీలు **అలహాబాద్ బ్యాంక్, గుంటూరు శాఖ** చార్జికు లోబడి ఉంటాయి.

శ్రీ శివ నాగరాజ కుమార్ ధీకొండ తండ్రి శ్రీ వెంకటేశ్వర్లుచే బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు:

D.No.25-27-42 సమీపాన గల ప్లాట్ నం.6 గల 630.6/9 చ.గజాల విస్తీర్ణ మొత్తంలో 315.3/9 చ.గజాలు లేదా 263.66 చ.మీ.ల విస్తీర్ణ ఖాళీ ఇంటి స్థలం దక్షిణ వైపున ఉన్న ప్లాట్ నం.5 మరియు 6లో ప్లాట్లలోకి విభజించిన ఎ.3.061/2 సెంట్ల విస్తీర్ణం, D.No.164/, 165/B మరియు 167/A1, గుంటూరు ULC సర్వే ప్రకారం మరియు ఎ.6-13 సెంట్ల విస్తీర్ణం, D.No.164/, 165/B మరియు 167/A, అంకిరెడ్డి పాలెం గ్రామం, టౌన్ సర్వేలో లేని గుంటూరు మున్సిపల్ ఏరియా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు జిల్లా.

సరిహద్దులు: తూర్పు: 33 అ.వెడల్పు డొంక రోడ్ 36 అ., **దక్షిణం:** ప్లాట్ నం.7.79 అ.లో స్థలం, **పడమర:** ఇతరులకు చెందిన స్థలం 36 అ., **ఉత్తరం:** కలకోటి సుబ్బారెడ్డికి చెందిన ప్లాట్ నం.5లో స్థలం.

ప్లాట్ నం.6లో గల ఖాళీ ఇంటి స్థలం 315.3/9 చ.గజాలు లేదా 263.66 చ.మీ.ల ఖాళీ ఇంటి స్థల సరిహద్దులలో మాత్రమే (ఈ ఆస్తి Doc No.4503/2012, S.R.O. నల్లపాడుకు చెందినది).

తేది : 07.08.2017 సం/- అధీకృత అధికారి, అలహాబాద్ బ్యాంక్

बैंक ऑफ़ इंडिया BOI బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ శాఖ,
10-1-1199/2, పి.టి.ఐ. బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్ - 500 004.
టెలి: 040-23328143, 040-23322861, ఇ-మెయిల్ : Asset Recovery.Telangana@bankofindia.co.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9 క్రింద ఋణగ్రహీతకు అమ్మకం ప్రకటన

పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా, బ్యాంక్ అధీకృత అధికారిచే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** తరఫున దిగువ తెలిపిన ఆస్తులు స్వాధీనం చేసుకోనబడినవి. ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా సదరు చట్టంలోని రూలు 8 & 9 క్రింద **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదికో"**పై దిగువ ఇందులో వివరించిన ఆస్తులు విక్రయించుటకు బ్యాంకు అధీకృత అధికారి నిర్ణయించినారు.

ఋణగ్రహీతలు/హామీదారుల పేరు మరియు మొత్తం బకాయి	ఆస్తి వివరణ
1. M/s చాంద్ విజువల్స్, 8-2-686/9/5 (P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్. **2) శ్రీ చాంద్ షేక్,** 8-2-686/9/5 (P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్. **(3) శ్రీ సుభాని షేక్** 8-2-686/9/5 (P), పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, రోడ్ నం.12, బంజారాహిల్స్, హైదరాబాద్. **బకాయి మొత్తం: రూ.51,89,516/-** + సాలినా 14.00% వడ్డీ + నగదు క్రెడిట్‌లో 28.06.2016 నుండి నెలవారి వాయిదాలతో అపరాధ వడ్డీ సాలినా 2.00% మరియు రూ.1,83,05,483.12@ 14.50% సాలీనా + బ్యాంక్‌చే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ పరిమితులకు సంబంధించి 30.06.2016 నుండి నెలవారీ వాయిదాలతో సాలీనా 2.00% మరియు వ్యయం ఆస్తి సంప్రదించు నంబర్లు: **040-23323923,** 23323924 క్రెడిట్ Dept: 23300449, శాఖ: ఖైరతాబాద్	M/s. శ్రీ సుభాని షేక్, తండ్రి స్వర్గీయ శ్రీ కరీం సాహెబ్ పేరున గల ఆంధ్రప్రదేశ్, **గుంటూరు టౌన్, మండలం & జిల్లా,** రాఘవనగర్, సర్వే నం.455 ఇం.నం.15-11-102 (పాత నం.6-9-96) వద్ద గల సర్వీసులు మరియు ఇతర వసతులు, నిర్మాణాలు, ఇతర కట్టడాలతో సహా దానిపై నిర్మించిన భవనము మరియు 102 చ.గ. లేదా 85.28 చ.మీ. విస్తీర్ణ భూమి మరియు సరిహద్దులు దిగువ విధంగా: **ఉత్తరం:** నవభారత్ కాలనీ, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** బావి ప్రదేశం, **పడమర:** షేక్ బాబుకు చెందిన ఇల్లు. **రిజర్వు ధర: రూ.25,11,000/- బయానా: రూ.3,00,000/-**

అమ్మకం తేదీ మరియు సమయం : 12.09.2017న ఉ.11.00 గం. నుండి మ.1.30 గం. వరకు (అమ్మకం పూర్తయ్యేంత వరకు వివిధ పొడిగింపులతో)

ఆస్తి తనిఖీ తేది/సమయం: 01.09.2017న ఉ.11.00గం. నుండి మ.2.00గం.మధ్య

నియమ & నిబంధనలు :

1. వెబ్‌సైట్ https://boi.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్‌గా అమ్మకం వేలం జరుపబడును. **2.** ఆసక్తిగల బిడ్డర్లు చెల్లుబాటులోగల ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. ఇ-వేలంలో పాల్గొనుటకు సంబంధించి ఏదేని వివరాల కొరకు **M/s. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, B-704/705, వాల్ స్ట్రీట్ II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ సమీపాన, ఎలిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006ని** సంప్రదించవచ్చును. (సంప్రదించు నం. **079-40230825/826/827/816 నుండి 824, మొబైల్ నం. 8341410158, ఇ-మెయిల్ ID : telangana@auctiontiger.net, support@auctiontiger.net) 3.** బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు, వారి బిడ్లను దాఖలు చేయుటకు ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.auctiontiger.netను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు. **4.** బిడ్లు సంబంధిత వివరాలతో నిర్దిష్ట నమూనాలో ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ విధానం ద్వారా **అమ్మకం తేదీనా** లేదా ఆలోగా దాఖలు చేయాలి. **5.** బిడ్ల దాఖలకు ముందు **ఖాతా నం. 863090200000033, బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ, హైదరాబాద్, IFSC కోడ్ : BKID0008630** జమకు నగదు/చెక్/ RTGS / NEFT ఫండ్ బదిలీ ద్వారా బయానా (EMD) చెల్లించాలి. **6.** బయానా UTR నంబరు సూచిస్తూ ఎన్‌క్లోజర్లతోపాటు తగువిధంగా నింపిన బిడ్ ఫారం కాపీని పైన తెలిపిన చిరునామా/ ఇ-మెయిల్‌కి వేలం తేదీకి ముందు పంపవలెను. ఆస్తి రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడును. అయితే, **రూ.10,000/-** కనీస మొత్తంతో రిజర్వు ధర కంటే ఎక్కువగా బిడ్ ధరను కోట్ చేయవలెను మరియు వేలంలో ఒక బిడ్డరు కంటే ఎక్కువమంది పాల్గొన్నచో ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో **రూ.15,000/-** గుణాంకాలలో వారి తదుపరి ఆఫర్లను బిడ్డరు పెంచుకొనవచ్చును. **7.** కృతార్థులైన బిడ్డర్లు అమ్మకం యొక్క అదే రోజున లేదా తరువాతి పనిదినమున బయానాతో కలిపి అమ్మకం ధరలో 25% చెల్లించాలి అమ్మకం నిర్ధారణ / అంగీకారం వారికి తెలియజేయబడిన **15 రోజులలో**గా అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. పైన తెలిపిన విధంగా SARFAESI చట్టంలోని చట్టం 9 (4) ప్రకారం అధీకృత అధికారిచే తదుపరి సమయం మంజూరు చేయవచ్చును మిగిలిన మొత్తం లేదా మొత్తంలో **25%** చెల్లించుటలో విఫలమైన సందర్భంలో, ఇప్పటికే చెల్లించిన మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును మరియు విఫలమైన కొనుగోలుదారు ఆస్తికిగల అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు. **8.** బ్యాంకు నిర్ధారణకు లోబడి విక్రయం ఉంటుంది. ఋణగ్రహీత/హామీదారు అమ్మకం తేదీకి లేదా రిజిస్ట్రేషన్ రూపంలో ఆస్తి బదిలీకి ముందు పూర్తి మొత్తం బ్యాంకుకు చెల్లించినచో ఎలాంటి అమ్మకం జరుపబడదు/ప్రభావితం చూపబడదు/ప్రభావితమైన అమ్మకం రద్దు చేయబడును మరియు అమ్మకం నిర్వహించిన తరువాత అమ్మకం రద్దయిన సందర్భంలో బిడ్డరు బ్యాంక్‌పైగల ప్రయోజనంతోపాటు ఎటువంటి స్వభావంగల ఏదైనా క్లెయిమ్ కలిగి ఉండదు. కృతార్థులు కాని బిడ్డర్లకు **ఇ-వేలం** ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత బయానా వాపసు ఇవ్వబడును. **9.** ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది నిబంధన"**పై విక్రయించబడును.కాగోరు బిడ్డర్లు బిడ్లు దాఖలు చేయుటకు ముందు బ్యాంక్ చార్జీలే కాకుండా ఏదేని అథారిటీ యొక్క ఆస్తిపై ఏదేని క్లెయిమ్/కోర్టు కేసు/దావా, చార్జీలకు సంబంధించి తమ సొంత విచారణలు చేసుకోవాలి మరియు ఆస్తి పరిమాణం, నాణ్యత,విస్తీర్ణం,టైటిల్ గురించి తాము సంతృప్తి చెందాలి, బిడ్ దాఖలు చేసిన తరువాత ఏదేని ఇతర విషయంపై లేదా ఆస్తిపై చార్జీలు/తాకట్టు ఋణ భారాలు, అమ్మకానికి తీసుకు రాబడిన ఆస్తి మొ॥ వాటికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు. **10.** ఎటువంటి కారణం తెలుపకుండా అమ్మకం నిలిపివేయు, వాయిదా వేయు/ రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ని అంగీకరించు లేదా తిరస్కరించు మరియు ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్పు చేయుటకు కూడా పూర్తి హక్కు మరియు విచక్షణ క్రింది సంతకందారు కలిగియున్నారు. **11.** ఆస్తులకు సంబంధించి అమ్మకం సర్టిఫికెట్ జారీ సమయమున లేదా తరువాత ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్ పన్నులు, రేట్లు మరియు ఔట్ గోయింగ్స్, ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు,అమ్మకం సర్టిఫికెట్/ల వంటి వాటితో సహా స్టాంప్ డ్యూటీ, చార్జీలు కొనుగోలుదారు భరించాలి. గెలుపొందిన బిడ్డరు పేరు మీద మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **12.** కాగోరు కొనుగోలుదార్లు అతని/ఆమె ఖర్చులతో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో ఆస్తి తనిఖీ చేసుకొనవచ్చును. ఆస్తి తనిఖీ మరియు ఆస్తి యొక్క తదుపరి వివరాల కొరకు పైన ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించగలరు. **13.** కాగోరు బిడ్డర్లు బ్యాంకులోగల టైటిల్ డీడ్స్ కాపీలను అమలుపరచవల్సిందిగా మరియు జాగ్రత్త కోసం ఇటీవలి తాకట్టు ఋణభారాల ధృవీకరణ పత్రం మరియు ఇతర రెవెన్యూ/మున్సిపల్ రికార్డులను పరిశీలించవల్సిందిగా మరియు ఆస్తిపై ఏదేని తాకట్టు ఋణభారాలు మరియు టైటిల్‌పై సంతృప్తి చెందవల్సిందిగా సూచించబడుచున్నారు. **14.** బిడ్డర్లకు ఇచ్చిన యూజర్ ID నుండి వేయబడిన అన్ని బిడ్లు అతను/ఆమె ద్వారా మాత్రమే వేయబడినట్లు భావించబడును. **15.** బిడ్డరు అమ్మకం నియమనిబంధనలను చదివి మరియు అర్థం చేసుకొని, వాటికి కట్టుబడి ఉన్నట్లు భావించవలెను. **16.** పైన తెలిపిన నిబంధనలు మరియు కాలానుగుణంగా సవరించబడిన విధంగా SARFAESI చట్టం, రూల్సు 2002లో నిర్దేశించిన నియమాలకు లోబడి మరియు ఏదేని కోర్టు/ట్రిబ్యునల్ సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న కేసులు/దావాపై ఆధారపడి కూడా అమ్మకం ఉంటుంది. **17.** బిడ్డర్లు వారు ఎంచుకున్న ప్రదేశాల నుండి బిడ్డింగ్ కొరకు **ఇ-వేలంలో** పాల్గొనవచ్చును / ఇంటర్నెట్ కనెక్టివిటీ గురించి బిడ్డరు తనంతతాను ధ్రువీకరుచుకొనవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్ డౌన్, విద్యుత్ అంతరాయాలు మొ॥ వానికి బ్యాంక్ / సర్వీస్ ప్రొవైడర్ ఎలాంటి బాధ్యత వహించరు.

ఋణగ్రహీత మరియు హామీదారులకు అమ్మకం ప్రకటన

డియర్ సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 మరియు దానిలో రూపొందించిన నియమాల క్రింద అన్ని అమ్మకం అధికారాలు వినియోగిస్తూ ఈ అమ్మకం ప్రకటనను జారీ చేయుటకు పూర్తి అధికారాలను బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు కలిగియున్నారు. పైన తెలిపిన బ్యాంక్‌చే మంజూరు చేయబడిన అడ్వాన్స్‌లకు సంబంధించి నెలవారీ వాయిదాలు , వ్యయాలు మరియు చార్జీలు వగైరాతో బకాయి మొత్తాలు మరియు వడ్డీ చెల్లించుటలో మీరు విఫలమైనారు. అందువలన, 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంక్ డిమాండ్ ప్రకటన జారీ చేసింది. 60 రోజులు దాటిన తరువాత కూడా మొత్తాన్ని చెల్లించుటలో మీరు విఫలమైనారు.అందువలన, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ,పైన తెలిపిన షెడ్యూలులో మరింత స్పష్టంగా వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు మరియు వార్తా ప్రకటన ప్రచురణ తేదీకి ముందు మొత్తం చెల్లించాలని మీకు అమ్మకం ప్రకటనలు జారీ చేశారు.అమ్మకానికి నిర్ణయించిన తేదిలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు మీకు ఇందుమూలంగా ఈ ప్రకటన ఇవ్వబడింది, లేనిచో సదరు ఆస్తి విక్రయించబడును మరియు మిగులు బకాయి ఏదైనా ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో మీ నుండి రాబట్టుకొనబడును. డిమాండ్ ప్రకటనకు, స్వాధీనం చేసుకొనుటకు, మదింపు మరియు అమ్మక ఆస్తులు వగైరాలకు సంబంధించిన అన్ని ఖర్చులు అమ్మకం ప్రొసీడ్స్ నుండి మొదట తగ్గించబడతాయి అని గమనించగలరు. బయానా డిపాజిట్‌తో కలుపుకొని అందులోని నియమ నిబంధనలతో నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు తగిన కొనుగోలుదారులను తీసుకొనుటకు మీకు స్వేచ్ఛ కలదు. అవి దిగువ సంతకందారుచే వసూలు చేయబడవచ్చును మరియు అమ్మకం ప్రొసీడ్స్‌లో మిగిలినది పైన తెలిపిన విధంగా మీ బకాయి నిమిత్తం తగిన విధంగా వసూలు చేయబడతాయి. తదనంతరం రాబట్టుకొనవలసిన మొత్తం మిగిలిన బకాయి మొత్తం చెల్లించు సమయంలో పరిశీలనలోకి తీసుకొనబడుతుంది

ప్రదేశం : హైదరాబాద్, తేది : 11.08.2017 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

రెంటచింతలకు నూతనంగా మూడు రేషన్ షాపులు

రెంటచింతల: మండలానికి నూతనంగా మూడు రేషన్ దుకాణాలు మంజూరైనట్లు తహసీల్దార్ గర్నే పూడి లెవి తెలిపారు. పాలువాయిలోని 20, 21నెంబర్ రేషన్ షాపులకు దరఖాస్తు చేసుకోవాలని అందులో ఒకటి ఓసి మహిళ, మరొకటి ఎస్టీలకు కేటాయించారన్నారు. రెంటచింతలలోని 5, 10 నెంబర్ షాపులను ఓసీ జనరల్‌కు ఇచ్చారన్నారు. 10వ తరగతి పాసై, 40 సంవత్సరాల్లోపు ఉన్న వారు ఈ నెల 19లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మండలం మొత్తం మీద ఇప్పటి దాకా 34 షాపులుండగా, 37 కాబోతున్నాయని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మంగమ్మ

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

మాచర్ల: డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఆమె డ్వాక్రా మహిళలతో సమావేశమయ్యారు. మంజూరైన రుణాలతో వ్యాపారాలు నిర్వహించుకుంటూ ఆర్థికంగా ఎదగాలన్నారు. పిల్లలను చదివించుకుంటూ కుటుంబానికి ఆసరాగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సిబ్బంది కాకర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షల చంద్రన్న బీమా మంజూరు

రెంటచింతల: చంద్రన్న బీమా పథకం కింద రూ.5 లక్షలు మంజూరైనట్లు వెలుగు ఏపీవో అంకమరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 2న పాలువాయిగేట్ గ్రామానికి చెందిన ముప్పూరి సాంబశివరావు ద్విచక్రవాహనంపై గురజాలకు వెళ్తుండగా, రెంటచింతల గోలి వాగు సమీపంలో ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఆ సమయంలో చెట్టు కిందకు చేరడంతో అతనిపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రన్న బీమా కింద మంజూరైన చెక్కును గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందచేస్తామని అంకమరావు తెలిపారు.

సులభ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు కసరత్తు

- స్వచ్ఛ కార్పొరేషన్ నుంచి రూ.6లక్షలు మంజూరు
- తీరనున్న పట్టణ, గ్రామీణుల అవస్థలు
- స్థలం సేకరణకు రంగం సిద్ధం

(మాచర్ల రూరల్)

పట్టణంలో సులభ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు పురపాలక సంఘ అధికారులు కసరత్తు చేస్తున్నారు. మాచర్ల ద్వితీయశ్రేణి మున్సిపాలిటీ అయినా, ఇప్పటి వరకు ఒక్క కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణం జరగలేదు. వివిధ గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే వారి సంఖ్య క్రమేణా ఎక్కువవుతుంది. అత్యవసరమైనప్పుడు కాలకృత్యాలు తీర్చుకోవడానకి అవకాశం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. ఈ సమస్య పరిష్కారానికి గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశాల్లో అజెండాలో సులభ కాంప్లెక్స్ నిర్మాణంపై చర్చ జరిగినప్పటికీ ఆమోదానికి నోచుకోలేదు.

స్వచ్ఛ కార్పొరేషన్ నిధులు..

పట్టణంలో కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటుకు స్వచ్ఛ కార్పొరేషన్ నిధులు రూ. 6 లక్షలు మంజూరయ్యాయి. పురపాలక సంఘం అధికారులు స్థల సేకరణ చేస్తున్నారు. ప్రధానంగా పార్కు సెంటర్‌లో టాయిలెట్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగారు. స్థలం గుర్తించగానే పనులు ప్రారంభించనున్నారు.



ఆదేశాలు జారీ చేశాం



పట్టణంలోని పార్కు సెంటర్లో కమ్యూనిటి టాయిలెట్స్ ఏర్పాటుకు స్థల సేకరణ జరపమని టౌన్ ప్లానింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేశాం. స్థలం గుర్తించగానే పనులను ప్రారంభిస్తాం. ఇందుకోసం స్వచ్ఛ కార్పొరేషన్ కింద నిధులు కూడా మంజూరయ్యాయి.

- గిరికుమార్, మున్సిపల్ కమిషనర్

డీఎల్‌పీవో ఆరోపణలు అవాస్తవం

సర్పంచ్ పెద వెంకటేశ్వరరెడ్డి

మిట్టగుడిపాడు(రెంటచింతల): మండలంలోని మిట్టగుడిపాడు గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని నరసరావుపేట డీఎల్‌పీవో కృష్ణమోహన్ ఆరోపించడం అవాస్తవమని సర్పంచ్ గొట్టం పెద వెంకటేశ్వరరెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామ పాలన బాగానే ఉందన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేశానని, పారిశుధ్య నిర్వహణకు చర్యలు చేపడుతూనే ఉన్నట్టు తెలిపారు. ఫ్యాక్షన్ గ్రామాల పట్ల అధికారులు సున్నితంగా వ్యవహరించాలన్నారు. అధికారులు గ్రామంలోకి వస్తున్నప్పుడు తనకు సమాచారం ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ కార్యదర్శి ఆరుసార్లు ఫోన్ చేశారనడం అవాస్తవమన్నారు. బదిలీ అయిన కార్యదర్శి శ్రీనివాసరావు రికార్డులు అప్పచెప్పకపోవడంలో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ గొట్టం పద్మజానాసరరెడ్డి, గొట్టం సుబ్బారెడ్డి తదితరులున్నారు.

మీ-సేవా నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సీసీఎల్ డీవీ రావు

మాచర్లటౌన్: మీ-సేవా కేంద్ర నిర్వాహకులు నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కలెక్టర్ కార్యాలయ సీసీఎల్ డీవీ రావు అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం మీ-సేవా కేంద్ర నిర్వాహకులు, రెవెన్యూ కార్యాలయ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రూ. 25కే పాసు పుస్తకాన్ని వెంటనే అమలు చేయాలని సూచించారు. దీనిపై ప్రభుత్వం నూతనంగా రూపొందించిన సాఫ్ట్‌వేర్ నిర్వహణపై అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వం సూచించిన ధరలనే మీ-సేవా కేం ద్రాల్లో అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లు డి వెంకటేశ్వరరావు, శ్రీమన్నారాయణమూర్తి, మువ్వా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా నాగేశ్వరరావు

విజయపురిసౌత్: మాచర్ల మండలం ఎత్తిపోతల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం నాగేశ్వరరావు మూడోసారి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు. అరకులో బుధవారం జరిగిన ప్రపంచ గిరిజన ఆదివాసుల దినోత్సవంలో గవర్నర్ నరసింహన్ సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రశంసాపత్రాన్ని ఆయన అందుకున్నారు. గురువారం పాఠశాలలో అందజేసిన ప్రశంసాపత్రాన్ని చూపుతూ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గత 30 యేళ్లుగా గిరిజన పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు ఈ కీర్తి దక్కిందన్నారు. 2011, 2015 సంవత్సరాల్లో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.



ప్రశంసాపత్రంతో నాగేశ్వరరావు

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మాచర్లటౌన్: స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో గురువారం యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మాచర్ల శాఖ అధ్యక్షుడు నాసరరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ సీనియర్ నాయకుడు దానం శివప్రసాదరావు మాట్లాడుతూ అన్ని ప్రాంతాల, మేనేజ్‌మెంట్ల, కేడర్ల సమైక్య సంఘంగా 1974లో యూటీఎఫ్ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీ ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ గాలీబ్‌సాహెబ్, రాష్ట్ర కౌన్సిలర్ పట్టాభిరామారావు, గోవిందరెడ్డి, ఏడుకొండలు, వీజె ఫ్రాంక్లిన్, ఎస్‌వీఎస్ నాగరాజు, నాగార్జున రాజు, జేవీకేఎస్ ప్రసాద్, నాగేష్‌నాయక్, రమేష్‌నాయుడు, పల్లా రామారావు, కేశవరెడ్డి, పట్టెం బాబురావు, భాస్కరరావు, చోక్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికే బంద్

మాచర్ల: విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ గుంటూరు నగర అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎస్‌కెబీఆర్ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు క్లాస్‌లు బహిష్కరించి బంద్ పాటించారు. కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను నిలిపివేయాలన్నారు. ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలన్నారు. మాతృభాషలో విద్యా బోధన కొనసాగించాలని, జీవో.14ను రద్దు చేయాలన్నా రు. విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, స్కాలర్‌షిప్ బకాయిలను, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వమే విద్యా సంస్థలను ఏర్పాటు చేసి కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌వో విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మధనాచారి, రాజేష్, రామారావు, నాగేంద్రబాబు, రాజా, గోపి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

గ్రామ నౌకర్ల బకాయిలు చెల్లించాలి

దుర్గి: గ్రామ నౌకర్లకు రెండు నెలల నుంచి నిలిచిపోయిన జీతాలను వెంటనే చెల్లించాలని వీఆర్‌ఏల జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి పోలేసు డిమాండ్ చేశారు. గురువారం దుర్గిలో నిర్వహించిన గ్రామ నౌకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీతాలు చెల్లింపులో జాప్యం చేస్తే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వీఆర్‌ఏల సంఘ నేతలు మందా వెంగయ్య, నాగెండ్ల మార్తయ్య, నారాయణ, గోవిందరాజులు, ఎస్‌కె హుస్సేన్, యాకోబు, మల్లేశ్వరి, ఆదాం, వీరస్వామి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

డ్వాక్రా సంఘాలకు రూ. 5 కోట్ల రుణాలు

సంపత్‌కుమార్, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్



మాచర్ల: డ్వాక్రా సంఘాలకు రూ.5 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. 15న పురపాలక సంఘ కార్యాలయంలో అందజేస్తాం. ఎస్‌బీఐ ద్వారా రూ.3.9 కోట్లు, ఆంధ్రాబ్యాంకు ద్వారా రూ. 1.4 కోట్లు, బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా రూ. 20 లక్షలు అందించనున్నాం. డ్వాక్రా సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.

మాచర్ల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	: 9849904027
ఎంపీడీవో	: 7032983499
ఎంఈవో	: 9949510713
మున్సిపల్ కమిషనర్	: 9849905838
మాచర్ల పట్టణ సీఐ	: 9440796240
రూరల్ సీఐ	: 9440796229
పట్టణ ఎస్‌ఐ	: 8333955962
పట్టణ ఎస్‌ఐ	: 8333014489
రూరల్ ఎస్‌ఐ	: 9440796241
ఆర్టీసీ డీఎం	: 9959225432
విద్యుత్ శాఖ డీఈ	: 9440812260
దేవాదాయ శాఖ ఈవో	: 9000756497
ఎక్సైజ్ సీఐ	: 9440902487
అగ్నిమాపక శాఖాధికారి	: 9701368988
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	: 9100121419
ఈవోపీఆర్డీ	: 9848727127
ఏపీవో	: 8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	: 9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	ఫిదా

మాచర్ల
కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

దారి కల్పించాలంటూ ఆందోళన

మాచర్ల రూరల్: వార్డుల్లోకి వెళ్లేందుకు దారి కల్పించాలంటూ గురువారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట 7, 8 వార్డుల వాసులు ఆందోళన నిర్వహించారు. వార్డుల మధ్యలో కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ రోప్‌వే ఉందని, దశాబ్ధాలుగా ముడిరాయిని దాని ద్వారా ఫ్యాక్టరీకి చేరుస్తున్నారని అన్నారు. వార్డులకు వెళ్లేందుకు కూడా ఈ ఒక్క మార్గమే ఉందని, చుట్టూ తిరిగి రాలేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఇటీవల ఫ్యాక్టరీ సిబ్బంది అడ్డంగా గోడను నిర్మిస్తున్నారని, దీనివల్ల రాకపోకలు సాధ్యం కావని అన్నారు. ఈ ఆందోళనలో మాచర్ల రూబెన్, దానియేలు, ఏసమ్మ, కృప, బత్తుల శారద, అంకాల శ్యామ్, బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన నిర్వహిస్తున్న 7,8 వార్డువాసులు

వెల్దుర్తి ఎంపీడీవోగా రామానాయక్ బాధ్యతలు స్వీకరణ

వెల్దుర్తి: ఎంపీడీవోగా రామానాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రొంపిచర్లలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ కృష్ణా జిల్లాకు మెప్మా పీడీగా పదోన్నతిపై వెళ్లారు. గత నాలుగు నెలలుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామానాయక్‌ను పలు రాజకీయ పార్టీల నేతలు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగుయువత జిల్లా నాయకుడు మందలపు రామకృష్ణ, కళ్లం రామాంజిరెడ్డి, రాజబోయిన మధుసూదన్ యాదవ్, పీఆర్‌ఏఈ శ్రీనివాస రెడ్డి, ఈవోపీఆర్డీ సుగుణ, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.


రామానాయక్‌ను ఆహ్వానిస్తున్న నేతలు, కార్యాలయ సిబ్బంది

దైద, గొట్టిముక్కలలో చుక్కల భూములపై గ్రామసభలు

గురజాల: మండలంలోని దైద, గొట్టిముక్కల గ్రామాల్లో గురువారం చుక్కల భూములపై తహసీల్దారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చుక్కల భూములు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలిచ్చే నిమిత్తం అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలు పూర్తయిన అనంతరం మండల పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ జరుపుతామన్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో మొత్తం 85 అర్జీలు అందినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామసభల్లో స్వర్ణ శ్రీనివాసరావు, వీఆర్వోలు యోబు, నాసరయ్య, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు వెంకటేశ్వర్లు

శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి మార్కింగ్

విజయపురిసౌత్: కృష్ణవేణి పుష్కర ఘాట్ వద్ద నూతనంగా నిర్మించనున్న శ్రీకృష్ణ మందిరానికి గురువారం మార్కింగ్ పనులు నిర్వహించారు. గణపతి రామమోహనానంద స్వామిజీ ఆధ్వర్యాన ఈ పనులు జరిపారు. ఈ కార్యక్రమంలో సింగాల వెంకటేశ్వర్లు, పల్లపాటి బాలగురుబ్రహ్మం, పెరుమాల వెంకట్రామయ్య, లాకా వెంకటరమణ, పందిరి కబ్బయ్య, అల్లు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తేరాలలో వైద్యపరీక్షలు

దుర్గి: తేరాల గ్రామంలో గురువారం ఎన్టీఆర్ వైద్య సేవ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 153 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. గుంటూరుకు చెందిన ట్రామా, శ్రీరామచంద్ర హాస్పిటల్ వైద్యులు షాబుద్దీన్, మాలతి, రాకేష్, కిరణ్ శిబిరంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వడ్లమూడి శ్రీనివాసరావు, డివిజనల్ టీం లీడర్ శశాంక్, వైద్య మిత్రలు చలపతిరావు, నాగేశ్వరరావు, ప్రసాదరావు, విజయ శిబిరాన్ని పర్యవేక్షించారు.

148 మి.మీ వర్షపాతం నమోదు

రెంటచింతల: మండలంలో బుధవారం ఉదయం 8 నుంచి గురువారం ఉదయం 8 వరకు 148 మి.మీ వర్షపాతం నమోదైనట్లు ఏఎస్‌వో మాబు తెలిపారు. ఈ నెల సాధారణ వర్షపాతం 100 మి.మీ కాగా టార్గెట్ రీచ్ అయిందన్నారు. ఇంకా 20 రోజులు మిగిలి ఉన్నట్టు చెప్పారు.

ఐదుగురు జూదరుల అరెస్ట్

మాచర్ల రూరల్: పట్టణంలోని రింగురోడ్డు ప్రాంతంలో నంబర్లాట ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేశారు. గురువారం అందిన సమాచారం మేరకు సీఐ సత్యకైలాస్‌నాథ్ సిబ్బందితో జూద స్థావరంపై దాడి చేశారు. ఐదుగురిని అరెస్ట్ చేసి, రూ. 2700 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

జంక్షన్‌లో భక్తి శ్రద్ధలతో బాబా వేడుకలు

పాలువాయిజంక్షన్ (రెంటచింతల): దక్షిణ షిర్డీగా పేరుగాంచిన పాలువాయి జంక్షన్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి నందిగం శ్రీనివాసశర్మ నేతృత్వంలో స్వామికి పంచామృతాభిషేకాలు, పాలాభిషేకం, కాగడా హారతులు ఇచ్చారు. ఆలయ ధర్మకర్త బెల్లి విశ్వనాథం నేతృత్వంలో అన్నదానం జరిగింది.


అలంకరణలో షిర్డిసాయిబాబా

ఎన్నాళ్లు బ్యాంకు చుట్టూ తిప్పుకుంటారు?

ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్‌పై మైనార్టీ నేతల ఆగ్రహం

మాచర్ల రూరల్: కార్పొరేషన్ రుణాల కోసం అవసరమైన అన్ని డాక్యుమెంట్లు సమర్పించాం.. రోజులు గడుస్తున్నాయి.. బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారు అంటూ టీడీపీ ముస్లిం మైనార్టీ నేతలు ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్ ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మైనార్టీ నేతలు సుమారు 15 మంది పట్టణంలోని రామాటాకీస్ లైన్‌లో గల ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌కు చేరుకున్నారు. బ్రాంచ్ మేనేజర్ రఘురాం కలుగజేసుకొని రెండు రోజుల్లో రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రసూల్, 24వ వార్డు కౌన్సిలర్ షేక్ జానీబాషా, 25వ వార్డు సుభాని, అహ్మద్, యాసిన్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో మల్టీమీడియా

ప్రిన్సిపాల్ శైలజ

జెట్టిపాలెం(రెంటచింతల): మండలంలోని జెట్టిపాలెం గ్రామ మోడల్‌స్కూల్లో మల్టీమీడియా కోర్సును ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. గురువారం విద్యార్థులతో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి కంప్యూటర్ ట్రైనర్ కేవీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ యానిమేషన్, వీడియో, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి వార్తల సేకరణ, వాటి ప్రచురణ ఎక్కడ, ఏవిధంగా చేస్తారనే దానిపై అవగాహన కల్పిస్తామన్నారు. గెస్ట్ లెక్చరర్లను పిలిపించి విద్యార్థులకు ఆసక్తికరంగా బోధించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంకా బ్యాంకింగ్ లావాదేవీలను గురించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి ద్వితీయ ఇంటర్ వరకు లెవల్ 1,2,3,4గా విభజించినట్టు వివరించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మోడల్‌స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఇన్ చార్జి ప్రిన్సిపాల్ ఏడుకొండలు, కుమార్, బ్యూలా, బోయ శ్రీలత, రవీంద్రానాయక్, షైదా, వాణి, సునీత, శివరాణి, .దనలక్ష్మి, కృష్ణవేణి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమాలో పేర్లను నమోదు చేసుకోవాలి

ఏపీవో అంకమరావు

రెంటచింతల: చంద్రన్న బీమాలో ఈ నెల 15 నుంచి పేర్లను నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని వెలుగు ఏపీవో అంకమరావు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండాలన్నారు. సంవత్సరానికి రూ.15 సభ్యత్వంగా చెల్లించాలన్నారు. సాధారణ మరణం కింద రూ.30 వేలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు చెల్లిస్తామన్నారు. అటువంటి వారికి 70 సంవత్సరాల వరకు అనుమతిస్తామన్నారు. బీమాలో సభ్యులుగా చేరిన కుటుంబాల పిల్లలకు 9, 10, ఇంటర్, ఐటిఐ చదువుతుంటే గరిష్టంగా కుటుంబానికి ఇద్దరి చొప్పున సంవత్సరానికి రూ.1200 చెల్లిస్తామన్నారు. అసంఘటిత రంగానికి చెందిన రిక్షాకార్మికులు, డ్వాక్రా మహిళలు, వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు ఈ బీమాలో చేరాలన్నారు.

● రూ.43,840 నగదు, రెండు బోర్డులు, టీవీలు, ల్యాప్‌టాప్, బంగారు ఆభరణాల స్వాధీనం
● బెట్టింగ్ బ్యాచ్‌ల్లో ఎవరినీ వదలం: అర్బన్ అదనపు ఎస్పీ
● బుకీల విడుదలకు పోలీసులపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు?

ఐదుగురు క్రికెట్ బుకీల అరెస్టు

గుంటూరు: క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ఐదుగురు బుకీలను పోలీసులు అరెస్టు చేశారు. సీసీఎస్, సౌత్ డీఎస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దాడులు చేసి మాదినేని బాలాజీ, బలుసుపాటి చిరంజీవి, బలుసుపాటి వేణుబాబు, బత్తుల వీరయ్య, పిల్లి నాగేశ్వరరావులను అరెస్టు చేసి వారి నుంచి నగలు, నగదు, సెల్‌ఫోన్లు, టీవీలు, బెట్టింగ్‌కు వినియోగించే బోర్డులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ అదనపు ఎస్పీ సుబ్బరాయుడు నిందితులను మీడియా ఎదుట హాజరుపర్చి వివరాలు వెల్లడించారు. అర్బన్ జిల్లా పరిధిలో జోరుగా బెట్టింగ్స్ జరుగుతున్నట్లు వస్తున్న ఫిర్యాదుల మేరకు అర్బన్ ఎస్పీ విజయరావు క్రికెట్ బెట్టింగ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన ఆదేశాల మేరకు సీసీఎస్ 1 డీఎస్పీ శ్రీనివాస్, సౌత్ డీఎస్పీ బి.శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో నల్లపాడు ఎస్ఐ మీరాసాహెబ్, పెదకాకాని ఎస్ఐ ప్రేమయ్య, సీసీఎస్ 1 ఎస్ఐ షేక్ నాగుల్ మీరా సాహెబ్ తదితరులు సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి గోరంట్లలోని సుస్మిత అపార్టుమెంట్‌లోని ఓ ప్లాటుపై దాడి చేశారు. ప్లాట్ అద్దెకు తీసుకుని అందులో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించి అందులోని నగరాలు 4వ లైన్‌కు చెందిన బలుసుపాటి వేణుబాబు, అమరావతిలోని సాలిపేటకు చెందిన బత్తుల వీరయ్య, అమరావతిలోని మేదర బజారుకు చెందిన పిల్లి నాగేశ్వరరావులను అరెస్టు చేశారు. వారి నుంచి బంగారపు గొలుసు, ఉంగరం, ఎల్ఈడీ టీవీ, ఏడు సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్, క్యాలిక్యులేటర్, రూ.30,700 నగదును స్వాధీనం చేసుకున్నారు.

వారు ఇచ్చిన సమాచారం మేరకు కొత్తపేట ప్రాంతంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న అమరావతి రోడ్డులోని ఆంజనేయపేట 1వ లైనుకు చెందిన మాదినేని బాలాజీ, పెదకూరపాడు మండలం కంభంపాడుకు చెందిన బలుసుపాటి చిరంజీవిలను గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి బంగారు ఉంగరం, టీవీ, ఏసీ, రెండు సెల్‌ఫోన్లు బెట్టింగ్ నిర్వహించేందుకు వినియోగించే రెండు బోర్డులు, రూ.13,140 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఆయా బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన ఎస్ఐలు మీరాసాహెబ్, ప్రేమయ్య, నాగూర్ మీరా సాహెబ్, ఐటీ కోర్ బాలాజీ, సీసీఎస్ 1 కానిస్టేబుళ్లు సాగర్, అనిల్, క్యూఆర్‌టీ కానిస్టేబుల్ మస్తాన్‌వలి, శ్రీనివాసరావు, అంజి, రవికుమార్ తదితరులను అదనపు ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. వారిని రివార్డులకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు.



క్రికెట్ బుకీలను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడిస్తున్న అదనపు ఎస్పీ సుబ్బరాయుడు. టేబుల్‌పై అత్యాధునిక బెట్టింగ్ బోర్డు

అత్యాధునిక పరిజ్ఞానంతో బోర్డులు

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల నుంచి స్వాధీనం చేసుకున్న బోర్డులను చూసి పోలీసులు సైతం విస్మయానికి గురయ్యారు. అత్యాధునిక పరిజ్ఞానంతో ఆయా బోర్డులను తయారు చేయించారు. మూసి ఉన్నప్పుడు చూడడానికి పియానో బోర్డులా కనిపిస్తుంటుంది. తెరవగానే 30 సెల్‌ఫోన్లకు కనెక్షన్, చార్జింగ్ పెట్టి వాటన్నింటిని బోర్డుకు లింక్ చేయి ఉన్నాయి. ఒక్కో ఫోన్‌కు ఒక్కో నెంబరు కేటాయించారు. ఎదురుగా బోర్డుపైన పేరుకాని, సీరియల్ నెంబర్ కానీ కలిగిన స్టిక్కర్ అంటించారు. ఆ విధంగా ఒక్కో బోర్డు నుంచి ఒకేసారి 30 మంది సబ్ బుకీలతో మాట్లాడుతూ బెట్టింగ్స్ నిర్వహించేందుకు వీలుగా ఉంది. బోర్డు నిర్వహించే వ్యక్తి చెవిలో ఈయర్ ఫోన్స్ పెట్టుకుని వాటన్నింటినీ నమోదు చేస్తుంటాడు. ఒక్కో సబ్ బుకీ కింద 50 నుంచి 100 మంది వరకు పంటర్లు ఉంటారు. వారి వద్ద నుంచి పందెం తీసుకున్న సబ్ బుకీ మెయిన్ బుకీకి ఫోన్ చేస్తాడు. మెయిన్ బుకీ ఓ వ్యక్తిని ఏర్పాటు చేసుకుని అతడికి బోర్డు అప్పగిస్తాడు. ఆ వ్యక్తి సబ్ బుకీ నుంచి వచ్చే ఫోన్ల ఆధారంగా బెట్టింగులు నిర్వహిస్తుంటాడు.

ఏ ఒక్క బుకీనీ వదలం - అదనపు ఎస్పీ సుబ్బరాయుడు

ప్రస్తుతం పట్టుబడిన ఐదుగురు బుకీల నుంచి సేకరించిన వివరాలు, స్వాధీనం చేసుకున్న ఆధారాలను బట్టి ఇంకా అనేక మందిని అరెస్టు చేయాల్సి ఉంటుందని అదనపు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. ఏ ఒక్క బుకీని వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. వీరే కాక ఎంతో మంది బెట్టింగ్స్ నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. బెట్టింగ్స్‌లో భాగస్వామ్యం ఉన్న అందరినీ అరెస్టు చేస్తామన్నారు.

పోలీసు అధికారులపై ఒత్తిళ్ళు

తేనె తుట్టె లాంటి క్రికెట్ బెట్టింగ్స్ ముఠాలపై దృష్టి సారించిన పోలీసు అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిళ్ళు వచ్చినట్లు తెలిసింది. పోలీసులు అరెస్టు చేసిన బుకీలలో ఒకరు అధికార పార్టీ నేత కుమారుడు ఉన్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల నుంచి అర్బన్ ఎస్పీపై ఒత్తిడి వచ్చినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఎంతో మంది క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తుంటే కేవలం టీడీపీ వారిని మాత్రమే అరెస్టు చేయడం ఏమిటని వారు పోలీసు అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది.

డీపీవోగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అరుణ



డాక్టర్ జె. అరుణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)గా డాక్టర్ జె. అరుణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని డీపీవో కార్యాలయంలో ఇన్‌చార్జి డీపీవో లక్ష్మణరావు బాధ్యతలు అప్పగించారు. ఆరు నెలల క్రితం డీపీవో శ్రీదేవి బదిలీ అయిన తరువాత తెనాలి డీఎల్‌పీవో డాక్టర్ లక్ష్మణరావు ఇన్‌చార్జి డీపీవోగా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో డీపీవోగా పని చేస్తున్న డాక్టర్ అరుణను విభజనలో ఏపీకి కేటాయించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అరుణ ఎంఏ, ఎల్ఎల్‌బీ, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేశారు. 2007లో గ్రూప్-1 ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. రంగారెడ్డి, మెదక్ డీపీవోగా పని చేశారు. రాజేంద్రనగర్‌లోని ఉద్యోగుల శిక్షణా సంస్థ ప్రిన్సిపల్‌గా, సంగారెడ్డి డీఆర్‌డీఏ, డ్వామా పీడీగా పని చేశారు. డాక్టర్ అరుణ భర్త ఏపీకి చెందిన వారు కావడంతో ఆమెను ఏపీ ప్రభుత్వానికి కేటాయించారు. గ్రామ పంచాయతీల్లో మెరుగైన సేవలు అందిస్తామని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామాలకు అందుబాటులో ఉంచుతామని డాక్టర్ అరుణ విలేకరులకు తెలిపారు. కాగా, ఆరు నెలల పాటు తనకు సహకరించిన ఉద్యోగులు, అధికారులకు డీఎల్‌పీవో లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు.

జాప్యం లేకుండా రైతులకు రుణాలు

● డీసీసీబీ చైర్మన్ ముమ్మనేని ఆదేశాలు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి... పట్టిసీమ నీటితో కృష్ణా పశ్చిమ డెల్టాలో వరినాట్లు వేస్తున్నారు... ఈ దశలో రైతులకు పెద్ద ఎత్తున రైతులకు పంట రుణాలు పంపిణీ చేయాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) చైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య ఆదేశించారు. గుంటూరులోని బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ సహకార భవన్‌లో గురువారం బ్రాంచ్ మేనేజర్లు, నోడల్ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. సమావేశానికి సీఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు అధ్యక్షత వహించారు. చైర్మన్ ముమ్మనేని ప్రసంగిస్తూ తెనాలి డివిజన్‌లో వరి, గుంటూరు, నరసరావుపేట, గురజాల డివిజన్లలో పత్తి, ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారన్నారు. సొసైటీల నుంచి పంట రుణాల ప్రతిపాదనలను వెంటనే తెప్పించి రైతులకు రుణాల పంపిణీలో జాప్యం లేకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్లు, నోడల్ అధికారులు అప్పటికప్పుడు సొసైటీల వేతన కార్యదర్శులు, సీఈవోలు, అధ్యక్షులతో చర్చించాలన్నారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి రైతులకు అండగా ఉండాలని సూచించారు.

2.6 లక్షల హెక్టార్లలో పంటల సాగు

● 1.56 లక్షల హెక్టార్లలో పత్తి వేసిన రైతులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఖరీఫ్‌లో ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 2.6 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేసినట్లు జేడీ కార్యాలయం అధికారులు రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి నివేదికలు పంపారు. పది రోజుల నుంచి కురుస్తున్న చెదురుమదురు వర్షాలతో జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. ఇప్పటి వరకు సాగైన 2.6 లక్షల హెక్టార్లలో 1.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేశారు. సుమారు లక్ష హెక్టార్లలో ఇతర పంటలు వేసినట్లు అధికారులు తెలిపారు. సుమారు 30 వేల హెక్టార్లలో వరి వేశారు. ప్రధానంగా పట్టిసీమ నీటితో కృష్ణా పశ్చిమ డెల్టాలో వరినాట్లు సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో చివరి భూముల్లో వెద పద్ధతిలో వరి సాగు చేస్తున్నారు. ముందస్తు ఖరీఫ్ 40 వేల హెక్టార్లలో వేయాలని వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు తయారు చేయగా ఇప్పటి వరకు 17,365 హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేసినట్లు అధికారులు చెప్పారు. మినుము 10,545 హెక్టార్లలో, పెసర 4,152 హెక్టార్లలో, నూగు 1,412 హెక్టార్లలో, జొన్న, మొక్క జొన్న 1,216 హెక్టార్లలో సాగు చేశారు. గత ఏడాది ఆగస్టు మొదటి వారంలో జిల్లా వ్యాప్తంగా 2.21 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేయగా ఈ ఏడాది ఆగస్టు మొదటి వారానికి సుమారు 2.6 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు వేశారు. ప్రధానంగా వరి సాగు 10 వేల హెక్టార్లలో తగ్గగా, పత్తి సాగు సుమారు 48 వేల హెక్టార్లలో పెరిగింది. జిల్లాలో గత ఏడాది కంటే మినుము, పెసర, కంది సాగు విస్తీర్ణం సుమారు 10 వేల హెక్టార్ల మేర తగ్గినట్లు అధికారులు తెలిపారు. నూనె గింజల సాగు విస్తీర్ణం గతేడాది కంటే వెయ్యి హెక్టార్లు తగ్గింది. జూట్ సాగు 3,700 హెక్టార్లలో పెరిగినట్లు అధికారులు కమిషనర్ కార్యాలయానికి నివేదికలు పంపారు.



పత్తిని ఆశించిన గులాబీరంగు పురుగు

మేలు చేసిన వర్షం

జిల్లాలో వారం నుంచి కురుస్తున్న చెదురుమదురు వర్షాలు పంటలకు ఎంతో మేలు చేశాయి. జూలై చివరిలో, ఆగస్టు మొదటి వారంలో వర్షాలు కురవలేదు. దీంతో వివిధ రకాల పంటలు వడబడి పోయి బెట్టకు వచ్చాయి. నీటి వసతి ఉన్న రైతులు మొక్కలను కాపాడుకున్నారు. నెల రోజుల పాటు పత్తికి పూర్తి స్థాయిలో నీరు లేకపోవడంతో మొక్కలలో ఎదుగుదల ఆగిపోయింది. దీంతో పాటు బెట్ట కొనసాగింది. వారం రోజుల నుంచి కురుస్తున్న చిన్నపాటి వర్షాలతో భూమిలో నెమ్ము శాతం పెరిగింది. ఇప్పటి వరకు రైతులు పత్తికి బలం మందు (కాంప్లెక్స్, డీఏపీ) వేయలేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రైతులు బలం మందులు బాగా వాడుతున్నారు. వివిధ రకాల పంటల సాగు కూడా గణనీయంగా పెరుగుతోంది.

సమస్యల పరిష్కారానికి కదం తొక్కిన విద్యార్థులు

ఏఎన్‌యూ: ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌వో, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్‌లో భాగంగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ లైబ్రరీ నుంచి ఆర్ట్స్ కళాశాల, ఫార్మసీ, ఇంజనీరింగ్, సైన్స్ కళాశాల మీదుగా ర్యాలీగా మెయిన్ గేటు వద్దకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక - అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సంవత్సరం కోర్సు ఫీజులను, పరీక్ష ఫీజులను పెంచడాన్ని ఆపాలని, విశ్వవిద్యాలయంలో ప్రతి నెలా ఫీజు కట్టాలనే నిబంధనను తొలగించాలని, చివరి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను నెల రోజులలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ ద్వారా హాస్టల్‌కి కావాల్సిన సరుకులు కనీస ధరలకు అందించాలని, 3 గేట్లకు విజయవాడ/మంగళగిరి రూట్‌లో బస్ షెల్టర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు రూ.1500 స్కాలర్‌షిప్ ఇవ్వాలని, స్థానిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటలూ తెరిచి ఉంచాలని, అందులో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, విశ్వవిద్యాలయ నిధుల ఖర్చులను బహిరంగంగా ప్రతి సంవత్సరం వెల్లడించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ప్రచారం కోసం బస్సులను పెట్టి ఫార్మసీ విద్యార్థులను తరలించడం సిగ్గుచేటు వారు వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం కిరణ్, పీడీఎస్‌వో కార్యదర్శి రమణ, పీడీఎస్‌యు ప్రకృతి, ఏఐఎస్ఎఫ్ నాయకులతో పాటు, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు బాల ఖాశీం, సురేఖ, సల్మా, సిరాజ్, లాలూ, గోపి, మీరయ్య, రమేష్, మలిక, హరిత తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్

పోలీస్ బాస్ కార్యాలయం.. అత్యాధునికం

- పూర్తి హంగులతో రూపుదిద్దుకున్న డీజీపీ కార్యాలయం
- ఈ నెల 16న భవన సముదాయ ప్రారంభం
- భవనాన్ని పరిశీలించిన డీజీపీ నండూరి సాంబశివరావు
- ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో సమాలోచన

మంగళగిరి: రాజధాని ప్రాంతమైన మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలంలో రాష్ట్ర డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనం అధునాతన హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 16వ తేదీన ఈ భవన సముదాయాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర పోలీసు బాస్ నండూరి సాంబశివరావు గురువారం భవనాన్ని పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు భద్రతా పరమైన ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నిరంతర పర్యవేక్షణలో..

సుమారు రూ.40 కోట్ల వ్యయంతో లక్షా పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఐదు ఫ్లోర్లతో ఈ భవన సముదాయాన్ని నిర్మించారు. గత ఏడాది అక్టోబరులో హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పోలీసు హెడ్‌క్వార్టర్స్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. యుద్ధప్రాతిపదికన పనులను జరిపించి కేవలం పది నెలల్లో భవన నిర్మాణాలను పూర్తిచేయడం విశేషం. డీజీపీ నండూరి సాంబశివరావు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను దగ్గరుండి జరిపించారు. సీఐడీ విభాగానికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు 40 వేల చదరపు అడుగుల నిర్మాణంలో వున్న గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తులను ఆ విభాగానికి కేటాయించారు. రెండు, మూడు అంతస్తుల్లో పీ అండ్ ఎల్, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, శిక్షణాధిపతి, శాంతి భద్రతల ఏడీజీ, టెక్నికల్ సర్వీసెస్ తదితర ప్రధాన విభాగాలకు చెందిన అధికారుల కార్యాలయాలు వుంటాయి. ఐదో అంతస్తులో డీజీపీ కార్యాలయం, పేషీతోపాటు కాన్ఫరెన్సు హాలు, ఎస్పీలతో మాట్లాడేందుకు సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నారు. భవన నిర్మాణంలో సాంకేతికతకు పెద్దపీట వేశారు. కార్యాలయంలో లిఫ్టు మొదలుకుని ఏ గదిలో ప్రవేశించాలన్నా బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాల్సి వుంటుంది. సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించాలంటే వేలిముద్ర వేస్తేనే తలుపులు తెరుచుకుంటాయి. ఆఫీసర్ల పేషీల్లో అధికారితోపాటు పేషీ సీసీకి మాత్రమే బయోమెట్రిక్ లాక్ తెరిచే అవకాశం వుంటుంది. అన్నింటి కన్నా పైఅంతస్తులో బుల్లెట్ ప్రూఫ్ అద్దాల గదిలో డీజీపీ కార్యాలయం ఏర్పాటు చేశారు. డీజీపీ పేషీకి ఎదురుగా కాన్ఫరెన్స్ హాలు వుంటుంది. కారిడార్ నుంచి డీజీపీ పేషీ వరకు చక్కటి కొటేషన్లతో పలు డిస్‌ప్లే బోర్డులు అమర్చారు. అలాగే జాతీయ రహదారి నుంచి ప్రధాన ద్వారం లోపల ఎకరం స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు. బెటాలియన్ కమాండెంట్ కార్యాలయానికి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు మధ్యలో పూలమొక్కలు, గడ్డితో చక్కని పార్కును తీర్చిదిద్దుతున్నారు. మొత్తంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో సకల సదుపాయలతో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రస్తుతం బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.



అధికారులతో మాట్లాడుతున్న డీజీపీ సాంబశివరావు



ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు

రాజధాని రైతులకు నేడు విల్లాల కేటాయింపు

తుళ్లూరు: రాజధానికి భూములిచ్చిందుకు ప్రతిగా విల్లాలు కోరిన రైతులకు శుక్రవారం తుళ్లూరు సీఆర్‌డీయే కార్యాలయంలో విల్లా ప్లాట్లను కేటాయిస్తున్నట్లు భూవ్యవహారాల డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవరావు ఓ ప్రకటనలో తెలిపారు. లాటరీ ద్వారా విల్లాల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు తుళ్లూరు క్లస్టర్ పరిధిలోని పిచుకలపాలెం, దొండపాడు, తుళ్లూరు గ్రామాల రైతులకు 273 విల్లా ప్లాట్లను, మధ్యాహ్నం 2 గంటలకు రాయపూడి క్లస్టర్ పరిధిలో కొండమరాజుపాలెం, బోరుపాలెం, లింగాయపాలెం, వెలగపూడి, రాయపూడి గ్రామాల రైతులకు 315 విల్లా ప్లాట్లు, సాయంత్రం 4 గంటలకు వెంకటపాలెం క్లస్టర్ పరిధి లోని మందడం, కృష్ణాయపాలెం, ఉద్దండ్రాయునిపాలెం, మల్కాపురం, వెంకటపాలెం రైతులకు 390 విల్లా ప్లాట్లను లాటరీ ద్వారా కేటాయింపు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల రైతులందరూ పాల్గొనాలని సూచించారు.


ఎల్పీఎస్ లేఅవుట్లకు రూ.626.61 కోట్లతో టెండర్లు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని ప్రాంతంలోని జోన్-3 లో చేరి ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు రూ.626.61 కోట్ల అంచనాలతో ఏపీసీఆర్డీయే టెండర్లను పిలిచింది. ఈ జోన్‌లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్లను నిర్దేశిత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న సంస్థలు వచ్చే నెల 22వ తేదీలోగా తమ బిడ్లను దాఖలు చేయాల్సిందిగా సీఆర్డీయే కోరింది. ఈ నిధులతో పైన పేర్కొన్న ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పనులను ఈపీసీ విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను 7 సంవత్సరాలపాటు నిర్వహించాల్సి ఉంటుంది. కాగా.. గత 2 వారాల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. తాజాగా.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.1957.72 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలిచినట్లవుతోంది. ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు సీఆర్డీయే సిద్ధమవుతోంది.

అమరావతి కేంద్రంగా మెగా శిల్పారామం

- అరకు కేంద్రంగా కళాగ్రామం
- ప్రతి జిల్లాలో శిల్పారామాలు ఏర్పాటు
- పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా

ఆంధ్రజ్యోతి, అమరావతి: అమరావతి వేదికగా ఒక మెగా శిల్పారామం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పర్యాటక శాఖ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. విజయవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన శిల్పారామం కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఏపీ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే విధంగా ఉంటుందని తెలిపారు. అరకు కేంద్రంగా కళాగ్రామం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. చేతి వృత్తులు, కళలు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శిల్పారామాల నిర్మాణం జరుగుతుందన్నారు. సీఎం ఆకాంక్ష మేరకు ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలోనే అరకులో క్రాఫ్ట్ విలేజ్ నిర్మాణం జరగనుందన్నారు. చేతి వృత్తుల వారు తమ ఉత్పత్తులను, కళాకృతులను నేరుగా విక్రయించుకోగలిగేలా శిల్పారామం పనిచేస్తుందని తెలిపారు. ప్రతి జిల్లాలోనూ ఒక శిల్పారామం అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగానే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో విశాఖ, తిరుపతి, కడప, పులివెందుల, పుట్టపర్తి, అనంతపురంలో ఆరుచోట్ల శిల్పారామాలు పని చేస్తున్నాయన్నారు. మరోవైపు విజయనగరం, గుంటూరు, కాకినాడలలో శిల్పారామాలు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. శ్రీకాకుళంలో శిల్పారామానికి అవసరమయిన స్థల సేకరణ పూర్తి చేసామని, ఏలూరు, ఒంగోలు, కర్నూలులో స్థలాన్వేషణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా, ఇతర ఉన్నతాధికారులు తదితరులుపాల్గొన్నారు.



రాజధాని రోడ్ల సాంకేతికతపై వర్క్‌షాప్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని నిర్మాణంలో భాగంగా వివిధ రకాల నేలలపై వేయాల్సిన రహదారులకు వాడాల్సిన సాంకేతిక పరిజ్ఞానం, సామగ్రిపై సీఆర్డీయే తన ఇంజినీరింగ్ విభాగాధికారులకు సంబంధిత రంగాల నిపుణులతో అవగాహన సదస్సు నిర్వహించింది. విజయవాడలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ఈ వర్క్‌షాపు జరిగింది. టెర్రాజైం ప్రతినిధి ఆప్టిమల్ సాయిల్ స్టెబిలైజేషన్ ప్రక్రియ గురించి తెలియజేశారు. చక్కెర తయారీ ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్‌తో తయారు చేసే టెర్రాజైం లిక్విడ్‌ను ఉపయోగించి, జాతీయ రహదారులు, గ్రామాలకు వెళ్లే రోడ్లు, అంతర్గత రహదారులు, పారిశ్రామిక ప్రాంతాలు ఇత్యాది ప్రదేశాల్లో రోడ్లను నిర్మించే విధానాలను ఆయన వివరించారు. స్ట్రాటావెబ్ జియోసిస్టం విధానంలో హెచ్.డి.పి. పాలిథిన్‌తో తయారు చేసిన వెబ్ జియోసెల్స్‌ను జాలీల మాదిరిగా అమర్చి, వాటిపై మట్టి, కంకర, గ్రావెల్, కాంక్రీట్ లేదా ఫ్లైయాష్‌లలో ఏదో ఒక దానిని నింపి, ఆనక చదును చేస్తే రోడ్డు దృఢంగా ఉంటాయని సంబంధిత సంస్థ ప్రతినిధి తెలిపారు. ఈ సదస్సులో సీఆర్డీయే ప్రొక్యూర్‌మెంట్ విభాగం అదనపు డైరెక్టర్ టి.ఆంజనేయులు, సీఈ కె.రాజేంద్రప్రసాద్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.ఆర్.అరవింద్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్.వి.ఆర్.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అబ్బురపడేలా అమరావతి

- అమరావతి ఘన చరిత్రకు రైతులే నాంది
- వారే భూమి ఇవ్వకపోతే ఇన్ని సంస్థలు వచ్చేవి కావు
- హెల్త్ హబ్‌గా రాజధానిని తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు
- బీఆర్ఎస్ మెడిసిటీకి శంకుస్థాపన


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరులు


సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న రాజధాని రైతులు

తుళ్ళూరు: అమరావతి రాజధాని అంతా అబ్బురపడేలా నిర్మితమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రపంచ స్థాయి రాజధానికి నిర్మాణానికి ఇక్కడి రైతులే నాంది పలికారని కొనియాడారు. తుళ్లూరు మండలం దొండపాడులో గురువారం బీఆర్ఎస్ మెడిసిటీకి ఆయన శంకుస్థాపన చేశారు. బీఆర్ షెట్టి మెడిసిటీ ఏర్పాటు, 13 మెడికల్ కాలేజీల రాకతో అమరావతి మెడికల్ హబ్‌గా మారుతుందన్నారు. వచ్చే విజయదశమి నాడు ప్రభుత్వ శాశ్వత్వ భవనాలు నిర్మించటానికి శంకుస్థాపన జరుగుతుందని తెలిపారు. ఇదంతా రైతులు భూములివ్వడం వల్లే సాధ్యమవుతోందని సీఎం చెప్పారు. షెట్టీ మెడికల్ సిటీ ఏర్పాటుతో 400 వైద్య సీట్లు వస్తాయన్నారు. రాజదాని అమరావతిలో ఈ నెల 16న యూరప్‌కు చెందిన ఇండో -యుకె వైద్య విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఏడు నెలల్లో తాత్కాలిక సచివాలయ భవనాలను నిర్మించామన్నారు. రాజధానిలో నాలుగు వేల ఇళ్లను కడుతున్నట్లు, అందుకు రూ.2 వేల కోట్లు వెచ్చిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేల క్వార్టర్లు , అధికారుల నివాసాలు ఇందులో ఉంటాయన్నారు. రిటన్‌బుల్ ప్లాట్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాజధాని మొదటి పౌరులు రైతులేనన్నారు. నైబర్‌వుడ్ కాన్సెప్ట్‌తో రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. 27 టౌన్‌షిప్‌లు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ఐదు నుంచి పది నిమిషాల్లో షాపింగ్ మాల్స్, మార్కెట్లకు వెళ్లే విధంగా రోడ్లు ఉంటాయన్నారు. 9 సిటీలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నట్లు ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ చెప్పగా.. ఆ ప్రాంతంలో మీడియా సిటీ వస్తుందని చంద్రబాబు అన్నారు.

సీఎంకు రాజధాని రైతుల సత్కారం

ముఖ్యమంత్రి చంద్రబాబును రాజధాని రైతులు గజమాలతో సత్కరించారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి తాము అండగా ఉంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు దామినేని శ్రీనివాసరావు, సభ్యులు పరిటాల రవి, గూడూరు శంకరావు, సరిగల రాములు, బొంతా రామారావు పాల్గొన్నారు. దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా సోదరుడు మాజీ సర్పంచ్ నెకుదిటి సుబ్బారావు లక్ష్మీప్రన్న దంపతులు రాజధాని నిర్మాణానికి రూ.లక్ష చెక్కును అందజేశారు. ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం జరిగే ప్రాంతానికి ఆయన రోడ్డు మార్గంలో వచ్చి వెళ్లారు. సంగీత కళాశాల విద్యార్థులు నృత్యాలను ప్రదర్శించగా వారిని ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, సీఆర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టర్ కోన శశిధర్, జేసీ కృతిక శుక్లా, ల్యాండ్స్ డైరెక్టర్ బీఎల్ చెన్నకేశవులు, మిసెస్ షెట్టీ, మంగళగిరి మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, జెడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, ఎంపీపీ వడ్లమూడి పద్మలత, జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, దొండపాడు ఎంపీటీసీ మైనేని గిరిజా, సర్పంచ్ శివయ్య రాజధాని రైతులు, నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న బీఆర్ శెట్టి


నృత్య కళాకారిణులతో సీఎం చంద్రబాబు, బీఆర్ శెట్టి

చంద్రబాబు గ్రేట్ లీడర్



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రేట్ లీడర్. అమరావతి అభివృద్ధికి బీఆర్ శెట్టి గ్రూప్ తోడ్పాటునందిస్తుంది. కాలిఫోర్నియా యూనివర్సిటీ, నాసా వారి మెడికల్ నాలెడ్జి సహకారంతో వందెకరాల్లో మెడిసిటీ నిర్మిస్తాం. మెడి సిటీ ఏర్పాటుతో వెయ్యిమందికి ప్రత్యక్షంగా, మూడు వేల మందికి పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. మొత్తం రూ.12 వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం. రూ.600 కోట్లతో వైద్య పరికరాల తయారు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గూగుల్ తరహాలో రూ.150 కోట్లతో క్వాంటమ్ కంప్యూటర్ ప్రవేశపెడుతున్నాం. రాజధాని అమరావతిలో ఇంటర్‌నేషనల్ బిజినెస్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. రూ.250 కోట్లతో నాలెడ్జి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయ్‌మెంట్(కేపీవో)ను ఏర్పాటు చేస్తున్నాం.


- బీఆర్ శెట్టి


సీఎంతో చర్చిస్తున్న శ్రీధర్


సీఎంతో ప్రత్తిపాటి మాటమంతీ


కలెక్టర్ కోనకు సత్కారం


యాంకరింగ్ చేస్తున్న మృదుల


కార్యక్రమంలో పాల్గొన్న నర్సులు

ఏపీ బ్రాండ్.. చంద్రబాబు



నవ్యాంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ బ్రాండ్. జాతీయ, అంతర్జాతీయ సంస్థలను రాజధానికి తీసుకొస్తున్నారు. రాజధానిలో ఒక్కో గ్రామం ఒక్కో సిటీని తలపిస్తోంది. మెట్ట ప్రాంతమైన తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరంలో మరో రెండు, మూడు సంస్థలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

- తెనాలి శ్రావణ్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే

మరో ముందడుగు..



రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన వైద్య సంస్థ ఏర్పాటు కావటం మంచి పరిణామమన్నారు. జాతీయ, అంర్జాతీయ సంస్థలు అమరావతికి రావడంతో రైతుల భూములకు ధరలు పెరిగి వారికి న్యాయం జరుగుతుంది.

- అజయ్‌జైన్, ప్రిన్సిపల్ సెక్రటరీ

రాజకీయాల్లో సహనం, విలువలు ముఖ్యం



సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్, పక్కన మక్కెన

పీసీసీ ఉపాధ్యక్షుడు నాదెండ్ల మనోహర్

వినుకొండ: రాజకీయాలకు సహనం, ఓర్పు, నైతిక విలువలు ప్రధానమైనవని మాజీ స్పీకర్, పీసీసీ ఉపాధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ తెలిపారు. వినుకొండలోని రాజీవ్‌ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపారవేత్తల ప్రవేశంతో రాజకీయాలు భ్రష్టుపట్టాయన్నారు. రాజకీయాలను డబ్బు సంపాదించే మార్గంగా భావిస్తున్నారన్నారు. నేటి యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి కనపరచడం లేదని, యువత రాజకీయాల్లోకి వచ్చేలా అన్ని రాజకీయ పార్టీలు విలువలను పాటించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అసమానతలు లేకుండా పరిపాలన చేసిందని, నేటి పాలకులు ప్రజల మధ్య అసమానతలు, విభేదాలను సృష్టించి పబ్బంగడుపుకుంటున్నారన్నారు. 2014కు 2017కు కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందని అభిప్రాయపడ్డారు. నంద్యాల ఎన్నికల్లో తమ అభ్యర్థి గౌరవపదమైన పోటీని ఇవ్వనున్నట్లు తెలిపారు. తాను స్పీకర్‌గా ఉన్న సమయంలో 64 బై ఎలక్షన్లు నిర్వహించామని, ఎన్నడూ లేని విధంగా నంద్యాల ఎన్నికలను హైలెట్ చేయడం మంచిపరిణామం కాదన్నారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు, నాయకులు ములకా రామతులసిరెడ్డి, గంటా కాలేషా, అనుమల ప్రసాదరావు, గుంటకల ప్రసాదరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అక్షయమౌనికను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

జాతీయ స్థాయి చెస్‌పోటీల్లో అక్షయ మౌనిక ప్రతిభ

గుంటూరు(విద్య): విజయనగరం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 6వతేదీ వరకు నిర్వహించిన బొబ్బిలి నేషనల్ చెస్ పోటీల్లో గుంటూరుకు చెందిన అక్షయ మౌనిక రాష్ట్ర సబ్‌జూనియర్ ఛాంపియన్‌షిప్‌నుకౌవసం చేసుకుందని భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ తెలిపారు. గురువారం గుంటూరులో బాలికను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. 7 నుంచి 9వ తేదీ వరకు విశాఖలో జరిగిన చెస్ పోటీల్లో కూడా మౌని క చాంపియన్‌షిప్ సాధించినట్లు తెలిపారు. కర్ణాటకలో జరిగిన నేషనల్ ఉమెన్ చాలెంజ ర్స్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో 1800 రేటింగ్‌తో విద్యార్థిని మౌనిక ఉందని తెలిపారు.



ఉద్యోగావకాశాలు

- **ప్రఖ్యాత డెంటల్** హాస్పిటల్‌లో పని చేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9963294807, 9966108455 AJG-387612
- **కేవలం 90 రోజుల** IIBF వారి DBF ట్రైనింగ్ ప్రోగ్రామ్‌తో డిగ్రీ, బి.టెక్ విద్యార్థులకు ఖచ్చితమైన బ్యాంకు ఉద్యోగాలు కల్పించబడును. Ph : 9059607205, 9030290111 AJG-387986
- **రాజధాని బిజినెస్** ఇన్ఫర్మేషన్ నందు 10th, Inter, Degree, PG and B.Tech అర్హత కలవారికి Jobs చూపించబడును. RBI మాసపత్రికకు కమీషన్ బేసిస్ మీద field Staff కావలెను. అర్హత : 10th and above. సంప్ర॥ 8885150999, 8639753929 AJG-400305
- **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్ర॥ 9705258014, 8143888150 AJG-387955
- **RK పచ్చళ్ళు నందు** తయారుచేయుటకు మరియు మార్కెటింగ్ చేయుటకు, అనుభవం కలిగిన యువతీ/యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 9440271577 AJG-387984
- **స్పాట్ జాయినింగ్** వెల్‌నెస్ సొల్యూషన్స్ సంస్థ నందు B.Tech, M.B.A, డిగ్రీ వాళ్ళకి మీ అర్హతకి తగిన విధంగా P/T, F/Tఅవకాశాలు సెల్ : 9652246265. MA-1119
- **Wanted .net** programmers: Tech skills : VB.net, SQL.server, Qual: Degree with computer knowledge. Between 11 am to 3 pm along with original certificates at kireeti soft Technologies Ltd,. Deluxe complex, 1st Floor, Arundelpet 13th line, Guntur-522002, ph: 0863-2210778, 2237799, cell:9177649375. KC-880
- **B.Tech, PG వారికి** మా INFC కంపెనీ నందు Domains and Segments మీద Openings కలవు. 20,000/- K. సెల్ : 9603230762, 7207677709 AJG-400477
- **Wanted Experienced** Mother Teachers for Classes Nur to II & Science, Computer teachers for Classes 3rd to 7th. Sumedha High School, NGGO's Colony, Guntur. Cell : 8885594154 SSDAM-109
- **Wanted Customer** support executives Qualitication : Degree with computer knowledge (youngers preferred) contanct : kireeti soft Technologies L.td. Guntur. cell : 9177649375, 0863-2210778, 2237799 Walk-in interiew between 10am to 5 pm along with original certificetes. KC-879
- **ప్రముఖ కాల్ సెంటర్‌లో** పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : 94943 78611 AJB-0012

రియల్ ఎస్టేట్

- **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్ర॥ 9848110359, 9160604648 AJG-400460

శ్రీ షణ్ముఖ ఇంజనీరింగ్ వర్క్స్

- **బిల్డింగ్ వెలివేషన్** ప్లాస్టింగ్‌లకు, పేయింట్లకు ఐరన్ పరంజా అద్దెకు లభించును. కేవలం రూ.8/- మాత్రమే. ఈ ధర కేవలం 5 వేల అడుగులు వరకు వర్తించును. తక్కువైతే అమౌంట్ పెరుగును. తెనాలి లోకల్ వారికి ట్రావెలింగ్ చార్జీలు ఉండవు. బిల్డింగ్‌కు సంబంధించిన ఫ్లాబరికేషన్ వర్క్స్ చేయబడను. RTC బస్‌స్టాండ్ ఔట్ గేటు ఎదురు తెనాలి. సెల్ : 8074040005, 8499979969 AJG-400410

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

- **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577 RK-936

స్థలం కావలెను

- **అమరావతి రాజధానికి** దగ్గరలో 40 అడుగుల రోడ్డు మార్గం కలిగిన 1 ఎకరం నుండి 20 ఎకరాల పొలములు అమ్మదలచిన. డైరెక్ట్ పార్టీ మరియు మీడియేటర్లు. సంప్ర॥ 8367244499 RK-931

వాహనాల అమ్మకం

- **మీ పాత కార్లు** అమ్మాలన్నా / కోనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును జన్యూన్ బై అండ్ సేల్ సంప్ర॥ 8143162981, 9491194589 AJG-400411

PLOT FOR SALE

- **సత్తెనపల్లి వద్ద** ఇరుకుపాలెంలో రోడ్‌సైడ్ 4.50 సెంట్లు గృహ/వ్యాపారాలకు క్లియర్ టైటిల్ ఖాళీస్థలము అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9676499807 AJG-380875
- **గుంటూరు పొన్నూరు** రోడ్, పాత గుంటూరు, బుడంపాడు బైపాస్ పెట్రొలు బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలిస్తే సం.ప్ర॥ 9866962215. AJG-387985

ఓంకారేశ్వర్ హౌసింగ్

- **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర॥ 8367033399 RK-935

అద్దెకు

- **A.T. అగ్రహారం** 7వ లైను చివర నూతనంగా నిర్మించబడిన 3 అంతస్థుల భవనంలో 1వ మరియు 2వ ఫ్లోర్‌లో (2BHK) నార్త్ ఫేసింగ్ అద్దెకు కలదు. ఫోన్ : 9866260557 AJG-387935
- **నవభారత్ నగర్** 1/2లైను నరసింహా ఎన్‌క్లేవ్ B-1 ఫ్లాట్ గ్రౌండ్ ఫ్లోర్ 2BHK కార్ పార్కింగ్‌తో అద్దెకు గలదు. నెం॥ 9848478154 AJG-400313
- **అయ్యప్ప కన్సల్టెన్సీ :** గుంటూరులో ఇళ్ళు, షాపులు, ఆఫీసులు, బ్యాచిలర్ రూమ్స్, హాస్టల్స్, అపార్ట్‌మెంట్స్ అద్దెకు ఇవ్వాలన్నా, కావాలన్నా & అమ్మాలన్నా, కొనాలన్నా, All jobs సర్వీస్‌లు మొ॥ 98, ఎటువంటి సర్వీసులకైనా సంప్ర॥ 8885777631, 8885777634 AJG-387982

కమర్షియల్

- **గుంటూరు పలకలూరు రోడ్ లో గల** కరెంట్ ఆఫీస్ దగ్గర, గీతమ్స్ స్కూల్ ఎదురుగా అన్ని వసతులతో కూడిన షాపు అద్దెకు ఇవ్వబడును సెల్॥ 9010250251, 8686094261 AJG-387024

సర్వీసెస్

కృష్ణ ఫర్నిచర్స్

- **డబల్ కాట్స్,** దివాన్ కాట్స్, డైనింగ్ టేబుల్స్, డ్రెస్సింగ్ టేబుల్స్, సోఫాసెట్స్ మరియు అన్ని రకాల ఆఫీస్ ఫర్నిచర్స్ మా వద్ద హోల్‌సెల్ రేట్లకే లభించును, బజాజ్ ఫెనాన్స్ సౌకర్యం కలదు. ఆదివారం కూడా తెరిచి ఉంచబడును మీకు నచ్చిన మోడల్స్ చేయబడును అరండల్ పేట, 8/1 సెల్॥ 8885353000. AJG-387983

SSVS కన్సల్టెన్సీ

- **మా వద్ద GST** కిసంబంధించి సలహాలు, సూచనలు, మరియు GST Returns అతి తక్కువ ధరకు File చేయబడును. సంప్ర॥ SSVS కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ అరండల్‌పేట 15/3, సెల్ : 9052518663 AJG-387991

గోల్డ్ ఫైనాన్స్

- **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777 AJB-392172
- **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517 AJB-385938
- **బంగారం బ్యాంకులలో** ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి, మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. ఫోన్ : 7093920022 AJG-387959

ఎడ్యుకేషన్

- **బైబిల్ క్లాసులు** సెప్టెంబర్ 1 నుండి నవంబర్ 31 వరకు 3 నెలలు నిర్వహించబడును. సంప్ర॥ లోకల్ చర్చి ఆఫ్ ఇండియా. సెల్ : 9912014946 AJG-1122
- **ఆగస్టు 20కి/ Octకి** ఒకే సం॥/ 2 1/2 సం॥రాల ఆంధ్ర/నాన్ ఆంధ్ర పాస్ గ్యారంటీతో All Govt. Job పొందగల B.Sc, B.Com, BA, B.Tech, MBA అన్ని PG లు డిప్లొమోలు D.Ed (16-18) 1సం॥లో ఇంటర్, X లకై 17-8-2017లోగా సంప్ర॥ 9346446079 AJG-400311
- **Inter / Degree** One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603 AJN-75

మీ సర్టిఫికెట్స్ పోయినవా

- **మీరు పొగొట్టుకున్నా/ కాలిన/** చిరిగిన 10, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికెట్స్ కరెక్షన్ & పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు. సెల్ : 9849185616, AJG-387992

మ్యారేజ్ సర్వీసెస్

- **రాధాకృష్ణ మ్యారేజ్ లైన్స్,** 23 సం॥ అనుభవం వున్న సంస్థ కమ్మవారికి మాత్రమే. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. తెనాలి. నాగళ్ళ రాధాకృష్ణ చౌదరి, సెల్ :9347635086. nagallarkm@gmail.com AJG-400408

ఆరోగ్యం

- **బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు** ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 9603055647, 7995392747 AJG-214

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్



మిర్చియార్డులో మళ్లీ మచ్చు కాయల వివాదం

ఆంధ్రజ్యోతి, గుంటూరు : మిర్చి యార్డులో మళ్లీ మచ్చుకాయల వివాదం రాజుకొన్నది. మూడు నెలల క్రితం తాము ఇక మచ్చుకాయలు తీయబోమని మార్కెట్ కమిటీ పాలకవర్గంతో చేసుకొన్న ఒప్పందాన్ని

పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పాలకవర్గం నిర్ణయం

ఇటీవలకాలంలో కొంతమంది యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా గత నెలలో యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు విదేశాల పర్యటనకు వెళ్లినప్పటి నుంచి మళ్లీ మచ్చుకాయలు తీసుకోవడం ప్రారంభించారు. వాటిని కొనుగోలు చేసేందుకు యార్డుకు సమీపంలోనే గతంలో మూయించిన దుకాణాల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పాలకవర్గంతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని తుంగలోకి తొక్కుతున్న నేపథ్యంలో నల్లపాడు పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసేందుకు పాలకవర్గం నిర్ణయం తీసుకొన్నది.

యార్డులో కొన్ని దశాబ్ధాలుగా కూలీలు మచ్చుకాయలు తీస్తున్నారు. మచ్చు(వేలం సమయంలో మిరపకాయల ప్రదర్శన) కూలీని రైతుల వద్ద ఒక పక్క తీసుకొంటూనే మరోవైపు రైతులు కష్టపడి పండించిన మిరపకాయలను కూడా తీసుకొంటున్నారు. ఒక్కో మిర్చి టిక్కీకి అధికారికంగా మచ్చు కూలి కింద గతంలో రూ. 1.80 వసూలు చేసేవారు. ప్రస్తుతం రూ.2.15 వసూలు చేస్తున్నారు. దీంతో పాటుగా ఒక లాట్ నుంచి నాలుగైదు కేజీల మిరపకాయలు మచ్చు పేరుతో తీస్తున్నారు. ఇలా తీసిన వాటిని తిరిగి టిక్కీలలో నింపి కుట్టేయాలి. మచ్చుకాయలు బయటకు తీసుకెళ్లడం మార్కెటింగ్ శాఖ చట్టం రీత్యా నేరం. ఈ విషయాన్ని ముఠాకూలీ నాయకులకు స్పష్టంగా ఛైర్మన్ మన్నవ తెలిపారు. మే నెలలో వారి విజ్ఞప్తి మేరకు మచ్చు కూలీ ధరను కూడా పెంచారు. ఆ సందర్భం లోనే ఇకపై మచ్చుకాయలు తీయబోమని ఒప్పందం కుదుర్చుకొన్నారు. నెల పాటు సక్రమంగానే ఈ ఒప్పందం అమలు జరిగింది. ఆ సందర్భంలో మచ్చుకాయలు కొనుగోలు చేసే షాపులను కూడా మూయించారు.

ఎప్పుడైతే ఛైర్మన్ మన్నవ నెలకు పైగా విదేశాల పర్యటనకు వెళ్లారో ఆ మరుసటి రోజు నుంచే మళ్లీ మచ్చుకాయలు తీయడం ప్రారంభించారు. దీనికి అనుబంధంగా షాపులు కూడా మళ్లీ పుట్టుకొచ్చాయి. గత వారం నుంచి నిశితంగా యార్డులో పరిస్థితిని గమనించిన పాలకవర్గ సభ్యులు మళ్లీ మచ్చు కాయలు తీస్తున్నారని గుర్తించారు. ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు సీరియస్‌గా పరిగణిస్తూ ఇక మాటలతో చెప్పేది లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయించాలని నిర్ణయం తీసుకొన్నారు. శుక్రవారం నల్లపాడు స్టేషన్‌కు తానే స్వయంగా వెళ్లి మచ్చుకాయల తీయడంపై కేసు పెడతానని ఛైర్మన్ మన్నవ సుబ్బారావు తెలిపారు.

ఆనంద లహరి అభ్యసన

పెన్నూ.. పుస్తకంతో పనిలేకుండా.. వీపుపై బరువుల మోతలేకుండా... హోంవర్క్ బాధ తెలియకుండా.. బట్టీ చదువులతో బుర్రపాడవకుండా.. ఆటపాటలతో కూడిన విద్యావిధానమే ఆనంద లహరి అభ్యసన (ఏఎల్ఏ). జిల్లాలో ఈ తరహా బోధనావిధానం ప్రస్తుతం ప్రారంభమైంది. విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్ సహకారంతో అభ్యసన ఫలితాల్లో 2020 నాటికి తొలి మూడు స్థానాల్లో నిలవడానికి ఈ నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టారు. మండలానికి రెండు వంతున జిల్లాలో 114 పాఠశాలలను ఎంపిక చేసి, 228 మంది ఉపాధ్యాయులకు ఈవిధానంపై శిక్షణ ఇచ్చేందుకు సన్నద్ధమవుతున్నారు.



- సర్కారు బడుల్లో శ్రీకారం
- ర్యాంకులు.. మార్కుల గొడవలేదు
- జిల్లాలో 114 పాఠశాలల్లో అమలు

చిలకలూరిపేట అర్బన్ : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో ఉంచుకొని రుషీవ్యాలీ విద్యాసంస్థ రూపొందించిన రివర్‌టైడ్ బోధనా పద్ధతి (ఏఎల్ఏ)ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటిగా డివిజన్‌కు ఒకటి వంతున ప్రదర్శన పాఠశాలగా ఎంపిక చేశారు. అనంతరం ప్రదర్శన పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ పూర్తయ్యాక మండలానికి రెండు పాఠశాలలు వంతున ప్రారంభిస్తారు. జిల్లాలో మొదటిగా మంగళవారం చిలకలూరిపేట మండలం గోవిందపురంలోని మండల పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. మరో రెండు రోజులలో దైద, సంగంజాగర్లమూడి, అడవితక్కెళ్లపాడు గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలల్లో ఈ బోధనావిధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు.

రివర్ టైడ్ లక్షణాలు...

ఐక్యరాజ్య సమితి ద్వారా కొత్తగా ఆవిష్కరించిన ప్రత్యేక నిచ్చెన విధానం ఇది. తరగతి గదిలో వాస్తవిక పరిస్థితుల్లో సమగ్రంగా వ్యవహరించడానికి మల్టీగ్రేడ్ మల్టీలెవల్ సహకారం అందిస్తుంది. స్థానిక అవసరాలను వస్తువులుగా మార్చుకొని తక్కువ ఖర్చుతో సామగ్రి వినియోగం, లభించిన వస్తువులతో సందర్భోచితంగా బోధన చేయడం, ఉపాధ్యాయుల బోధనలో సాంకేతిక సహకారం ఉండటంతో చిన్నారులు త్వరగా నేర్చుకోవచ్చు. అధ్యాపకులు ఉపకరణాలతో బోధించడంతో పని ఒత్తిడి తగ్గుతుంది. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తూ మొత్తం తరగతిపై దృష్టి ఉంచడానికి ఉపాధ్యాయులకు అవకాశం కలుగుతుంది. విద్యార్థుల అభ్యసనస్థాయి సమాచారం అందుబాటులో ఉండటంతో సకాలంలో దిద్దుబాటు చర్యలకు అవకాశం ఉంటుంది.

అమలు ఇలా...

ఆయా పాఠశాలల్లో 1, 2 తరగతులు చదివే విద్యార్థులకు ఈ విధానంలో బోధన సాగిస్తారు. విద్యార్థులు పుస్తకాలను ఇంటి నుంచి తీసుకురావాల్సిన పనిలేదు. ఐదు గురు విద్యార్థులకు ఒక ట్యాబ్ వంతున ఇస్తారు. ఇక్కడ బోధన అంతా స్వీయ అభ్యసనంతో పాటు సరళమైన విధానంలో ఉంటుంది. ఒక అడుగున్నర టేబుల్ చెస్ బోర్డు తరహాలో ఏర్పాటు చేసిన కుర్చీలు ఉంటాయి. గోడ అంతా బ్లాక్‌బోర్డు ఉంటుంది. పిల్లలకు బ్లాక్ బోర్డు మీద కొంత భాగం కేటాయిస్తారు. అక్కడే అందుబాటులో షెల్ఫ్ ఉంటుంది. అందులో బోధన ఉపకరణాలను తీసుకుని పాఠ్యాంశాలపై ఉపాధ్యాయుల సహకారంతో సొంతంగా అవగాహన పొందుతారు. విద్యార్థి కేంద్రీకృతంగా విద్యాబోధన ఉంటుంది. ఉపాధ్యాయుడు కేవలం విద్యార్థికి సహకారంగానే ఉంటారు. ఏదైనా కారణంచేత విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకపోతే ఎక్కడి వరకు నేర్చుకున్నారో అక్కడి నుంచి మళ్లీ మొదలు పెట్టించి బోధిస్తారు.



ప్రత్యేక నిపుణులు అందుభాటులో..

ఆనంద లహరి అభ్యసనలో భాగంగా కేంద్రంలో ఉన్న ప్రదర్శన ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి నిపుణులు ఉన్నారు. వీరి సహకారంతో మరింత సాధన చేయడానికి అవకాశం ఉంటుంది. త్వరలో మరికొన్నిచోట్ల మండల పరిధిలో గుర్తించిన పాఠశాలల్లో అభ్యసన బోధన ప్రారంభమవుతుంది. జిల్లాలో ప్రత్యేకంగా 9మంది మాస్టర్‌కోచ్‌లు, ప్రదర్శన ఉపాధ్యాయులు, కోర్ కమిటీ సభ్యులు స్థానికంగా ఉంటారు.

- కె.ప్రభాకర్, ఏఎంవో, సర్వశిక్షాభియాన్

స్వాతంత్ర్య దిన వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

అన్ని శాఖల ఉద్యోగులందరూ హాజరుకావాలి

కలెక్టర్ కోన శశిధర్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోన శశిధర్ రెవెన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ మీటింగ్ హాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే వేడుకలకు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు హాజరు కావాలన్నారు. ఈ వేడుకలను ఒక బాధ్యతగా ప్రతీ ఉద్యోగి భావించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ఉత్తమ శకటాలను ఆ రోజునే ఎంపిక చేసి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

ఈ వేడుకలకు హాజరయ్యే ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలన్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పోలీసు పెరేడ్‌గ్రౌండ్స్ వద్ద ట్రాఫిక్ స్తంభించిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఇతర ప్రముఖులు, అధికారులు, ఉద్యోగులు క్రమపద్ధతిలో ఆశీనులయ్యేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల, జేసీ-2 ఎం వెంకటేశ్వరరావు, ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్, డీఆర్‌వో కే నాగబాబు పాల్గొన్నారు.




కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ మీటింగ్ హాల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ కోన శశిధర్

తెనాలి కళాఖ్యాతి ప్రతిధ్వనించాలి

- భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ విజయభాస్కర్
- ఉత్సాహంగా రెండో రోజు బాలల నాటికల పోటీలు

తెనాలి కల్చరల్ : పట్టణంలో నూతనంగా ప్రారంభమైన తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్, కేంద్రంగా తెనాలి కళాఖ్యాతి నలుదిశలా ప్రతిధ్వనించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ డైరెక్టర్ డి.విజయభాస్కర్ పిలుపునిచ్చారు. స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ కళావేదికపై రెండోరోజు గురువారం సూపర్‌స్టార్ కృష్ణ చిల్డ్రన్ ఆర్ట్ అకాడమీ, సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ డీఎల్ కాంతారావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి విజయభాస్కర్ మాట్లాడుతూ, అధునాతన సౌకర్యాలతో తెనాలిలో కళాక్షేత్రమ్ నిర్మించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. త్వరలో సురభి కళాకారులతో ఇదే వేదికపై సురభి నాటకవారోత్సవాలను సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. తెనాలి ప్రాంత రచయితలు రచించిన మంజరి మధుకర్యం, నందకరాజ్యం రెండు నాటకాలను నేటి తెనాలి యువ కళాకారులు ప్రదర్శించాలని కోరారు. ఎక్కడైతే అధికారులకు కళాభిరుచి ఉంటుందో ఆయా ప్రాంతాల్లో కళలు వర్ధిలుతాయన్నారు. అందుకు ప్రత్యేక ఉదాహరణ తెనాలి అని అన్నారు. తెనాలి ప్రాంత కళాకారుల ఉత్సాహంతో, ప్రేరణతో తాను నాటకాలను రచించి ఇక్కడ ప్రదర్శించాలనే కాంక్ష ఉందన్నారు.

ఆర్డీవో జి.నరసింహులు మాట్లాడుతూ, చిత్రసీమలో ఉన్న ప్రముఖులెందరో రంగస్థలంపైనే తొలి అడుగులు వేశారన్నారు. 1904నుంచి తెనాలికి నాటకరంగంలో ఉన్నత ప్రస్థానం ఉందన్నారు. అదే వారసత్వాన్ని నేటి బాలలు, యువత కొనసాగించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ, సామాజిక అంశాలను సృజించేవే నాటకాలని అన్నారు. సమాజంలో రుగ్మతలను తొలగించేందుకు రంగస్థల కళలు దోహదపడతాయన్నారు. వాస్తవ పరిస్థితులను, పరిష్కారాలను నాటకల్లో ప్రతిబింబించాలని రచయితలకు సూచించారు. సాయంత్రం జరిగిన సభకు పట్టణ రంగ స్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు షేక్ జానీబాషా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి వీరవల్లి మురళి మాట్లాడుతూ, ఏడు సంవత్సరాలుగా పట్టణంలో బాలల నాటకపోటీలను నిర్వహిస్తున్న అకాడమీ సభ్యులు అభినందనీయులన్నారు. ఘంటసాల అవార్డు గ్రహీత మాజేటి రామకృష్ణ, కొడాలి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి వాసిరెడ్డి ప్రియబాంధవి, క్యాపిటల్ స్టూడియో అధినేత ఎన్‌పీవీ మల్లికార్జునరావు, జెల్లి గంటయ్య, పురావస్తు పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి, నాగభూషణం సాయి తదితరులు అకాడమీ సేవలను కొనియాడారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి ముమ్మనేని భానుమతి, పౌరాణిక నటి బి.లక్ష్మీజ్యోతిలకు సూపర్‌స్టార్ విశిష్ట వక్తి కళాపురస్కారాలను, కూచిపూడి నర్తకి, వై.రీతికకు కృష్ణశ్రీ పురస్కారాలను ప్రదానంచేశారు. కళాకారుల సంఘం కార్యదర్శి ఎం.సత్యనారాయణశెట్టి, టీడీపీ పట్టణ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు, కార్యదర్శి దీపాల సుబ్రహ్మణ్యంలను అకాడమీ నిర్వాహకులు సత్కరించారు. అకాడమీ అధ్యక్షుడు ఆరాధ్యుల కన్న, కార్యదర్శి అద్దేపల్లి లక్ష్మణ్‌శాస్త్రి, సభ్యులు అయినాల మల్లేశ్వరరావు, బీవీవీ ప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు. తొలుత కళాకారులు విజయభాస్కర్‌ను ఘనంగా స్వాగతించారు. స్వాగత నృత్యాలను యనమదల రితిక, తేజస్వి ప్రఖ్య తదితరులు ప్రదర్శించారు.



సభలో మాట్లాడుతున్న సాంస్కృతిక శాఖ డైరెక్టర్ విజయభాస్కర్



నటి లక్ష్మీజ్యోతికి విశిష్ట పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

సందేశాత్మకంగా బాలల నాటికలు

తెనాలి కల్చరల్: బాలల నాటికల పోటీల్లో గురువారం ప్రదర్శించిన నాటికలు సందేశాత్మకంగా సాగాయి. తొలి ప్రదర్శన పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాక్షేత్రం వారి 'సృష్టిలో తియ్యనిది' నాటిక స్నేహం విలువలను చాటింది. బాల్యంలో విద్య, తరగతి గదులు, స్నేహితుల మధ్య ఉండే భావోద్వేగాలు తదితర అంశాలను సృజించింది. కోటేశ్వరరావు రచించిన నాటికకు కృష్ణారావు దర్శకత్వం వహించారు. బాలలు సహజ నటనతో ప్రేక్షకులను అలరించారు. బాపట్ల ఏవీవీ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన 'తప్పులెన్నువారు' నాటిక ఆలోచింపజేసింది. వల్లూరి శివప్రసాద్ రచించిన నాటికకు జేఎన్ హెర్బర్ట్ దర్శకత్వం వహించారు.

నేటి ప్రదర్శనలు

రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీల్లో శుక్రవారం ప్రకాశం జిల్లా కళాప్రియ లిటిల్ చాంప్స్, ప్రభుత్వ పాఠశాల వారి 'భరోసా' నాటిక ప్రదర్శిస్తారు. రచన బి.కమలాకర్ దర్శ కత్వం పి.పద్మావతి. రెండో ప్రదర్శనగా నంద్యాల గురురాజ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు 'అపురూపం' నాటికను ప్రదర్శిస్తారు. రచన ఆకెళ్ల శివప్రసాద్, జి.రవికృష్ణ దర్శకత్వం.



తప్పులెన్నువారు నాటికలోని సన్నివేశం



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్పిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్ రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	P	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	P	V	X	R	H	L	T	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!

జవాబులు

జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్


వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, -------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

1) ఎ	8) డి	15) డి	24) ఎ	33) ఎ	42) సి
2) బి	9) సి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
3) సి	10) బి	17) సి	26) డి	35) సి	44) డి
4) బి	11) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
5) ఎ	12) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
6) డి	13) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
7) సి	14) బి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
		22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

పెదరెడ్డిపాలెంలో శ్రీకృష్ణ మందిర నిర్మాణం

● భక్తులకు ఉచిత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవలు ● న్యూయార్కులోని రంగనాథ స్వామి ఆలయం స్ఫూర్తి

పెదరెడ్డిపాలెం (నరసరావు పేట రూరల్) : సమాజ శ్రేయస్సు కోసం, లోక కల్యాణార్థం ఉచిత ఆధ్యాత్మిక, సాంస్కృతిక సేవలు అందించాలనే సంకల్పంతో నరసరావుపేట మండలం పెదరెడ్డిపాలెంలో వేద పాఠశాల, మహాలక్ష్మి గోదా సమేత శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి పూనుకున్నారు. భూమి పూజ చేశారు. దీని కోసం అమెరికాలోని న్యూయార్కు నుంచి రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ శ్రీకృష్ణ యతి జీయార్ స్వామి తరలివచ్చారు. ఆయన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని, ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయాలనే లక్ష్యంతో శ్రీకృష్ణ యతి జియార్ స్వామి ఇక్కడకు వచ్చారు. ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కసిందుల పూర్ణచంద్రరరావు అరెకరం స్థలాన్ని ఉచితంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి సుమారు కోటి రూపాయల వ్యయం అవుతుందని గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ బసవ శంకర్, అతని మిత్రుల సాయంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.





పెదరెడ్డిపాలెంలో నిర్మించనున్న శ్రీకృష్ణ మందిరం నమూనా, ఆలయ భూమి పూజ(ఫైల్ ఫొటో)

న్యూయార్క్ రంగనాథ స్వామి ఆలయ సేవలు స్ఫూర్తి..

న్యూయార్క్‌లోని రంగనాథ స్వామి ఆలయ సేవలు స్ఫూర్తిగా ఇక్కడ ఆలయ నిర్మాణం చేపట్టారని అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పని చేస్తున్న పెదరెడ్డిపాలెంకు చెందిన బసవ శంకర్ చెప్పారు. రంగనాథ స్వామి ఆలయంలో పూజలు, యాగాలను ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఇదే తరహాలో పెదరెడ్డిపాలెంలో వేద పాఠశాల, శ్రీకృష్ణ దేవాలయ నిర్వహణ చేయాలని భావిస్తున్నామని చెప్పారు. భక్తులు తమకు తోచిన సాయం హుండీలో వేస్తే నిర్వహణకు ఉపయోగిస్తారన్నారు.

రేపు అంబేద్కర్ అవార్డుల ప్రదానోత్సవం

● దర్శకుడు దిలీప్ రాజా

తెనాలి కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 100 ఎపిసోడ్ల అంబేద్కర్ సీరియల్‌లో నటించి ప్రతిభ చూపిన కళాకారులకు ఈ నెల 12న సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.రామారావు అధ్యక్షతన స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ వేదికపై అంబేద్కర్ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు సీరియల్ దర్శకుడు, సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా తెలిపారు. స్థానిక ప్రిన్స్ హోటల్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను సజీవంగా సీరియల్‌లో చిత్రీకరించామన్నారు. దూరదర్శన్‌లో అంబేద్కర్ సీరియల్‌కు అత్యధిక రేటింగ్ ఉందన్నారు. కోటి 20 లక్షల మంది వీక్షకులు ఉన్నట్లు ధ్రువీకరించారన్నారు. సీరియల్‌లో నటించిన గోవాడ వెంకట్, భార్గవి, నరసింహరాజు, భార్గవ, బెజవాడ నాగమణి, సోమేష్ గౌడ్, అనేష్‌కుమార్, బి.వెంకట్, మాస్టర్ వార్షిత్, స్వప్న, శోభ, ఏలేశ్వరమ్, వసంత యామిని, భగత్‌సింగ్, జేపీ మిర్, శృతి, టీనా చౌదరి, దావులూరి అరవింద ప్రసాద్, మోనాలిసా తదితరులతో ప్రధాన పాత్రలు పోషించిన ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, వి.అనిత, తంగిరాల సౌమ్య, హౌసింగ్ బోర్డు చైర్మన్ వర్ల రామయ్య, మరో 20 మంది టెక్నీషియన్లకు అంబేద్కర్ పురస్కారాలు ప్రదానం చేస్తారన్నా రు. ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొత్తపల్లి శ్యామ్యూల్, జవహర్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ విజయభగవాన్, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల తదితరులు పాల్గొంటారని చెప్పారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దిలీప్‌రాజా తదితరులు

అంబేద్కర్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రత్యేక బ్రోచర్‌ను దిలీప్‌రాజా ఆవిష్కరించారు. సమావేశంలో పి.సురేష్, ముత్తు శ్రీరాములు, సామ్రాట్, చార్లి పాల్గొన్నారు.

వ్యయానికి 50 శాతం అదనంగా ధరలు

● రైతు సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశంలో వడ్డే శోభనాద్రీశ్వరరావు ● సెప్టెంబర్ రెండో వారంలో రైతులతో భారీ సభలు

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ఉత్పత్తి వ్యయానికి 50 శాతం కలిపి వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు నిర్ణయించాలని మాజీ మంత్రి వడ్డేశోభనా ద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలనీ, పార్లమెంట్‌లో చర్చించకుండా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయరాదన్న డిమాండ్లతో రైతు సంఘాల ప్రతినిధులు సెప్టెంబర్ మూడో వారంలో రాష్ట్రంలో భారీ సభలను నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. 2013 భూసేకరణ చట్టం మేరకే భూములను సేకరించాలి కానీ బలవంతపు భూసేకరణ పనికిరాదన్నారు. రైతులకు పరిహారం, ప్రాజెక్టుల పరిధిలో పరిహారం చెల్లింపు, పునః స్థాపన విషయంలో ఎక్కడ చూసినా లబ్ధిదారులకు మేలు జరగడం లేదన్నారు. పలు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు పెద్ద ఎత్తున రైతులతో సభలను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి కేఎల్ రావు కుమారుడు విజయ్‌రావు మాట్లాడుతూ, రైతాంగానికి జరుగుతున్న అన్యాయం కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నా రైతులు సంఘటితం కావడం లేదన్నారు సీపీఎం రైతు సంఘం నాయకుడు కేశవరావు, సీపీఐ రైతు సంఘం నాయకుడు రావుల వెంకయ్యలు మాట్లాడుతూ రహదారుల విస్తరణకు తాము అడ్డుకాదని, రైతుల భూములను లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకే అభ్యంతరం చెపుతున్నామని స్పష్టం చేశారు. బీజేపీ కిసాన్ సంఘం నాయకుడు కుమార స్వామి మాట్లాడుతూ, ఢిల్లీలో ఆందోళన కాదని, ఎక్కడికక్కడ వీధుల్లోకి వచ్చి రైతులు సంఘటితంగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న వడ్డే , పక్కన విజయ్‌రావు

'పీజీ అభ్యర్థుల జాబితా' గడువు పెంపు

ఏఎన్‌యూ : పీజీ సెట్ కౌన్సెలింగ్, స్పాట్, మేనేజ్‌మెంట్ కోటాలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో చేరిన పీజీ విద్యార్థుల తుది జాబితా సమర్పించాల్సిన గడువును ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు డైరెక్టర్ ఎం.రామిరెడ్డి తెలిపారు. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకళ్లు, కోర్సుల వారీగా విద్యార్థుల తుదిజాబితాతో పాటు కళాశాల అఫిలియేషన్ కాపీని జతచేసి కళాశాలల నిర్వాహకులు ఈ నెల 19వ తేదీలోపు అప్రూవల్ చేయించవల్సిందిగా కోరారు. వివరాలకు 9440258822 నెంబర్‌లో లేదా వర్సిటీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

13న కోటప్పకొండలో రెడ్డి వధూవరుల పరిచయ వేదిక

చిలకలూరిపేట : శ్రీయోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్టు, రెడ్ల సత్రం, కోటప్పకొండ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన రెడ్డి వధూవరుల ఉచిత పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి ఫీజులు లేకుండా పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్న ఈ పరిచయ వేదికను రెడ్డి కులస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వధూవరులు రానవసరం లేకుండా వారి ఫొటోలు, బయోడేటాలతో వారి తల్లిదండ్రులు కోటప్పకొండలోని రెడ్ల సత్రంలో హాజరుకావచ్చని తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్ఇడిడివైఎస్‌విఎఆర్ఎడిహెచ్ఐ.సిఓఎమ్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, వివరాలకు 98661 04547, 99597 86677 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీలో బీసీ కేటగిరీ సీట్లకు రెండోవిడత కౌన్సెలింగ్

విజయవాడ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయంలో శుక్ర, శనివారాలలో బి, సి కేటగిరి మెడికల్ సీట్లభర్తీకి రెండో విడత కౌన్సెలింగ్ జరగనున్నది. 11వ తేదీ ఉదయం 9 నుంచి 1 గంట వరకు 1 నుంచి 1200 మెరిట్ పొజిషన్‌కు, 1 గంట నుంచి 1201 నుంచి 2000 వరకు మెరిట్ పొజిషన్‌కు, 12వతేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 2001 నుంచి 3000 వరకు, ఒంటిగంట నుంచి 3001 ఆపైన మెరిట్ పొజిషన్ వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వెబ్‌సైట్‌లో కౌన్సెలింగ్‌వివరాలను ఉంచారు. మొదటి, రెండో విడత కౌన్సెలింగ్‌లలో సీట్లు పొందిన వారికి కాలేజీలలో చేరేందుకు శుక్రవారం వరకు సమయం ఇచ్చారు.

ఎంఆర్ వ్యాక్సిన్ దివ్య ఔషధం

● డబ్ల్యుహెచ్‌వో మానిటరింగ్ అధికారి పూర్ణిమ

పెదకూరపాడు: ఎంఆర్ వ్యాక్సిన్ ఒక దివ్య ఔషధమని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మానిటరింగ్ అధికారి, సిద్ధార్థ మెడికల్ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ ఆర్.పూర్ణిమ అన్నారు. పెదకూరపాడులో తట్టు, రూబెల్లాకు సంబంధించి 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు వేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను గురువారం పూర్ణిమ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు గృహాలను సందర్శించి వారి పిల్లలకు ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారాలేదా అని వివరాలు అడగటంతో పాటు చిన్నారులకు వ్యాక్సిన్ అనంతరం వేసే గుర్తులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తట్టు, రూబెల్లా ఉచిత టీకాలను పిల్లలకు వేయించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని సూచించారు. తల్లితండ్రులు కూడా ప్రభుత్వానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసిన రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీహెచ్ఈవో ఎస్ విజయకుమార్, సూపర్‌వైజర్ దిలీప్, సయ్యద్ బేగం తదితరులు ఉన్నారు.



చిన్నారుల చేతివేళ్లకు వేసిన గుర్తులను పరిశీలిస్తున్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మానిటరింగ్ అధికారి పూర్ణిమ

హస్తకళా ఉత్పత్తులు పరిశీలించిన గూగుల్ ప్రతినిధి

మంగళగిరి రూరల్: గూగుల్, యూట్యూబ్ ద్వారా మహిళలు తయారు చేసిన హస్తకళా ఉత్పత్తులను టాటా ట్రస్టు, గూగుల్ ప్రతినిధి గురువారం పరిశీలించారు. యూట్యూబ్ ద్వారా వీడియోలను వీక్షించి వస్తువులను తయారు చేసి ఏవిధంగా ప్రయోజనాలు పొందారో అడిగి తెలుసుకున్నారు. మహిళలు తాము తయారు చేసిన త్రెడ్ బ్యాంగిల్స్, కర్టన్లు, బ్లౌజులు, ఎంబ్రాయిడరీ వర్కులు తదితర వస్తువులను ప్రదర్శించారు. పెదవడ్లపూడిలో పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గూగుల్ సమన్వయకర్త ఉమామహేశ్వరీ, డ్వాక్రా ఏపీఎం సాయిలీల, తాతారావు, సుభాషిణి, రవి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కేఎల్‌యూలో రెండు రోజుల జాతీయ సదస్సు

తాడేపల్లి : మండలంలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీలో మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు యాంత్రిక - 2017 పేరిట జాతీయ సాంకేతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనాథ్ వెల్లడించారు. సదస్సులో భాగంగా మెకానికల్ ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న అధునాతన పరిజ్ఞానం, పరిశోధనలు అనే అంశాలపై పేపర్, కోస్టల్ ప్రదర్శనలు, వినూత్న నమూనా పోటీలు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా వివిధ కళాశాల, యూనివర్సిటీల నుంచి 1500 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉదయం రాష్ట్ర డీజీపీ ఎన్ సాంబశివరావు, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎడీ కవేశ సత్యనారాయణ, ఇస్రో ఛీఫ్ సిస్టం మేనేజర్ హలెన్ బాసిల్ తదితరులు పాల్గొంటారని శ్రీనాథ్ తెలిపారు.

'ప్రజలను మభ్యపెడుతున్న జగన్'

రాజుపాలెం: తను పేద వాడినని ప్రజలు ఆదరించాలని చెప్పుకుని వైఎస్ జగన్ ప్రజలను మభ్యపెడుతున్నాడని మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ పూజల చిన్నవెంకట కోటయ్య ఆరోపించారు. గురువారం ఆయన రాజుపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోట్ల రూపాయల ఆదాయపన్ను కడుతున్న జగన్ ఏ విధంగా పేదవాడో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రజలను భౌతికదాడులకు ప్రేరేపించే వైఎస్ జగన్ ప్రజా స్వామ్య రాయకీయాలకు పనికిరాడన్నారు. సమావేశంలో మండలాభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రాబాబురావు, అంకాళ్ల ప్రభుదాసు, వర్ల శ్రీను, గంగవరపు రామలక్ష్మణరావు, శనగపోల నరసింహారావు, సేవ సామ్యేలు, నల్లమోతుల శ్రీనివాసరావు, షేక్ పెంట్‌బుడే, నర్రా ఆంజనేయులు, పళ్లపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

వానలు కురవాలని బొడ్రాయికి జలాభిషేకాలు



బొడ్రాయికి బిందెలతో నీళ్లు పోస్తున్న మహిళలు, గ్రామస్తులు

దాచేపల్లి: కరువు కాటకాల నుంచి కాపాడాలని, వానలు కురవాలని కోరుతూ దాచేపల్లి గ్రామస్తులు బొడ్రాయికి నీటి బిందెలతో అభిషేకాలు చేశారు. గురువారం మహిళలు మంచినీటి బిందెలతో మేళతాళాలతో తరలివచ్చారు. పసుపు, కుంకమలతో బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 13వతేదీ ఆదివారం గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, మహాలక్ష్మమ్మ, రాజనాల అంకమ్మలకు బోనాలు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కుల, మతాలకు అతీతంగా మహిళలు తరలిరావడంతో గ్రామంలో బోనాల సంబరాలు ఊపందుకున్నాయి. ఆలయాలను రంగులతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

ఈ-నామ్ విధానంపై అవగాహన కల్పించాలి

యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య



సదస్సులో మాట్లాడుతున్న యార్డు చైర్మన్ నిమ్మయ్య

నడికూడి మార్కెట్ యార్డు (దాచేపల్లి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ-నామ్ (ఎలక్ట్రానిక్ జాతీయ వ్యవసాయ మార్కెట్) విధానంపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని పిడుగురాళ్ల మార్కెట్ యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య అన్నారు. గురువారం నడికూడి వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో రైతులు, శీతల గిడ్డంగుల యజమానులు, బయ్యర్లుతో ఈ-నామ్ అవగాహన సదస్సు నిర్వహించారు. నిమ్మయ్య మాట్లాడుతూ సాంకేతిక పరమైన సమ స్యలను తొలగించుకొని ముందుకు నడిస్తే ప్రభుత్వ పథకాలు ఉప యోగకరంగా ఉంటాయని వివరించారు. రైతులు తమ ఉత్పత్తులను నాణ్యంగా వుండే విధంగా చూడాలని సూచించారు. ఉత్పత్తులలో తేమశాతం తక్కువగా వుండాలని తెలిపారు. జిల్లాలోనే పిడుగురాళ్ల మార్కెట్ యార్డు ఆదాయంలో రెండో స్థానంలో వుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతు రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు ఈ-నామ్ విధానంతో మేలు జరుగుతుందని వివరించారు. రైతులు ఆన్‌లైన్ విధానంతో తమ పంటలకు కావాల్సిన ధరలను తెలుసుకోవడంతోపాటు మంచి ధరలకు పంటలను విక్రయించుకోవచ్చునన్నారు. సమావేశంలో డీసీ చైర్మన్ నర్రా పుల్లయ్య, చింతపల్లి హస్సా నహ్మద్, మండల కన్వీనర్ బుర్రి కొండలు, మాజీ జడ్పీటీసీ కోగంటి శివన్నారాయణ, గిడ్డం గుల యజమాని తాటికొండ కోటిరెడ్డి, కృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షుడు మణికంఠసాయి, డీసీ వైస్ చైర్మన్ బొమ్మిరెడ్డి సత్యం, రుద్రాల అచ్చారావు, పగడాల భాస్కరరావు, బత్తుల రాంబాబు, యార్డు ఉన్నత కార్యదర్శి వెం కటేశ్వరరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, జాతీయ కోఆర్డినేటర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుడ్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం తగదు : ఎంఈవో



యిరికేపల్లి పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో గోపాలరావు

దాచేపల్లి: విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న కోడిగుడ్లు పంపిణీలో నిర్లక్ష్యం తగదని ఎంఈవో శెట్టిపల్లి గోపాలరావు ఉపాధ్యాయులను కోరారు. గురువారం దాచేపల్లి మండలంలోని యిరికేపల్లి, గామాలపాడు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులకు పలు సూచనలిచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందజేయాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని కోరారు. దాచేపల్లి మండలం నుంచి బదిలీపై వెళ్లిన 42 మంది ఉపాధ్యాయుల స్థానంలో కొత్త ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సంఖ్య సరిపడా ఉన్నట్లు పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో నూరుశాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచెయ్యాలని కోరారు.

క్వింటాల్ రూ.7900 ధర పలికిన మిర్చి



దాచేపల్లి: పల్నాడు మిర్చికి ఘాటు పెరిగింది. గురువారం నడికూడి మిర్చి యార్డులో జరిగిన మిరపకాయలు అమ్మకాలలో తేజ రకం అత్యధికంగా రూ.7,900 వరకు అమ్మకాలు జరిగాయి. సూపర్-10 రకం కాయలు రూ.5,500, 334 రకం కాయలు రూ.5,400, 341రకం కాయలు రూ.7,700, బ్యాడి రకం కాయలు రూ.7 వేల వరకు అమ్మకాలు, కొనుగోళ్లు జరిగాయి. గతంలో కంటే కాయలు ధరలు పెరగడంతో రైతులు సంతోషంగా వున్నారు. గుంటూరు, మిర్యాలగూడెం, పల్నాడు ప్రాంతంలోని వ్యాపారుల రాకతో యార్డు కళకళలాడింది.

'శ్రీగంగాళమ్మ దేవాలయం స్థలాన్ని ఇతరులకు కేటాయించొద్దు'

నడికూడి (దాచేపల్లి) : నడికూడి గ్రామ శివారు నారాయణపురంలోని శ్రీగంగాళమ్మ అమ్మవారి దేవాలయం స్థలాన్ని ఇతరులకు కేటాయించవద్దని భక్తులు కోరుతున్నారు. గురువారం భక్తులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఏళ్లతరబడి స్థలాన్ని అమ్మవారి స్థలంగా చూసుకుంటున్నామని వివరించారు. విషయాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లామని, న్యాయం చెయ్యాల్సిందిగా కోరినట్లు మాజీ ఎంపీటీసీ పల్లపు వెంకటేశ్వర్లు, బత్తుల రాంబాబు, ఎంపీటీసీలు తోట రజని, గోళ్ల ప్రసన్న లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో రహదారులు అధ్వానం



ఇనిమెట్లలోని ప్రధాన వీధిలో వర్షపు నీరు నిలిచి బురదమయంగా మారిన దృశ్యం

రాజుపాలెం: చిన్నపాటి వర్షాలకే రహదారులు జలమయమవుతున్నాయని తద్వారా పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఇనిమెట్ల, చౌటపాపాయపాలెం గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచటంలో అధికారులు విఫలమవుతున్నారని ఆరోపించారు. దోమలు వ్యాప్తిచెంది ప్రజలు అనారోగ్యబారిన పడే ప్రమాదముందని ముందస్తు చర్యలు చేపట్టాల్సినందిగా పారిశుధ్య అధికారులను కోరారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

పునరావాస కేంద్రంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

బెల్లంకొండ: మండలంలోని మాచాయపాలెం పునరావాస కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆయుర్వేద వైద్యులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా విద్యార్థులకు ముందు జాగ్రత్త చర్యగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి లక్ష్యం ఉండాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సర్పంచి మస్తాన్‌షరీఫ్

బెల్లంకొండ: ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకున్నప్పుడే ప్రతిభకు గుర్తింపు వస్తుందని బెల్లంకొండ గ్రామ సర్పంచ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం బెల్లంకొండ శివారులోని ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. ఏమైనా సమస్యలుంటే తెలపాలని, వాటిని ఎమ్మెల్యేతో చర్చించి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతిరోజూ మెనూ తప్పకుండా అమలు చేయాలని సూచించారు. గ్రామ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ జాని, తెలుగు యువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, ఎన్ పిచ్చయ్య, ముస్తఫా, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ గృహ రుణాలు సరళీకృతం



గృహ రుణాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న పీఎఫ్ అధికారులు ఖాదర్, శ్రీనివాసులు

దాచేపల్లి: ఉద్యోగుల భవిష్యత్ నిధి(ఈపీఎఫ్ఓ) నుంచి గృహ రుణాలు మంజూరు విధానాన్ని సరళీకృతం చేసినట్లు పీఎఫ్ అధికారులు ఖాదర్, శ్రీనివాసులు తెలిపారు. గురువారం దుర్గా సిమెంట్ ఫ్యాక్టరీలో పీఎఫ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. గృహ రుణం అర్హత గతంలో 5 సంవత్సరాలు కాగా దాన్ని 3 సంవత్సరాలకు తగ్గించినట్లు తెలిపారు. సహకార సంఘంగా ఏర్పడి రుణాలకు దరఖాస్తు చేసిన వారికి పీఎఫ్ నిధుల నుంచి 90 శాతం ఇవ్వడమే కాక ఈఎమ్ఐ కిస్తీలకు కూడా పీఎఫ్ నిధి నుంచి చెల్లింపులు చేస్తారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాసన యోజన నుంచి సబ్సిడీ వస్తుందని తెలిపారు. సమావేశంలో జీఎం నీరజ్‌పండా, బీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్స్.. ప్రమాదంలో మూగజీవాలు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తున్న గోవులు

దాచేపల్లి: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు చుట్టూ రక్షణ వలయం లేకపోవటం మూగజీవాలకు ప్రమాదకరంగా మారింది. నారాయణపురంలోని నాయుడు బిల్డింగ్, నల్లవాగు మధ్యలో వున్న పంట పొలాలకు ఉపయోగపడే విధంగా రెండు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌లను లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేశారు. కాని వాటి చుట్టూ ఎటువంటి రక్షణ వలయం ఏర్పాటు చేయలేదు. పరిసరాల్లో తిరిగే మూగజీవాలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పశువుల యజమానులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా స్థానికులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

ఉపాధి హామీ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని పంచాయతీ రాజ్ జాయింట్ కమిషనర్ సుశీల ఆదేశించారు. జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో గురువారం రాత్రి ఏపీడీలు, మండల స్థాయి సిబ్బందితో ఆమె సమీక్షించారు. సమావేశానికి ఏపీవో నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. జాయింట్ కమిషనర్ సుశీల ప్రసంగిస్తూ ఈ ఏడాది సకాలంలో వర్షాలు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు వ్యవసాయ పనులు పూర్తి స్థాయిలో లేవన్నారు. ఈ దశలో కూలీల వలసలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు. మౌలిక వసతులను మెరుగు పరచడానికి ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, ఇతర ప్రభుత్వ నిధులకు ఉపాధి హామీ నిధులను అనుసంధానం చేయాలన్నారు. గ్రామాల్లో రహదారులు, విద్యుత్, సైడ్ డ్రెయిన్స్, లింక్ రోడ్లు, కాల్వలు, చెరువుల్లో పూడికల తొలగింపు, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలను మెరక చేయడం వంటి పనులను గుర్తించాలన్నారు. ఈ పనులకు సంబంధించిన అంచనాలను ఎంపీడీవోల ద్వారా వెంటనే చేపట్టాలని ఆమె తెలిపారు.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్	: ఫిదా
జయలక్ష్మీ	: నక్షత్రం
గంగామహల్	: గౌతమ్‌నందా

పిడుగురాళ్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 40, వంగ: 35, బెండ: 30, దొండ: 20, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 20, పచ్చిమిర్చి: 60, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 60, గోరుచిక్కుళ్లు: 30, బీట్‌రూట్: 40, బీర: 25, మునగ (1): 6, ఆకు కూర కట్ట: 5.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బంద్‌తో స్కూల్ నుంచి వెళ్తున్న విద్యార్థులు

పిడుగురాళ్లరూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి. పవన్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని పలు విద్యా సంస్థలను మూసివేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పవన్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్స్, హైస్కూల్ విద్యార్థులకు తక్కువ మెస్ చార్జీలు ఇవ్వటం వలన అర్థాకలితో గడపవలసి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. లోటు బడ్జెట్ పేరుతో మెస్‌చార్జీలు పెంచకుండా కాలయాపన చేస్తూ ఎమ్మెల్యే, ఎంపీలకు వందశాతం జీతాలు పెంచటం దారుణమని విమర్శించారు. కార్పోరేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు వంశీ, రంగా, కృష్ణ, శివ, సాయి, సైదా, అభిరాం, పీడీఎస్‌వో నాయకులు చందు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ ఫణింద్రబాబు

పిడుగురాళ్లటౌన్: రైతులు సమస్యలను పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు పనిచేయాలని తహసీల్దారు ఫణింద్రబాబు కోరారు. గురువారం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి రైతుల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. 16న పెదఅగ్రహార ం, 17న చిన్నఅగ్రహారం, 18న జూలకల్లు, 19న కామేపల్లి, 22న కరాలపాడు, 23న తుమ్మలచెరువు, 24న గుత్తికొండ, 29న జానపాడు, 30న కోనంకి, 31 పిడుగురాళ్లలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దారు కేశవ నారాయణ, ఆర్ఐ శర్మ, వీఆర్వోలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మాచవరం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇటీవల బదిలీ అయిన 13 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రఘుబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇక్కడ అందించిన సేవలు ఎనలేనివని, పదిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించటం అభినందనీయమన్నారు. అలాగే బదిలీ అయిన పాఠశాలల్లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతురావు, నరసింహారావు, మాధవి, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థినులు

మానవత్వం పరిమళించిన మంచి మనిషి 'యరపతినేని'

టీడీపీ కార్యకర్త మాణిక్యరావు కుటుంబాన్ని ఆదుకున్న యరపతినేని, కుటుంబ సభ్యుల ఆనందం

పిడుగురాళ్లటౌన్: పల్నాటి ప్రాంతంలోని ఫ్యాక్షన్ గ్రామాల్లో తుమ్మలచెరువు గ్రామం ఒకటి. ఎప్పుడు ఏం జరుగుతుందో అన్నట్లుగా ఉండేది. తేదేపా ఆవిర్భావం నుంచి గ్రామంలోని దళిత వర్గాలు పార్టీకి అండగా ఉంటూ వచ్చాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకి కాలనీవాసులంటే మక్కువ ఎక్కువ. తుమ్మలచెరువు గ్రామానికిచెందిన గాలి మాణిక్యరావు కుటుంబం తేదేపా ఆవిర్భావం నుంచి జెండా మోసింది. గత ఏడాది జరిగిన జన చైతన్య యాత్రలో గాలి మాణిక్యరావు కుటుంబ సభ్యులు చురుగ్గా పాల్గొన్నారు. మాణిక్యరావు కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే యరపతినేని వారికి ఆర్థికసాయం అందించటంతోపాటు ఇంటికి పిలిచి మరీ సతీమణిచేత భోజనం వడ్డింపచేశారు. ఈ సంఘటనతో మాణిక్యరావు కుటుంబం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసింది.

జీవితాంతం యరపతినేని వెంటే .. మాణిక్యరావు



కులమతాల తేడాలేకుండా దళితులమైన మమ్మల్ని ఇంటికి పిలిచి భోజనం పెట్టటంతో పాటు మాతో కలిసి భోజనం చేయటం జీవితంలో మర్చిపోలేము. జీవితాంతం యరతినేని వెంటే కుటుంబమంతా ఉంటామని మాణిక్యరావు తెలిపారు. కాలనీలోని ప్రతి కుటుంబంలోనూ యరపతినేని ఫోటో ఉంటుంది. ప్రతి కష్టానికి నేనున్నానంటూ ఎమ్మెల్యే యరపతినేని ఆదుకోవటం అదృష్టంగా భావిస్తాం.

యరపతినేనిని మరచిపోము : రోశమ్మ



దళిత కాలనీలో నివసించే మాలాంటి ఎందరికో సాయమందించే మనసున్న మంచి మనిషి యరపతినేని ఒక్కడేనయ్యా.. అని మాణిక్యరావు భార్య రోశమ్మ పేర్కొంది. పూట గడవని మాలాంటి పేదలతో కలసి బువ్వ తినటం బతికున్నంతకాలం మర్చిపోలేమని ఆమె ఆనందంతో పేర్కొంది.

పేదల కష్టాలు తెలుసు : ఆదిలక్ష్మీ



ప్రజల కష్టాలు తెలిసిన గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అని మాణిక్యరావు కుమార్తె ఆదిలక్ష్మి పేర్కొంది. ఎంతోమంది నాయకులు అధికారంలోకి వచ్చాక ప్రజల ముఖాలే చూడరు. అలాంటి నాయకులు మెండుగా ఉన్న ఈరోజుల్లో ఎప్పుడో తీసిన ఫొటోను చూసి మమ్మల్ని గుర్తుపెట్టుకొని, మా గురించి తెలుసుకొని దళితులమైన మమ్మల్ని ఇంటికి పిలిచి సహాయం చేయటం జీవితంలో మరిచిపోలేమని పేర్కొంది.

ఉపాధి చూపారు : మల్లెల పేరమ్మ



సెంటుపొలం లేదు. భర్త నిరుద్యోగి. రోజువారీ కూలికి వెళ్తేనే కుటుంబం గడిచేది. ఆర్థిక ఇబ్బందిలో ఉన్న తమ కుటుంబాన్ని పెద్దన్నలా ఆదుకుంటూ ఉపాధి చూపించారని మాణిక్యరావు మరో కుమార్తె పేరమ్మ తెలిపింది. పార్టీకి, ఎమ్మెల్యే యరపతినేనికి జీవితాంతం వెన్నంటి ఉంటామని పేర్కొంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

40 మండలాల్లో 8.1 మిల్లీ మీటర్ల వర్షపాతం

● పెదనందిపాడులో అధికం

(గుంటూరు-ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 40 మండలాల్లో గురువారం ఉదయం 8 వరకు 8.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెదనందిపాడు మండలంలో అధికంగా 45.6 మిల్లీ మీటర్లు, తక్కువగా వెల్దుర్తిలో 0.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. గురువారం ఉదయం 8 వరకు 44.6 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 55 మిల్లీమీటర్లు కురిసి 23 శాతం ఎక్కువగా ఉంది. జిల్లాలో యడ్లపాడు, కాకుమాను, భట్టిప్రోలు, ప్రత్తిపాడు, కొల్లూరు, తాడేపల్లి, దుర్గి, మాచవరం, గుంటూరు, కారంపూడి, నూజెండ్ల మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అధికంగా శావల్యాపురం మండలంలో 103 శాతం వర్షపాతం నమోదైంది.

డీఆర్‌వోతో డీసీవో రాధికా మాధవి భేటి

● డీసీసీబీ 51వ సెక్షన్ దర్యాప్తుపై చర్చలు

(గుంటూరు-ఆంధ్రజ్యోతి): జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్‌వో)తో జిల్లా సహకార శాఖ అధికారి (డిసివో) రాధికా మాధవి భేటీ అయ్యారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి)పై జరిగి నిర్వహించిన 51వ సెక్షన్ దర్యాప్తులో సర్‌చార్జ్ నోటీసులను కలెక్టర్ శశిధర్ జారీ చేయాల్సి ఉంది. దీనికి సంబంధించిన అంశాలపై డిసివో రాధికా మాదవి, డిసివో కార్యాలయం ఏవో నాగ శ్రీనివాస్, రమణ, తదితరులు చర్చించారు. దీంతో పాటు తెనాలి మండలంలోని ఒక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) పై కోర్టులో కేసు నడుస్తోంది. దీనికి సంబంధించిన వ్యవహారాలపై కలెక్టర్‌ను కోర్టు వివరాలు కోరింది. తెనాలి మండలంలోని సొసైటీ, డిసిసిబి 51వ సెక్షన్ దర్యాప్తు సర్‌చార్జ్ నోటీసులపై డిఆర్‌వో నాగబాబు సహకార శాఖ అధికారులతో కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం చర్చించారు.

8న డీసీసీబీ సర్వసభ్య సమావేశం

(గుంటూరు-ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డీసీసీబీ) సర్వసభ్య సమావేశాన్ని వచ్చే నెల 8వ తేదీన గుంటూరులోని బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ సహకార భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సీఈవో సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఛైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగే సమావేశంలో రుణాల పంపిణీ, రికవరీలు, కొత్త శాఖల ప్రారంభం, ఆడిట్ నివేదిక, తదితర అంశాలపై సమీక్ష ఉంటుందని అన్నారు.

గుంటూరు ఏడీ నున్నాకు డీడీగా పదోన్నతి

(గుంటూరు-ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖ గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) నున్నా వెంకటేశ్వర్లుకు డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ గురువారం ఆదేశాలు ఇచ్చారు. చుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ శాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో నున్నాను డీడీగా నియమించారు. గుంటూరు ఇన్‌చార్జ్ ఏడీగా వట్టిచెరుకూరు మండల వ్యవసాయ శాఖ అధికారి (ఎంఏవో) శ్రీనివాసరావును నియమిస్తూ జేడీ కృపాదాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

రేపటి నుంచి రాష్ట్ర స్థాయి ఇండిపెండెంట్స్ టెన్నిస్ పోటీలు

గుంటూరు (క్రీడలు): వాంటెజ్ టెన్నిస్ క్లినిక్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 15 వరకు 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చీఫ్ కోచ్ మధుకర్ తెలిపారు. బాలుర సింగిల్స్ 12 నుంచి 14 సంవత్సరాల్లోపు, బాలికల సింగిల్స్ 12 నుంచి 14 సంవత్సరాల్లోపు, పురుషుల డబుల్స్ 50 సంవత్సరాలు పైబడిన వారు అర్హులన్నారు. పాల్గొనదలచిన వారు శుక్రవారం సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య వాంటెజ్ టెన్నిస్ క్లినిక్ గుంటూరు పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ కాలేజ్ వద్ద సంప్రదించాలన్నారు. వివరాలకు 9493428938ను సంప్రదించాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు


అమరావతి

బ్రాయిలర్ బర్డ్	83.00,90.00,100.00
చికెన్ విత్ స్కిన్	160.00
చికెన్ స్కిన్‌లెస్	170.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	80.00
రిటైల్ లైవ్	94.00
విత్‌స్కిన్	132.00
స్కిన్‌లెస్	155.00



జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 35-28, తెనాలి 35-27, మాచర్ల 35-28, బాపట్ల 35-27, నరసరావుపేట 35-27 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శుక్రవారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 30, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 29, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 15, 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర(ఏసీ)- 0, 8.30 - గుంటూరు -చెన్నై - సూపర్ లగ్జరీ - 30 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.40 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ నీటిమట్టం గురువారం నాటికి 500.40 అడుగులు ఉంది. ఇది 115.94 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 501 క్యూసెక్కులు, మొత్తం ఔట్ ఫ్లో వాటర్‌గా 619 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో వాటర్‌గా 619 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 778.10 అడుగులుంది. ఇది 19.65 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 2.09 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 2.10 టిఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌ల ద్వారా 720 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3622 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3622 క్యూసెక్కుల నీరు గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 9.9అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 140 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 598 క్యూసెక్కుల నీరు, పశ్చిమ కాల్వకు 354 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 408 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 1051 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

586 బస్తాల పసుపు విక్రయాలు

దుగ్గిరాల: స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో గురువారం ఈ-నామ్‌ద్వారా 573 బస్తాల పసుపును రైతులు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 1600, గరిష్ఠ ధర రూ. 7141, మోడల్ ధర రూ. 6850 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 2509, గరిష్ఠ ధర రూ. 7175, మోడల్ ధర రూ. 7175 పలికింది.

48,251 టిక్కీల విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గురువారం 49,589 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎం దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 50,009 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 23,945 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో గురువారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 2,000, గరిష్ఠంగా రూ. 9,500, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 2,000, రూ. 11,700, తెల్లకాయలు రూ. 800, రూ. 5,200, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,000, రూ. 9,000, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,100, రూ. 8,800, ఏసీ తెల్లకాయలు రూ. 1,700, రూ. 6,500 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో గురువారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి . పచ్చికాయ లావరకం టిక్కీ రూ 500 నుంచి 550, పండుకాయ , సన్న రకం రూ.300 నుంచి 400 ధరలు పలికాయి.

హాస్టళ్ల క్లోజ్.. గురుకులాలు లేవు!

- ఎస్సీ విద్యార్థుల ఇక్కట్లు
- విద్యకు దూరమవుతున్న వైనం
- అధికారులు, సిబ్బందికి పనిలేకుండానే జీతాలు
- ఇదీ సాంఘిక సంక్షేమ శాఖ తీరు

నరసరావుపేట : ఎస్సీ విద్యార్థులకు మెరుగైన వసతి, నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకులాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో 23 వసతి గృహాలను మూసివేసింది. వీటిస్థానంలో ఆరు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. నెలలు గడుస్తున్నా రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పలేక పోయింది. ఆరు గురుకులాలకుగాను గుంటూరులో ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ మాత్రమే ఏర్పాటుచేసి సాంఘిక సంక్షేమశాఖ చేతులు దులుపుకొంది. ఆర్థిక భారాన్ని తగ్గించుకొనేందుకు ఈ శాఖ చేపట్టిన హాస్టళ్ల మూసివేతతో పేద విద్యార్థుల విద్య ప్రశ్నార్థకంగా మారింది. దీంతో పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థుల డ్రాపవుట్ల సంఖ్య పెరుగుతోంది. అందుకు ఉదాహరణ.. సత్తెనపల్లిలో ఎస్సీ వసతిగృహాన్ని ప్రభుత్వం మూసివేసిన సమయంలో సుమారు 150మంది విద్యార్థులు ఇక్కడ వసతి పొందేవారు. వీరిని నరసరావుపేట, ఫిరంగిపురం వసతిగృహాలకు తరలించాలని సాంఘిక సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో మూడు నుంచి 8వ తరగతి లోపు 40మంది విద్యార్థులు మాత్రమే మూసివేసిన హాస్టల్ నుంచి సదరు హాస్టళ్లలో చేరారు. 9, 10 విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్లి విద్యనభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇలా ఒక్క హాస్టల్లోనే 40మందిపైగా విద్యార్థులు విద్యకు దూరమైనట్టు లెక్కలు తెలియజేస్తున్నాయి.

వసతి గృహాలను మూసివేసిన ప్రభుత్వం ఆ విద్యార్థులను జిల్లాలో నిర్వహిస్తున్న 42 వసతి గృహాలకు తరలించే ప్రక్రియ చేపట్టింది. ఈ నేపథ్యంలో వసతి గృహాల్లో ఉండాల్సిన విద్యార్థుల కన్నా అత్యధికంగా వసతి పొందాల్సిరావటంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా వసతి కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. వంద మంది విద్యార్థులు ఉండాల్సినచోట 198 మంది విద్యార్థులు కూడా వసతి పొందుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. దీనిని బట్టి వసతి గృహాల్లో ఏ మేరకు విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారో అర్థమవుతుంది. ఈ విద్యాసంవత్సరం నుంచి ఆరు గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తీసుకురావాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది ఎస్సీ సబ్‌ప్లాన్ కింద నిధులు పుష్కలంగా వున్నా.. రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు విషయంలో సదరు శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తున్నది. హాస్టళ్లలో సరైన వసతి లభించక తమ ఇళ్ల నుంచి విద్యనభ్యసించాల్సిన పరిస్థితి నెలకొనటంతో కొందరు ఎస్సీ విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాలను పెంచి ఎస్సీ బాలుర, బాలికలకు వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుండటంతో తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 65 ఎస్సీ వసతి గృహాలు ఉండేవి. వీటిలో 23 వసతి గృహాలను మూసివేశారు. ప్రస్తుతం 42 వసతి గృహాలు పనిచేస్తున్నట్టు సంబంధిత శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి. కళాశాలలకు సంబంధించి 35 వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. హాస్టళ్లు మూసివేయటంతో 60నుంచి 70మంది సిబ్బంది, 30మంది వసతి గృహాల సంక్షేమ అధికారులు ఖాళీగా వుంటున్నారు. వీరందరికీ పనికల్పించకుండా ప్రభుత్వం కూర్చోబెట్టి జీతాలు చెల్లిస్తోంది. కొత్తగా గురుకులాలు ఏర్పాటుచేసి వుంటే వీరిని అక్కడ నియమించే అవకాశం వుండేది. ఒకవైపు పనిలేకుండా జీతాల చెల్లింపు, మరోవైపు వసతి గృహాలు మూసివేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ సాంఘిక సంక్షేమ శాఖ వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా విమర్శలకు దారితీసింది. వచ్చే విద్యాసంవత్సరానికి అయినా ప్రభుత్వం ప్రకటించిన విధంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేయటంతోపాటు విద్యార్థుల డిమాండ్‌కు అనుగుణంగా వసతి గృహాలను పునరుద్ధరించే ప్రయత్నం చేయాలని, తమ పిల్లలకు మంచి వసతి, నాణ్యమైన విద్యను అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

పార్టీ కార్యక్రమాలకు ఎందరో వస్తుంటారు, పోతుంటారు. కొందరు జెండాలు మోస్తారు. ఇంకొందరు నినాదాలు చేస్తారు. జెండాలు మోసిన కార్యకర్తల గురించి నాయకులకు తెలియకపోవచ్చు. ఇక అధికారంలోకి వస్తే ఆలోచించే తీరిక ఉండదు. అందుకు భిన్నంగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వ్యవహరించారు. కొద్దిగా తీరిక చేసుకుని ఏడాది క్రితం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు తిలకిస్తుండగా... ఓ ఫొటోను చూడగానే యరపతినేని చలించిపోయారు.

అనుకోని ఆతిథ్యం..!

● టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే యరపతినేని ఆహ్వానం ● ఇంటికి పిలిచిమరీ ఆతిథ్యం

● యోగక్షేమాలు అడిగారు.... నూతన వస్త్రాలు పెట్టారు ● ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం హామీ

● ఉబ్బితబ్బిబ్బు అయిన తుమ్మలచెరువు దళిత కుటుంబం



గర్భిణిగా ఉండి చంకలో పిల్లలను ఎత్తుకుని జన చైతన్య యాత్రలో టీడీపీ జెండా మోస్తున్న మాణిక్యరావు కుమార్తె

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామంలో ఏడాది క్రితం నిర్వహించిన జనచైతన్యయాత్రకు సంబంధించిన ఫొటోలను పది రోజుల క్రితం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తిలకించారు. అందులో ఓ ఫొటో చూడగానే ఆశ్చర్యపోయారు. జనచైతన్యయాత్ర కార్యక్రమంలో ఓ నిండు గర్భిణి.. చంకలో చంటి పిల్లలను ఎత్తుకుని చిరునవ్వుతో ఉండగా, చంకలోని చిన్నారి తెలుగుదేశం పార్టీ జండాను ఎగురవేస్తున్న ఫొటో అది. అంతే ఆ ఫొటోను చూడగానే యరపతినేని ఫిదా అయ్యారు. వెంటనే వీళ్లెవరని అక్కడి నాయకులను ఆరాతీశారు. తుమ్మల చెరువు గ్రామానికి చెందిన గాలి మాణిక్యరావు, రోశమ్మ వారి కుమార్తెలు ఆదిలక్ష్మి, పేరమ్మ తొలి నుంచి టీడీపీ కార్యకర్తలుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమం అంటే పిల్లల సహా ఉత్సాహంగా వచ్చి జెండాలు మోస్తారు. జన చైతన్య యాత్రలోనూ వారిదదే ఉత్సాహం. వారి వివరాలు తెలుసు కోగానే ఎమ్మెల్యే యరపతినేని ఉద్వేగానికి లోనయ్యారు. పార్టీ కోసం ఇంతగా కష్టపడే కార్యకర్తలకు సముచితస్థానం ఇవ్వాలని తలంచారు. వెంటనే వారిని పిడుగురాళ్ల బంగ్లాకు పిలిపించి రూ.20వేలు ఇచ్చి కుటుంబ సమేతంగా కొత్త బట్టలు కొనుక్కోమన్నారు.

అంతటితో మనసాగక...

రూ.20వేలు ఇచ్చి కొత్తబట్టలు కొనుక్కోమనటంతో మనసాగని ఎమ్మెల్యే యరపతినేని వారిని తగినవిధంగా గౌరవించాలని భావించారు. అనుకున్నదే తడవుగా దళిత కుటుంబాన్ని గురువారం గుంటూరులోని తన నివాసానికి భోజనానికి రావాలని ఆహ్వానించారు. ఎమ్మెల్యే స్పందనతో ఉబ్బితబ్బిబ్బు అయిన గాలి మాణిక్యరావు.. భార్య, కూతుళ్లు, అల్లుళ్లు, మనవళ్లతో కలసి గురువారం గుంటూరులోని ఎమ్మెల్యే యరపతినేని ఇంటికి వెళ్లారు. వారిని ఎమ్మెల్యే యరపతినేని, నాగమణి దంపతులు సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించారు. వారి యోగక్షేమాలు అడిగి అనంతరం చక్కటి ఆతిథ్యం ఇచ్చారు. డైనింగ్ టేబుల్‌పై పసందైన వంటకాలను ఎమ్మెల్యే సతీమణి స్వయంగా వండి వడ్డించటంతో దళిత కుటుంబం ఆనందం అవధులు దాటింది. వారితో పాటే యరపతినేని కూడా భోజనం చేశారు. అనుకోని ఆతిథ్యం లభించడంతో గాలి మాణిక్యాలరావు కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది.

ఉద్యోగ ఉపాధి అవకాశాలు

చాలారోజుల నుంచి పార్టీ కోసం కష్టపడుతున్న గాలి మాణిక్యరావు కుటుంబ స్థితిగతులను ఎమ్మెల్యే దంపతులు ఈ సందర్భంగా ఆరా తీశారు. నిరుద్యోగులుగా ఉన్న మాణిక్యరావు కుమార్తె గుదె ఆదిలక్ష్మి, అల్లుడు వెంకటేశ్వరరావుకు ఉద్యోగ అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే హామీఇచ్చారు. మరో కుమార్తె మల్లెల పేరమ్మ, అల్లుడు వాసులకు ఉపాధి అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పిల్లలతో సహా ఎమ్మెల్యే ఇంటికొచ్చిన వారందరికీ కొత్తబట్టలు పెట్టిన ఎమ్మెల్యే యరపతినేని దంపతులు ఖర్చుల కోసం రూ.50 వేల నగదు అందజేశారు.

ఎమ్మెల్యే దంపతుల ఆదరాభిమానాలకు మాణిక్యరావు కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా ఇం టికి తీసుకొచ్చి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భోజనం పెట్టించటం జీవితంలో మరువలేనిదన్నారు.

గాలి మాణిక్యరావు కుటుంబంతో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని





మాణిక్యరావు కుటుంబానికి రూ.50వేల నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే యరపతినేని దంపతులు

విద్యాసంస్థల బంద్ విజయవంతం

● విద్యార్థి సంఘ నేతల అరెస్టు, విడుదల

గుంటూరు(విద్య): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్‌తో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు గురువారం మూతపడ్డాయి. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌వో, పీడీఎస్‌యూ తదితర విద్యార్థి సంఘాలు సంయుక్తంగా బంద్‌కు పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. ఉదయం 9 గంటల నుంచి ఆయా ప్రాంతాల్లోని విద్యా సంస్థల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. కొన్ని విద్యాసంస్థలు మూసి వేయకుండా నిర్వహిస్తున్నట్లు తెలియడంతో అక్కడకు వెళ్లి ఆందోళన చేశారు. ఉదయం 8 గంటల నుంచి చుట్టగుంట, పొన్నూరు రోడ్డు, అమరావతి రోడ్డు, పెదకాకాని రోడ్డు ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాల బస్సుల్ని అడ్డుకున్నారు. గుంటూరు చుట్టగుంట వద్ద ఇంజనీరింగ్ కళాశాల బస్సుల్ని అడ్డుకుంటున్న విద్యార్థి సంఘాల నాయకుల్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేసేలా వ్యహరిస్తోందని ఆరోపించారు. విద్యా వ్యవస్థను నిరీర్యం చేసి కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థల్ని ప్రోత్సహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగవాన్ దాస్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్స్‌ను మూసి వేస్తున్నారన్నారు. ఫలితంగా అనేక మంది పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. హాస్టల్స్‌లో మెస్ బిల్లులు పెంచాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి గనిరాజు ప్రసంగిస్తూ సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు ఇచ్చే కాస్మోటిక్స్ చార్జీలు పెంచాలన్నారు. హాస్టల్‌కు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో అరకొర వసతులతో నిర్వహిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ స్కూల్స్ ఆంగ్ల మాధ్యమానికి సమాతరంగాతెలుగు మాధ్యం కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఇంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు తక్షణం చెల్లించాలని పీడీఎస్‌వో జిల్లా నాయకులు గురులింగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయులు కోటేశ్వరరావు, లాలయ్య, మణికుమార్, శ్యామ్, డేవిడ్, కిరణ్, సుమంత్, హరిష్, ఎం కుమార్, షైదా, స్టాలిన్, శ్రీను, నందకిషోర్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

సరఫరా సమస్యలను అధిగమించాలి

● ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపులపై చైతన్యం కలిగించాలి

● విద్యుత్ సీఈ రాజబాపయ్య

గుంటూరు: విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను అధికారులు అధిగమించాలని సదరన్ డిస్కం విజయవాడ జోన్ చీఫ్ ఇంజనీర్ రాజబాపయ్య తెలిపారు. గుంటూరులోని విద్యుత్ భవన్‌లో గురువారం జిల్లా స్థాయిలో రాజబాపయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఫీడర్‌ను మోడెమ్‌తో అనుసంధానం చేసే పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ వసూళ్ళలో వంద శాతం డిజిటల్ విధానాల వైపు మొగ్గుచూపాలన్నారు. వినియోగదారులు విద్యుత్ యాప్ ద్వారా, ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించే విధంగా చైతన్య పరచాలన్నారు. అన్ని విద్యుత్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎస్ఈ జయభారతరావు మాట్లాడుతూ అదనపులోడు వాడుకునే సర్వీసులను గుర్తించి నోటీసులు జారీ చేసి తగిన రుసుం వసూలు చేయాలన్నారు. వినియోగదారులకు సేవల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పాడైన, కాలిపోయిన మీటర్ల స్థానంలో శాఖాపరమైన విధానాలకు అనుగుణంగా కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఎస్‌ఏవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్, డీఈలు శ్రీనివాసబాబు, హనుమయ్య, యాదవ్, శ్రీనివాసులరెడ్డి, కేవీఎల్ఎన్ మూర్తి, శివనాగేశ్వరరావు, ఆంజనేయులు, భాస్కరబాబు, కమల కుమారి పలువురు అధికారులు ఉన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న సీఈ రాజబాపయ్య, ఎస్ఈ జయభారతరావు



2 స్టాంకు మాత్రమే

భాగహారం

ప్రస్తుతం ఉన్న విద్యా వ్యవస్థలో ప్రాథమిక పాఠశాలల్లో విద్య మిథ్యగా మారుతోంది. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తేనే.. ఉన్నత విద్యకు మార్గం సుగమమవుతుంది. అలాంటి విద్య నీరుగారుతుండడంతో చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేకపోతున్నారు. పై తరగతుల్లో నిర్వహించే పబ్లిక్ పరీక్షల్లో మార్కులు సాధించలేక ఫెయిల్ అవుతున్నారు.

పాఠ్యాంశాలనూ చదవలేకపోతున్న విద్యార్థులు
తీసివేతలు, భాగాహారాలు నిల్
పలు సంస్థల సర్వేల నివేదికలు

చిలకలూరిపేట అర్బన్ : చిలకలూరిపేట నియోజకవర్గంలో 185 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో సుమారు 18 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అయితే ప్రాథమిక పాఠశాలల్లో 50 శాతం మంది విద్యార్థులు తీసివేతలు, భాగాహారాలు చేయలేక పోతున్నారని, కింది తరగతి పాఠ్యపుస్తకాలను చదవలేకపోతున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇదే విషయాన్ని తాజాగా ప్రథమ స్వచ్ఛంద సంస్థ కూడా ధ్రువీకరించింది.

ప్రథమ సంస్థ సర్వే ఇలా..

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రథమ స్వచ్ఛంద సంస్థ ఏటా దేశవ్యాప్తంగా విద్యావిషయక సర్వే నిర్వహిస్తుంది. ఎంపిక చేసుకున్న పాఠశాలలో అన్ని కోణాల్లో, ఆరు అంశాలను పరిగణలోకి తీసుకుని సర్వే చేపడుతుంది. మొదటిది ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, బడిబయట ఉన్నవారు, ఒకటో తరగతి పుస్తకాన్ని చదవడం వచ్చినవారు, గణితంలో తీసివేతలు, రెండో తరగతిలో తెలుగు పుస్తకం చదవడం వచ్చిన వారు, భాగాహారాలు చేయగలిగిన వారి శాతాన్ని జిల్లాల వారీగా నమోదు చేశారు.

గతంలోనూ..

గతంలో పలు సర్వేల్లోనూ పాఠశాల విద్యలోని డొల్లతనం బయటపడింది. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 72 శాతం అక్షరాస్యత నమోదైంది. ఇక చిలకలూరిపేట నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి, రైతు కూలీల కుటుంబాల్లో జన్మించిన పిల్లలే అధిక శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. వీరిలో ఉపాధి లేక కొంత మంది వలసలు వెళ్తుండటం, ప్రభుత్వం ఏటా రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం వల్ల చాలా మంది విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారని సర్వేలో స్పష్టమైంది. వీటిని నివారించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంపై విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడమే ఈ పరిస్థితికి కారణంగా తెలుస్తోంది.

తీసుకోవాల్సిన చర్యలు..

ప్రాథమిక పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాల్సి ఉంటుంది. మండల విద్యాశాఖాధికారులకు పని ఒత్తిడి తగ్గించి రోజూ ప్రాథమిక పాఠశాలలపై దృష్టి పెట్టి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చి వారి విధులను తెలియచేయాలి. పాఠశాల విద్యాప్రగతిలో వారిని భాగస్వాములను చేసేలా చూడాలి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థుల సంఖ్యను బట్టి టీచర్లను నియమించాలి. టీచర్లను బోధనేతర విధుల నుంచి తొలగించి సీఆర్పీ వ్యవస్థను బలోపేతం చేయాలి. నిరంతర సమగ్ర మూల్యాంకన (సీసీఈ) విధానం విద్యాసంవత్సరం మధ్యలో కాకుండా ఆరంభానికి ముందే టీచర్లుకు శిక్షణ పూర్తి చేయాలని సూచనలు జారీ చేసింది.



పట్టణంలోని ఓ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు

శాఖాగ్రంథాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

చిలకలూరిపేట : ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన స్థానిక శాఖా గ్రంథాలయం ఉనికిని చాటేందుకు పలు వినూత్న కార్యక్రమాలను చేపట్టినట్టు గ్రంథాలయ అధికారి వల్లూరు వెంకటరమణ గురువారం తెలిపారు. దీనిలో భాగంగా పుస్తకాల హుండీ ఏర్పాటు, గ్రంథాలయాలలో హరితవనం, దత్తత వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్టు వివరించారు. పౌరులు, దాతలు, పాఠకులు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు పుస్తకాల హుండీ కార్యక్రమానికి తోడ్పాడునందించాలని కోరారు. ఈ హుండీలో విద్యార్థులకు, నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వనం-మనం కార్యక్రమంలో భాగంగా శాఖాగ్రంథాలయం ఆవరణ చుట్టూ మొక్కలు నాటేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం కోరుతున్నామన్నారు. ఇక స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సాహితీ సాంస్కృతిక సంస్థలు, దాతలు, ఎన్ఆర్ఐలు, ప్రముఖులు గ్రంథాలయాన్ని దత్తత తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కాంపిటిటివ్ బుక్స్, నెట్ తదితర సౌకర్యాలు కల్పించేందుకు దాతల సహకారం కోరుతున్నామన్నారు. ఆసక్తి కలిగిన వారు స్థానిక గ్రంథాలయాలంలో వివరాలు తెలుసుకొనవచ్చునన్నారు. వివరాలకు 83328 57907, 97012 51066 సంప్రదించాలన్నారు.

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శుక్రవారం ఉదయం గణపవరం పీహెచ్‌సీ పరిధిలోని సందెపూడి, మధ్యాహ్నం తుర్లపాడులో సేవలు అందిస్తుంది.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

చిలకలూరిపేట

మున్సిపల్ ఛైర్‌పర్సన్	9849907279
మున్సిపల్ కమిషనర్	9849907278
మున్సిపల్ డీఈ	9849906585
ప్రభుత్వ ఆసుపత్రి	08647-254433
మార్కెట్‌యార్డు ఛైర్మన్	9240412306
తహసీల్దార్	9849904025
అర్బన్ సీఐ	9440796227
మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్	9441952885
రూరల్ సీఐ	9440796268
ఆర్టీసీ డీఎం	9959225427

ఆఫీసర్స్ వాయిస్

కౌలు రైతులకు ధ్రువీకరణ పత్రాలు

ఓఎస్ సునీల్‌కుమార్, ఏవో



నాదెండ్ల : పత్తి సాగు చేస్తున్న కౌలు రైతులకు వ్యవసాయ ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి ఓఎస్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ రైతుల్లో ఐదుగురిని గ్రూపుగా ఏర్పాటు చేసి బ్యాంకు ద్వారా గ్రూపునకు ఐదు లక్షల రూపాయల చొప్పున రుణం ఇప్పిస్తామన్నారు. కౌలు రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనితో పాటు పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలన్నారు. పకృతి వైపరిత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు పరిహారం లభించాలంటే ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి అన్నారు. జింకు లోపం కారణంగా పంటల నష్టం నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా రైతులకు జింకు సరఫరా చేస్తున్నామన్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి భూసార పరీక్ష పత్రాలు తీసుకొని వచ్చి సంబంధిత రైతులు జింకును తీసుకొని వెళ్లవచ్చునన్నారు.

పుర ప్రజలకు సత్వర సేవలు అందించాలి : కమిషనర్

చిలకలూరిపేట టౌన్ : పుర ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ నామా కనకారావు ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మెప్మా, బీమామిత్రలు, గణాంకాధికారికారులతో కమిషనర్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలన్నారు. కార్యాలయానికి ప్రజలను తిప్పించుకోకుండా వెంటనే సేవలు అందించాలన్నారు. అర్హత కలిగినవారు అందరూ తప్పనిసరిగా చంద్రన్న బీమా నమోదు చేయించుకునేలా చూడాలని బీమా మిత్రలను ఆదేశించారు. బీమా చేయించుకున్న వ్యక్తి మరణిస్తే ప్రమాద బీమాను నెలరోజులలోపు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. ఇటీవల జరిగిన మరణాలు, బీమా పెండింగ్ విషయాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలు పురసేవ యాప్‌ను వినియోగించుకునే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో సహాయ గణాంకాధికారి లీలావతి, మెప్మా సిబ్బంది, బీమామిత్ర అరుణ, జాన్, స్వరూప పాల్గొన్నారు.



మెప్మా సిబ్బంది, బీమా మిత్రలతో మాట్లాడుతున్న కమిషనర్ నామా కనకారావు

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.44, వంకాయ- రూ.40, బెండకాయలు- రూ.24, పచ్చిమిర్చి- రూ.40, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.18, దొండకాయలు - రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.30, పెద్దచిక్కుళ్లు -రూ.40, దోసకాయలు -రూ.24, పొట్లకాయ- 1రూ. 10, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.8, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.60, క్యాబేజి- రూ.20, క్యాలీఫ్లవర్- రూ.32, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.36, ఉల్లిపాయలు - రూ.28

ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ పోరాటం

చిలకలూరిపేట అర్బన్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తోందని యూనియన్ జిల్లా నాయకులు కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని యూనియన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.కోటయ్య, డి .పాపయ్య, కె.తిరుపతిస్వామి, షేక్ షంషుద్దీన్, ఎం.సత్యనారాయణ, సుధాకర హరిప్రసాద్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరించిన నాయకులు

క్రైస్తవ పాటల పోటీలకు దరఖాస్తులు

చిలకలూరిపేట : చిలకలూరిపేట క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వ ర్యంలో ఈ నెల 31న ఉదయం 9 గంటలకు స్థానిక పురుషోత్తమపట్నం బైపాస్ రోడ్డులోని దివ్యశాంతి నిలయంలో క్రైస్తవ పాటల పోటీలు నిర్వహిస్తున్నట్టు కౌన్సిల్ ఛైర్మన్, సెక్రటరీలు డాక్టర్ డీసీహెచ్ కాటయ్య, వై రామారావులు గురువారం తెలిపారు. ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ రూ.3వేలు, తృతీయ రూ.2వేలు, 4 ప్రోత్సాహక బహుమతులు, జ్ఞాపికలు, యోగ్యతా పత్రాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఎటువంటి ప్రవేశ రుసుం లేదన్నారు. 18 ఏళ్లు పైబడినవారు, స్క్రూటినీలో ఎంపికైనవారు పోటీలకు అర్హులన్నారు. సినిమా ట్యూన్సు పాడకూడదన్నారు. పల్లవి, రెండు చరణములు మాత్రమే పాడాలని, ఆధార్‌కార్డు లేదా రేషన్‌కార్డు నకలును స్క్రూటినీ జడ్జికి ఇవ్వవలెనన్నారు. క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడా పోటీల్లో పాల్గొనవచ్చునన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు ఈ నెల 25 శుక్రవారం సాయంత్రం 7 గంటలలోపు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

సినిమా గైడ్

కృష్ణమహల్	శమంతకమణి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	లై
మంగాడీలక్స్	జయ జానకి నాయక
శ్రీనివాసా	ఘాజీ
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	జయ జానకి నాయక
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	నక్షత్రం

ఆంధ్రజ్యోతి
17
చిలకలూరిపేట
గుంటూరు । శుక్రవారం 11 ఆగస్టు 2017
చిలకలూరిపేట । యడ్లపాడు । నాదెండ్ల

రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు షోకాజు నోటీసులు

నాదెండ్ల : నాదెండ్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు సీడీపీవో సులోచన షోకాజ్ నోటీసులను జారీ చేశారు. నాదెండ్ల మండలంలోని సాతులూరులో గల ఓసీ మూడో కేంద్రంలో లబ్ధిదారులకు కోడిగుడ్లను సక్రమంగా సరఫరా చేయడం లేదని ఆరోపణలు రావడంతో విచారణ జరిపి నోటీసులు ఇచ్చారు. చిలకలూరిపేట మండలం కుక్కపల్లివారిపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి హాజరు లేని విషయంపై ఫిర్యాదు రావడంతో ఆ కేంద్రానికి చెందిన కార్యకర్తకు కూడా షోకాజ్ నోటీసు ఇచ్చినట్టు సీడీపీవో తెలిపారు.

ప్రశాంతంగా విద్యా సంస్థల బంద్



ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ సభ్యులు

చిలకలూరిపేట అర్బన్ : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డీఎస్‌వో, పీడీఎస్‌యూల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌కు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం స్వచ్ఛందంగా మద్దతు తెలిపి సెలవు ప్రకటించారు. కాగా పలు తెరచి ఉంచిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను సభ్యులు మూసివేయించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి సుభాని మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టాలని, జీవో నెంబరు 14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలలో మాతృభాషలో విద్యా బోధన కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ వసతి గృహాల మూసివేత నునిలుపుదల చేసి, ఉపకార వేతనాలను పెంచాలని కోరారు. బంద్‌తో ప్రభుత్వంలో కదలిక రాకపోతే పెద్ద సంఖ్యలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

డయల్ యువర్ చైర్‌పర్సన్‌కు 18 ఫిర్యాదులు



డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ చెంచుకుమారి, కమిషనర్ కనకారావు తదితరులు

చిలకలూరిపేట టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ చైర్‌పర్సన్‌కు పట్టణంలోని పలు వార్డుల ప్రజల నుంచి 18 ఫిర్యాదులు అందాయి. విశ్వనాథ్ థియేటర్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్ వేయాలని, తూర్పు దళితవాడలో పైపులైన్ల కోసం రోడ్లు తవ్వి వదలి వేయడం వల్ల బురదమయమై ఇబ్బందిగా ఉందని రవి, తాటికాయలవారి వీధిలో వీధిదీపాలు వెలగడం లేదని, తీగలు కిందకు వేలాడుతున్నాయని హనుమంతరావులు ఫిర్యాదు చేశారు. 32వ వార్డులో కందిమళ్ల కంపెనీ 2వ గేటు ఎదురువీధిలో కుళాయిల్లో మురుగునీరు వస్తోందని, సుధారాణి, సీఆర్ కాలనీలో పందుల సమస్యపై నవీన్‌కుమార్, చంద్రమౌళి పార్కు చర్చి రోడ్డు మధ్యలో ఉన్న మురుగుకాల్వ పూడుకుపోయిందని రాము, రహమత్‌నగర్ మసీదు పక్క బజారులో కాల్వలు కట్టాలని, చిన్నతోటవారి వీధిలో రోడ్డు వేయాలని కోటేశ్వరరావు, 6వ వార్డులో పైపులైను నుంచి నీళ్లు తక్కువగా వస్తున్నాయని జాన్‌పీరా, అడ్డరోడ్డు నుంచి కళామందిర్ వరకు వెళ్ల రోడ్డును శుభ్రపరచాలని రసూల్, కళామందిర్ సెంటర్ వద్ద ఆక్రమణలు తొలగించాలని, బంగారపు కొట్ల బజారు రాములు వారి గుడి పక్క బజారులో వీధులు, కాల్వలు శుభ్రం చేయడంలేదని; శివ, రాజేష్, మద్దినగర్ 5వలైనులో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని అమీర్, శారదా హైస్కూలు రోడ్డులో కట్టిన ఫ్లెక్సీల కారణంగా ఇబ్బందిగా ఉందని షేక్ రజాక్‌లు ఫిర్యాదు చేశారు. నెహ్రూనగర్ సహా పలు వీధుల్లో వీధి దీపాలు వెలగట్లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని చైర్‌పర్సన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, మేనేజర్ అమర్‌నాథ్, ఆర్వో ఫణికుమార్, టీపీబీవో సుజాత, ఏఈ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, రమణారావు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతాలోపం

● చైర్‌పర్సన్, కమిషనర్‌లకు స్థానికుల ఫిర్యాదు



కమిషనర్ నామా కనకారావుకు ఫిర్యాదు అందిస్తున్న వైసీపీ కౌన్సిలర్లు

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని ఎస్ఎంఎస్ షాదీఖానా పక్కన బజారులో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత లోపించిందని వైసీపీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, కమిషనర్ నామా కనకారావులకు గురువారం ఫిర్యాదు చేశారు. 180 మీటర్ల మేర సుమారు 15 నుంచి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రహదారి నెలరోజుల వ్యవధిలోనే చాలా చోట్ల పగుళ్లిచ్చిందని పనుల సమయంలో సరైన పర్యవేక్షణ లేని కారణంగానే రహదారికి ఈ దుస్థితి ఏర్పడిందని, ఈ విషయంపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులకు కూడా ఈ ఫిర్యాదును అందించనున్నట్టు పేర్కొన్నారు. వైసీపీ కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ రవూఫ్, నాగుల్‌మీరా, కాలేషావలి, నాయకులు నాంపల్లి రాము, బి.చిన్న తదితరులు ఫిర్యాదు అందించిన వారిలో ఉన్నారు.

రోడ్డు ప్రమాదాలపై డెమో



ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వారు ప్రమాదంలో మరణించిన విధంగా డెమో

చిలకలూరిపేట : రహదారి ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించి వారిని మేలుకొలపాలనే లక్ష్యంతో జిల్లా రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు సూచనల మేరకు రూరల్ పోలీసులు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రహదారిపై మండల పరిధిలోని లక్ష్మీ పెట్రోలు బంకు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్న చిన్న తప్పిదాలు, నిబంధనల అతిక్రమణల వల్ల ఎలాంటి ఘోర ప్రమాదాలు జరుగుతాయో కళ్లకు కట్టినట్లు పోలీసులు ప్రదర్శించారు. ద్విచక్రవాహనంపై వెళుతున్న జంట ప్రమాదం కారణంగా మృత్యువాత పడటం, ఘటనాస్థలంలో రక్తం ధారలు గడ్డ కట్టడం, ఎటువంటి దారుణ స్థితిలో వారు ప్రాణాలు కోల్పోయారో తెలియజేసేలా ఈ ప్రదర్శన నిర్వహించారు. వీటిని చూసినవారు నిజంగా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారేమోనని ఒక్కక్షణం ఆందోళనకు గురయ్యారు. ఆ తర్వాత ఆలోచనలో పడి వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని నిర్ణయానికి వచ్చారు. అనంతరం రూరల్ సీఐ శోభన్‌బాబు, ఎస్ఐ ఉదయ్‌బాబులు వాహనదారులను పిలిచి అవగాహన కలిగించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడటం, నిబంధనలు పాటించకపోవడం, మితిమీరిన వేగం, మద్యం మత్తులో వాహనం నడపడం వంటి కారణాలతో నిత్యం ఎందరో రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారని వారికి వివరించారు.

కనపర్రులో ధ్వజస్తంభాల గ్రామోత్సవం

కనపర్రు(నాదెండ్ల) : మండలంలోని కనపర్రు గ్రామంలో ధ్వజస్తంభాలను గురువారం వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో నిర్మిస్తున్న కోదండ రామాలయం, శ్రీరాజరాజేశ్వరి ఆలయ ప్రాంగణాల్లో ప్రతిష్ఠించేందుకు రెండు ధ్వజస్తంభాలను గ్రామానికి తీసుకువచ్చారు. సుమారు రూ.5 లక్షల వ్యయంతో నూజివీడుకు చెందిన త్రిమూర్తులుతో తయారు చేయించారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభాలను గ్రామంలో ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పంచాయతీలలో ఆడిట్ ప్రారంభం

నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో గల పంచాయతీలలో ఆడిట్‌ను పంచాయతీరాజ్‌శాఖ వారు ప్రారంభించారు. తూబాడులో ఈ ఆడిట్‌ను పంచాయతీరాజ్ ఆడిటర్ కేబీ రాజీవ్ గురువారం ప్రారంభించారు. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆయా పంచాయతీలలో జరిగిన వ్యయంతోపాటు ఇతర వ్యవహారాలపై అన్ని పంచాయతీలలో ఆడిట్ నిర్వహిస్తారు.

లాంగ్‌మార్చ్ జాతాపై దాడికి నిరసనగా దిష్టిబొమ్మ దహనం

చిలకలూరిపేట అర్బన్ : మధ్యప్రదేశ్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ లాంగ్ మార్చ్ జాతాపై ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ అల్లరిమూకలు చేసిన దాడిని ఖండిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నరసరావుపేట రోడ్డులో గురువారం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకులు సుభాని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలను బీజేపీ ప్రభుత్వం పెంచి పోషిస్తోందని మండి పడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒకవైపు దాడులను ఖండిస్తున్నామని చెప్పి దొడ్డిదారిన వీటిని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ లాంటి మత సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నాగభైరు రామసుబ్బాయమ్మ, ఏఐవైఎఫ్ సభ్యులు రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో సమీక్ష

యడ్లపాడు : మండలంలోని లింగారావుపాలెంలో శుక్రవారం భారతీయ స్టేట్ బ్యాంక్ యడ్లపాడు శాఖ ఆధ్వర్యంలో రైతు సమీక్ష నిర్వహిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ సుమన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో ఉన్న బకాయిల వసూలు విషయాలతోపాటు రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ సమీక్షని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. యడ్లపాడు శాఖకు 2009 నుంచి బకాయిలు ఉన్నాయని, ఆయా రుణఖాతాలన్నీ ఎన్‌పీఏలుగా మారాయన్నారు. కాలాతీతమైన బకాయిలు సత్వరమే చెల్లించి బ్యాంకు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ ఖరీఫ్‌సీజన్‌లో రైతులకు రూ.60లక్షలు రుణాలుగా అందజేశామని, మరో రూ.70లక్షల రుణాలను రెన్యూవల్ చేశామన్నారు. బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాలలోని 50 స్వయం సహాయక సంఘాలకు రూ.1.50కోట్లను రుణాలుగా ఇచ్చామన్నారు. రబీ సీజన్‌లో కూడా కొత్త రుణాలను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబరు నుంచి కౌలురైతులకు కూడా రుణాలు ఇస్తామని, అయితే వారు భూయజమాని నుంచి ఆ సర్వే నెంబరుపై ఎలాంటి రుణం పొందలేదంటూ హామీపత్రాన్ని తీసుకురావలసి ఉందన్నారు. హామీపత్రంతోపాటు రుణ అర్హత కార్డు, వ్యవసాయ అధికారుల నుంచి సాగు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు.

బెల్టుషాపుల నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

యడ్లపాడు : అన్ని గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ స్టీఫెన్‌కరుణాకర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల బెల్టుషాపుల నిర్మూలనా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన బెల్టుషాపుల నిర్మూలనా కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలన్నారు. ఎక్సైజ్ సీఐ లత మాట్లాడుతూ మండలంలో చాలావరకు బెల్టుషాపులను అరికట్టగలిగామన్నారు. ఇంకా ఎవరైనా నిర్వహిస్తుంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. మండలంలోని గ్రామాలను మూడు రూట్‌లుగా విభజించి ప్రతి రూట్‌కు ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించామన్నారు. మద్యం షాపుల యజమానులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఒక వ్యక్తికి 6 మద్యం బాటిళ్లకు మించి విక్రయించరాదని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ పరీఫ్, ఎంపీడీవో సీహెచ్ సువర్ణ, ఏఎస్ఐ, ఆర్ఐ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

చిలకలూరిపేట అర్బన్ : గ్రామాల్లో ఎవరైనా మద్యం బెల్టుషాపులను నిర్వహిస్తే తమకు సమాచారం అందించాలని తహసీల్దార్ చిన వెంకయ్య కోరారు. గురువారం చిలకలూరిపేట రెవెన్యూ కార్యాలయంలో మండల లెవల్ కమిటీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం బెల్టుషాపులు లేకుండా చర్యలు చేపట్టినందుకు ఎక్సైజ్ అధికారులను అభినందించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో అనధికార మద్యం విక్రయించడం నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కమిటీ అధికారుల వెలుగు ప్రాజెక్టు పరిధిలో ఉన్న మహిళా సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వసంతలక్ష్మీ, ఎక్సైజ్ సీఐ లత, ఎస్ఐ పరీఫ్, ఎన్నికల డీటీ, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

చిలకలూరిపేట టౌన్ : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని రోటరీక్లబ్ 3150 జిల్లా గవర్నర్ జె.అబ్రహం అన్నారు. చిలకలూరిపేట రోటరీక్లబ్, చిలకలూరిపేట విద్యాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్వీఎస్‌సీవీఎస్ పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడు ఘంటా జగన్నాధరావు, రోటరీక్లబ్ అధ్యక్షుడు తోటకూర వెంకటనారాయణ, కార్యదర్శి గళ్లా సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు ఉప్పల పాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు


ఎమ్మెల్యే కొమ్మాలపాటికి సమస్యల గురించి వివరిస్తున్న గరికపాడు గ్రామస్థులు

క్రోసూరు : మండలంలోని గరికపాడు గ్రామంలో అంతర్గత రహదారులన్నింటిని సిమెంట్ రోడ్లుగా నిర్మించేందుకు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గ్రామస్థులకు హామీ ఇచ్చారు. గురువారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో గరికపాడు గ్రామస్థులు ఆయనను కలిసి సమస్యల గురించి విన్నవించారు. దీనికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేయవలసిందిగా వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. గ్రామంలో సుమారు 100 మీటర్ల అంతర్గత రహదారులు ఉంటాయని గ్రామస్థులు చెప్పారు. గ్రామంలోని వారంద రూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే సూచించా రు. ఈ నెల 16వ తేదీన గ్రామంలో జరిగే బ్రహ్మంగారి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనాలని గ్రామస్థులు ఎమ్మెల్యేని ఆహ్వానించారు. గ్రామ తెలుగుదేశం నాయకులు అంజనేయులుతో పాటు పలువురు గ్రామపెద్దలు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం


75తాళ్ళూరు పీహెచ్‌సీకి దాతృత్వంతో ఇచ్చిన ఇన్వర్టర్, కుర్చీలు, మోటార్

పెదకూరపాడు : ప్రస్తుత సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నప్పటికి మంచి పనికి చేయూత నివ్వాలనే ఆలోచన కొంతమందికి మాత్రమే ఉంటుంది. ఆ కొద్ది మందిలో స్వర్గీయ గుత్తికొండ తిరుపతిరెడ్డి కుటుంబం ఒకటి. 75 తాళ్ళూరు గ్రామానికి 37 సంవత్సరాలపాటు ఏకగ్రీవ సర్పంచిగా చేసిన తిరుపతిరెడ్డి గ్రామంలోని ప్రధాన సెంటర్లో ఉన్న మూడెకరాల భూమిని అప్పటి సమితి కార్యాలయానికి భూదానం చేశారు. కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లక్షలాది రూపాయల వ్యయంతో నూతనంగా నియమించారు. ఈ ఆస్పత్రికి అవసరమైన 30 వేల రూపాయల విలువచేసే 2 కేవీఏ ఇన్వర్టర్‌ను స్థలదాత గుత్తికొండ తిరుపతిరెడ్డి సతీమణి పద్మావతి అందించారు. ఆస్పత్రి సిబ్బందికి అవసరమైన ఆఫీస్ టేబుల్‌పాటు 30 కుర్చీలను, ఆఫీసు టేబుల్‌తో పాటు 32 వేల రూపాయలతో కొనుగోలు చేసి గ్రామానికి చెందిన సుధాకర్ ఇన్‌ఫ్రాటెక్ నిర్వాహకులు అల్లం సుధాకర్‌రెడ్డి ఆస్పత్రికి అందించారు. వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌కు చెందిన కొల్లి చంద్రశేఖరరెడ్డి మోటార్ పంపు సెట్‌తో పాటు అవసరమైన వస్తువులను రూ.20 వేలతో కొనుగోలు చేసి ఆస్పత్రికి దానంగా ఇచ్చారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్లి వెంకటరెడ్డి ఆస్పత్రి అభివృద్ధికి దాతల సహకారంతో పలువిధాలుగా చేయూత అందిస్తున్నారు. 75 తాళ్ళూరు ఎంపీటీసీ గుత్తి కొండ శ్రీనివాసరెడ్డి ఆస్పత్రి ప్రాంగణంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా తోడ్పాటును అందిస్తున్నారు. ఆస్పత్రికి అవసరమైన వాటికి తాము ముందుంటామని వారు అన్నారు.

అర్హులందరికీ గృహాల మంజూరు


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ ముంతాజ్

పెదకూరపాడు : అర్హత కలిగిన వారికి ప్రభుత్వం గృహాలను మంజూరు చేస్తుందని ఎంపీటీసీ షేక్ ముంతాజ్ అన్నారు. పెదకూరపాడులోని పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే సాధికార సర్వే ద్వారా గృహాలు లేనివారి జాబితా సిద్ధంగా ఉందన్నారు. గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పెదకూరపాడులో ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన ద్వారా 32 గృహాలు మంజూరయ్యాయని, ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం 2 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. గృహాలు మంజూరైనవారు నిర్మాణ పనులను ప్రారంభించుకోవాలన్నారు. సాధికార సర్వే ద్వారా 1200 గృహాలను గుర్తించారని, ఈ గృహాల్లో అర్హుల జాబితాను గుర్తించి మంజూరు కోసం ప్రతిపాదనలు పంపుతామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత లబ్ధిదారుల వివరాలను సేకరించి గృహాలను మంజూరు చేస్తున్నారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు గోగులపాటి కోటేశ్వరరావు, నందిగామ రమేష్, మోదుగుల చంద్రశేఖర్, బాలరాజు, షేక్ సుభాని తదితరులు ఉన్నారు.

పీఎంఏవై లబ్ధిదారుల గుర్తింపు

క్రోసూరు : మండలంలో ఇళ్లు, ఇళ్లస్థలాలు లేనివారందరిని పీఎంఏవై లబ్ధిదారులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు బుధవారం గ్రామసభ నిర్వహిస్తామని ప్రకటించి అకస్మాత్తుగా శనివారానికి వాయిదా వేయటం శోచనీయమన్నారు. అధికారులు 881 మందితో పక్కా ఇళ్లు నిర్మించుకోవటానికి అర్హులను గుర్తించినట్లు ప్రకటించారని, రాబోయే ఐదేళ్లలో అందరికి పక్కా గృహాలు నిర్మిస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానంలో భాగంగానే ఈ ప్రకటన చేశారని వారు చెప్పారు. లబ్ధిదారుల్లో ఎవరెవరికి ఇళ్ళు ఉన్నాయో, స్థలాలు ఉన్నాయో వెంటనే ప్రకటించాలన్నారు. కొందరు అధికారులు ఇల్లు కట్టుకొనే ఆసక్తి ఉన్నవారి కోసం మాత్రమే గ్రామసభలు నిర్వహిస్తామని తెలపటం దారుణమన్నారు. పేదలకు స్థలాలు ఇవ్వకుండా ఇళ్ళు ఎలా నిర్మిస్తారని, ఒకవేళ అపార్ట్‌మెంట్లు నిర్మిస్తారేమో చెప్పాలని ఆయన కోరారు. అధికారులు నిర్వహించిన స్మార్ట్ సర్వేలో అనేక అవకతవకలు జరిగాయని, కొన్ని కుటుంబాలను అసలు సర్వే చేయలేదని ఆయన ఆరోపించారు. అధికారులు ప్రకటించిన విధంగా ఈ నెల 12వ తేదీన ఖచ్చితంగా గ్రామసభ జరపాలని ఆయన కోరారు.

సీఎం రిలీఫ్‌ఫండ్.. పేదలకు వరం..


చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం పెదకూరపాడు మండలంలోని పాటిబండ్లకు చెందిన అమర్లపూడి సాగర్‌మేరీకి లక్షా 2 వేల 400 రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొమ్మాలపాటి మాట్లాడుతూ పేదరికం అనేది శాపం కాదని, పాపం అంతకన్నా కాదని ఆర్థిక అవకాశాలు అందుబాటులో లేకపోవటమే పేదరికానికి ప్రధాన కారణమన్నారు. సామాన్య పేద కుటుంబాల వారికి చేయూతనిచ్చేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్‌ను పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యానికి పెద్దపీట వేశారని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్ల రూపాయలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ ఉన్నారు.

గుండెపోటుతో పాస్టర్ మృతి

పెదకూరపాడు : సువార్త సేవలో బోధనలు చేసే ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ పాస్టర్ నందిగామ ఏసుదాసు గురువారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. మండలంలోని బలుసుపాడుకు చెందిన ఏసుదాసు దశాబ్దాల కాలం నుంచి క్రైస్తవ మత బోధకుడిగా పెదకూరపాడు మండలంలోని పలు గ్రామాలతో పాటు గుంటూరు, వరంగల్, నిజామాబాద్ తదితర జిల్లాలలో క్రైస్తవ సువార్తను నిర్వహించేవారు. ఆయన మృతదేహాన్ని పలువురు క్రైస్తవ బోధకులు సందర్శించి నివాళులు అర్పించారు. బలుసుపాడు గ్రామ సర్పంచి బచ్చు హనుమంతరావు కూడా నివాళులు అర్పించారు. ఏసుదాసు ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ ద్వారా కొంతకాలంగా 20 మంది పేదలకు అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఏసుదాసు మృతి పలువురు క్రైస్తవ ప్రజలకు కలవరపరిచింది.

టీడీపీ నాయకులకు శిక్షణ తరగతులు


తెలుగుదేశంపార్టీ రాష్ట్రస్థాయి శిక్షణకు వెళ్లిన అచ్చంపేట మండల నాయకులు


అచ్చంపేట : మండలంలోని పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశంపార్టీ గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు శిక్షణా తరగతులకు వెళ్లారు. మూడు రోజులపాటు కందుకూరు నియోజకవర్గంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అచ్చం పేట మండలం నుంచి తెలుగుదేశంపార్టీ కోనూరు గ్రామ అధ్యక్షుడు వాసిరెడ్డి రవిచంద్, అచ్చంపేట అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, తాళ్ళచెరువు అధ్యక్షుడు యారం శౌరిరెడ్డి, కేవీ పాలెం గ్రామపార్టీ అధ్యక్షుడు బోడెల లీలాశివరామిరెడ్డి, మాదిపాడు అధ్యక్షుడు ఎస్కే జాన్‌సైదా, కొలగాని హనుమంతరావు, ఓర్వ కల్లు అధ్యక్షుడు పూల వీరయ్య, తోట రోశయ్య, పెదనాగరాజు ఉన్నారు.

యాచకుడి మృతి

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలో కొంతకాలంగా యాచక వృత్తిచేస్తున్న వ్యక్తి మృతదేహాన్ని అచ్చంపేటలోని తాళ్ళచెరువు అడ్డరోడ్డు వద్ద కనుగొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు పంచాయతీ ఆధ్వర్యంలో శవ పంచనామా నిర్వహించి దహన సంస్కారాలు చేశారు. ఈ సంఘటనపై ఏఎస్ఐ నాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తామన్నారు. పంచాయతీ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నా వన్నె తేవాలి

క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి


క్రోసూరు హైస్కూల్లో బదిలీపై వెళుతున్న వారిని సత్కరిస్తున్న ఎంపీపీ వల్లాల సుభాషిణి

క్రోసూరు : ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసినా వారు ఉపాధ్యాయులేనని ఆయా ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేసి తమ ఉద్యోగానికి వన్నె తేవాలని క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి ఆకాంక్షించారు. క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నుంచి బదిలీపై వెళుతున్న నలుగురు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె సత్కరించారు. ఎనిమిదేళ్లుగా ఇక్కడ ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దటంతో పాటు 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేశారని ఆమె అభినందించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్రావుల గంగారావు మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులందరూ విద్యాభివృద్ధితో పాటు విద్యార్థుల, తల్లితండ్రుల అభిమానాన్ని చూరగొనటం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతోను, జ్ఞాపికలతో ను, పూలదండలతోను సత్కరించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ హసన్‌తో పాటు టీడీపీ నాయకులు శ్రీనివాసరావు ఉన్నారు.

రహదారులు ఇలా.. నడిచేదెలా..?



అధ్వానంగా ఉన్న అంబడిపూడి నుంచి కోనూరు వెళ్లే రోడ్డు

అచ్చంపేట : మండలంలోని అంబడిపూడి గ్రామం నుంచి కోనూరు వెళ్ళే రోడ్డు అధ్వాన స్థితికి చేరుకుంది. ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. రోడ్డుపక్కన ముళ్లపొదలు పెరగడంతో స్థానికులకు ఈ రోడ్డుపై నడవటం సమస్యగా మారింది. వర్షం వచ్చిందంటే అడుగు లోతుకుపైగా ఉన్న గుంతలలో నీరు నిలుస్తున్నాయి. పొలాలకు వెళ్లే రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. రోడ్డే గుంత లమయంగా ఉండటంతో పాటు రోడ్డు పక్కన ముళ్ల పొదలు మొలిచి నడిచేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. రెండేళ్లకు పైగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొలాలకు వెళ్లాలన్నా అరకలు, ట్రాక్టర్లు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అమృతహస్తం పథకానికి వంటపాత్రలు ఉపకరిస్తాయి

ఎంపీపీ శివమ్మ



పొడపాడులో అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శివమ్మ, ఎంపీడీవో గీతారాణి

పెదకూరపాడు : అమృతహస్తం పథకానికి వంటపాత్రలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ అన్నారు. మండలంలోని పొడపాడులో గురువారం రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు గ్రామ పంచాయతీ ద్వారా 5 వేల రూపాయలు విలువచేసే వంట పాత్రలను వేరువేరుగా రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శివమ్మ మాట్లాడుతూ అన్న అమృతహస్తం పథకం ద్వారా బాలింతలకు, గర్భిణులకు సకాలంలో భోజనాన్ని వండి పెట్టాలన్నారు. ఎంపీ డీవో కావూరి గీతారాణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అమలు చేస్తున్న అన్న అమృత హస్తంతో పాటు పలు పథకాలను కూడా విజయవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్



పెదకూరపాడులో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

పెదకూరపాడు : స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులందరికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను ఆరోగ్య సిబ్బంది వేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తప్పనిసరిగా సహకరించి పిల్లలందరికి వ్యాక్సిన్ వేయించాలని 75 తాళ్ళూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మేడికొండ అంబేద్కర్ తెలిపారు. పెదకూరపాడుతో పాటు లింగంగుంట్ల, బలుసుపాడు, పరస, కాశిపాడు, 75 తాళ్ళూరు, జలాలపురం, పాటిబండ్ల తదితర గ్రామాల్లో ఈ వ్యాక్సిన్‌ను వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీహెచ్‌ఇఓ సారెకుక్క విజయకుమార్, సూపర్‌వైజర్లు సయ్యద్ బేగం, బేబిలత, దిలీప్, ఆరోగ్య కార్యకర్తలు కోటేశ్వరి, గ్రేసమ్మ, రమాదేవి, రాణి, అన్నపూర్ణ, లూర్థురాణి, కళ్యాణి, శివపార్వతి, కోటమ్మ, సుజాత, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరుకుపాలెంలో టీడీపీ నేత మృతి



చెరుకుంపాలెంలో మల్లెల సీతారామయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న తెలుగుదేశంపార్టీ నాయకులు (ఇన్‌సెట్‌లో మల్లెల సీతారామయ్య, పాతఫోటో)

అచ్చంపేట : మండలంలోని చెరుకుంపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మల్లెల సీతారామయ్య (52) బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. సీతారామయ్యకు అచ్చంపేటలో గుండెపోటు రావటంతో స్థానిక ప్రైవేటు నర్సింగ్‌హోంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య సీతమ్మ, ఒక కుమార్తె ఉన్నారు. మండల తెలుగుదేశంపార్టీ నాయకులు సీతారామయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు, కృష్ణంనేని చిన్నా, జడ్పీటిసి సభ్యులు నల్లమేకల వెంకటేశ్వర్లు, రుద్రపోగు సోమయ్య, బిక్కి సీతయ్య, పొన్నెకంటి శివయ్య, పోట్ల శ్రీను, సందెపోగు శ్యామ్యేల్, పూల కోటేశ్వరరావు, స్థానిక టీడీపీ నాయకులు ఉన్నారు.

సిమెంట్ రోడ్ల పరిశీలన



సిమెంట్ రోడ్లను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ డీఈ వీరయ్య చౌదరి, ఎంపీడీవో గీతారాణి

పెదకూరపాడు : మండలంలోని లింగంగుంట్ల, పొడపాడు గ్రామాల్లో నూతనంగా వేసిన సిమెంట్ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ డిఈ వీరయ్యచౌదరి గురువారం పరిశీలించారు. లింగంగుంట్లలో 28 లక్షల 70 వేల రూపాయలతో 690 మీటర్లు, పొడపాడులో 35 లక్షల రూపాయలతో 1050 సిమెంట్ రోడ్లను నూతనంగా వేశారు. ఆయా సిమెంట్ రోడ్లను పరిశీలించి సిమెంట్ రోడ్లను ముక్కలుగా తీసి ల్యాబ్‌కు పంపిస్తామని క్వాలిటీ కంట్రోల్ అధికారులు తెలిపారు. వారి వెంట ఎంపీడీవో కావూరి గీతారాణి, జేఈ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ ఏఈ మందా కిషోర్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

ప్రమోషన్‌పై బదిలీ అయిన ప్రవీణకు ఘనసన్మానం



అచ్చంపేటలోని సాయిబాబా కల్యాణ మండపంలో బదిలీ అయిన ప్రవీణలను సన్మానిస్తున్న ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ సభ్యులు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని సాయిబాబా కల్యాణ మండపంలో ఏవో ప్రవీణను అచ్చంపేట మండల ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువారం కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు సూరె పున్నారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీబీపీ ప్రవీణ సేవలను పలువురు నాయకులు, అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. అచ్చంపేట మండల ఏవోగా పనిచేసిన ప్రవీణ ప్రమోషన్‌పై ఏడిఏగా రావటంతో అచ్చంపేట నుంచి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణను ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అసోసియేషన్ సభ్యులు, పలువురు రైతులు ఆమెను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు, క్రోసూరు ఏడీఏ అమలకుమారి, రైతు పర్ఫార్మెన్స్ అవార్డు గ్రహీత పసుపులేటి పాపిరెడ్డి, సూరె వెంకట కోటిలింగం, ఏరువ బాలశౌరిరెడ్డి, కిలారి రామారావుతో పాటు అనేక మంది సభ్యులు ఉన్నారు.

పునరావాస కేంద్రంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

బెల్లంకొండ: మండలంలోని మాచాయపాలెం పునరావాస కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆయుర్వేద వైద్యులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలకుండా విద్యార్థులకు ముందు జాగ్రత్త చర్యగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
బాపట్ల
గుంటూరు ● శుక్రవారం 11, ఆగస్టు 2017
బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం

మద్యం షాపుపై కేసు నమోదు



కేసు నమోదు చేసిన రైలుపేటలోని రిలాక్స్ మద్యం షాపు

బాపట్ల రూరల్ : ప్రభుత్వం వెలువరించిన నిబంధనలను అతిక్రమించి నిర్వహిస్తున్న మద్యం షాపుపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు కేసునమోదుచేశారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నయనతార కథనం ప్రకారం పట్టణంలోని రైలుపేటలో ఉన్న రిలాక్స్ వైన్స్‌లో ఉదయం 8 గంటలకు మద్యాన్ని అమ్ముతున్నారు. మద్యం అమ్ముతున్న నాగరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ మద్యంషాపులు ప్రారంభమైన మొదటి రోజు నుండే ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని లైసెన్సీ పొందిన వారికి, షాపులు నిర్వహించే వారికి సూచించామన్నారు. నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు.

జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు : కొల్లా

బాపట్ల టౌన్ : క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఏపీలోని మోసగాళ్ళు, దోపిడీదారులు, ప్రజావంచకులను వెళ్లగొట్టేందుకు క్విట్ ఏపీ అనే ఉద్యమం చేపట్టాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ అనటం సిగ్గుచేటు అని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తన తండ్రి వైఎస్ అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేల కోట్లు ప్రజాధనాన్ని దోపిడీ చేసి ప్రజావంచనకు పాల్పడిన జగన్ 16 నెలలు జైలులో ఉండి 11 అక్రమాస్తు కేసులలో ఏ1 నిందితుడిగా ఉన్న జగన్ అవినీతి గురించి మాట్లాడటం హస్యాస్పదమని అన్నారు. నేరచరిత్ర ఉన్న జగన్ అవినీతిపరులకు వ్యతిరేకంగా క్విట్ ఏపీ ఉద్యమం నిర్వహించాలనటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని కొల్లా పేర్కొన్నారు.

అబాకస్ పోటీల్లో బాపట్ల విద్యార్థి ప్రతిభ



బాపట్ల టౌన్ : గుంటూరులో జరిగిన అబాకస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బాపట్లకు చెందిన జొన్నకూటి మధువంశీకృష్ణ అవార్డు సాధించాడని యుసిమాస్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంజీ రోడ్డులోని యుసిమాస్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్లకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయి మెరిట్ అవార్డు పొందటం హర్షణీయమన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ముందంజ

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో భాస్కరరావు

బాపట్ల టౌన్ : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటంలో యూటీఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని యూటీఎఫ్ నాయకుడు వై.భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో యూటీఎఫ్ ఆవిర్భావ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో యూటీఎఫ్ కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని, విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేవిధంగా పాఠ్యాంశాలను అధ్యాపకులు బోధించాలని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు జె.వినయ్‌కుమార్, ఎం.సురేష్, కె.రవిబాబు, సుందర్‌దాసు, ఎస్.శ్రీనివాస్, రత్నబాబు, ఎన్.కళాధర్. ఎన్.కోటేశ్వరరావు, డి . సంజయ్‌కుమార్, డీవీ రత్తయ్య, పి.నాంచారయ్య, టి.సుబ్బారావు, డి.సాంబశివరావు, కృష్ణనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

● విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్ ● బంద్ పాటించిన విద్యాసంస్థలు

బాపట్ల టౌన్ : విద్యారంగంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. విద్యార్థిసంఘాల నాయకులు పట్టణంలోని అన్ని పాఠశాలలు, జూనియర్, డిగ్రీకళాశాలల బంద్‌ను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందని, కొత్తగా మున్సిపల్ పాఠశాలలో తెలుగు మీడియాన్ని రద్దుచేసి జీవోనెంబర్ 14ను అమలు చేశారన్నారు. దీంతో వేలాది మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యారన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్‌చార్జీలను పెంచాలన్నారు. విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదలచేయాలని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని నియంత్రించేందుకు ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని చేయాలన్నారు. పేదవిద్యార్థులకు ఎల్‌కేజి నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అమలు చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు టి.నరేంద్ర, ఆర్.రాజేష్, ఎన్.వంశీ, పీడీఎస్‌యూ నాయకులు వి.నరేంద్ర, ఎస్‌కె. అక్బర్‌బాషా, ఎం.హర్ష, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



మాట్లాడుతున్న ప్రజ్ఞా రూరల్ డెవలప్‌మెంట్, సర్వీసు సొసైటీ సభ్యులు

మహనీయుడు కందుకూరి

కర్లపాలెం : సమాజానికి ఎనలేని సేవలందించిన మహనీయుడు కందుకూరి వీరేశలింగమని శ్రీ ప్రజ్ఞారూరల్ డెవలప్‌మెంట్ అండ్ సర్వీసు సొసైటీ అధ్యక్షుడు పి.రాంబాబు అన్నారు. మండలంలోని గణపవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ మైసూరు వారి సహకారంతో కందుకూరి వీరేశలింగం పంతులు సమాజానికి చేసిన సేవల గురించి గురువారం వివరించారు. ప్రతి విద్యార్థి వీరేశలింగం పంతులు ఆశయాలను అమలు జరిపేవిధంగా కృషి చేయాలన్నారు. కందుకూరి అడుగుజాడలలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని లక్ష్మీసామ్రాజ్యం, శివరామప్రసాద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో విలువలతో కూడిన విద్య

తల్లిదండ్రుల సమావేశంలో ప్రిన్సిపాల్ జుబేర్

పిట్టలవానిపాలెం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విలువలతో కూడిన విద్యనందిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ జుబేర్ అన్నారు. స్థానిక ప్రభుత్వం జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో అర్హతగల అధ్యాపకులు, ఉపాధ్యాయులు విద్యాబోధన అందిస్తున్నారన్నారు. విద్యతోపాటు క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతామన్నారు. కళాశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం అవసరమన్నారు. విద్యార్థులను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు.

వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ సహకారంతో ఈనెల 16 నుంచి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనపథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు ఫీజలు చెల్లించేందుకు పిట్టలవానిపాలేనికి చెందిన నరసింహమూర్తిరాజు 10 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులచే అభివృద్ధి కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొలగాని వెంకటసులోచన, గ్రామసర్పంచ్ వేగేశన జ్యోతి, శివరామకృష్ణ, అల్లూరు గ్రామ సర్పంచ్ బడుగు ప్రకాశరావు, బొలగాని నారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ జుబేర్

కోటేశ్వరరావు కుటుంబాన్ని ఆదుకుంటాం

ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల : పట్టణంలోని హయ్యర్ నగర్‌లో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మోటాను కోటేశ్వరరావు మృతిచెందడం బాధాకరమని, ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. గురువారం ఆయన కోటేశ్వరరావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రమాద తీరుపై మృతుని బంధువులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ సతీష్‌ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరపున మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం తరుపున ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు తానికొండ దయాబాబు, చింతా దేవసహాయం, యోహాను, మందపాటి అంద్రేయ, దగ్గుమల్లి సుబాషణరావు, ధర్మారావు, శ్యామ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



నివాళులఅర్పిస్తున్న ఎమ్మెల్సీ అన్నం సతీష్

సినిమా గైడ్

అన్నపూర్ణ	లై
శ్రీనివాస	జయ జానకి నాయక
అలంకార్	ఫిదా
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	నక్షత్రం
విజయలక్ష్మి(ఖాజీపాలెం)	గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	ఫిదా

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 25, బీర: 20, బెండ: 25, టమోట: 40, దొండ: 16, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 30, చేమ: 30, బంగాళదుంప: 15, ములక్కాయ: 5, సొరకాయ: 15, కీరదోస: 30, గోరుచిక్కుడు: 30.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240



యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నవరత్నకుమారి

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

కర్లపాలెం : మండల కేంద్రమైన కర్లపాలెం, మండలంలోని పలు పాఠశాలలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులు యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద యూటీఎఫ్ జెండాను మండల నాయకులు, సభ్యులు ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్య పరిష్కారానికి యూటీఎఫ్ కృషి చేస్తోందని జిల్లా నాయకుడు రామినేని రమేష్ అన్నారు. తొలుత జెండాను గౌరవాధ్యక్షులు నవరత్నకుమారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల నాయకులు ఎండి అక్రమఘోరి, ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఇనకొల్లు పోలీసురావు, సీహెచ్ ప్రభాకర్, రవికాంత్, శేషవర్మరాజు, డేవిడ్, చక్రధర్, ఎం.శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, రాఘవేంద్ర, ఎన్.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నట్టా... లేనట్టా ?

- జాడలేని ఉపాధి కమిటీలు
- పనులపై కొరవడిన పర్యవేక్షణ
- పట్టించుకోని అధికారులు

పిట్టలవానిపాలెం: ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం 2015-2016లో పంచాయతీ స్థాయిలో ఉపాధి కమిటీలు వేసేందుకు నిర్ణయించింది. దీనికి సంబంధించి గ్రామీణాభివృద్ధి శాఖ జీవో కూడా జారీచేసింది. 10 మందితో కూడిన ఈ కమిటీలతో ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించటంతోపాటు కనీస పని దినాలను కల్పించటం రైతులు, ప్రజలకు అవసరమైన ఉపాధి పనులు ప్రతిపాదించి ప్రాధాన్యతాక్రమంలో వాటిని చేపట్టటం చేయాల్సివుంది. అయితే, పిట్టలవానిపాలెం మండలంలో ఎలాంటి కమిటీల జాడ కనిపించటం లేదు. ఈ కమిటీలు అసలు ఉన్నాయా లేవా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కమిటీలు లేకపోవటంతో ఉపాధి పనుల్లో అక్రమాలకు తావిస్తోంది. ఈ కమిటీలపై ఉపాధి హామీ పథకంలో ఉన్నతాధికారులు కూడా దీనిపై దృష్టిసారించకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



పనులు చేస్తున్న ఉపాధి కూలీ (ఫైల్)

ఇవీ మార్గదర్శకాలు

కమిటీలలో సర్పంచ్, ఆరుగురు జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామ సంఘ ప్రతినిధి, శ్రమశక్తి సంఘ సభ్యులు ఇద్దరు ఉండాలి. కమిటీలో సగం మంది మహిళలకు చోటు కల్పించాలి. ఎస్టీ, ఎస్సీలకు జనాభా ప్రతిపాదికన చోటుకల్పించాలి. ఆరునెలల బాటు ఈ కమిటీ క్రియాశీలకంగా పని చేసి ఉపాధి హామీపథకం కింద ఎక్కువ మందికి లబ్ధి చేకూరేలా పారదర్శకంగా పనులు జరిగేలా చూడాల్సి ఉంది. సామాజిక తనిఖీ సమయంలో కమిటీ సమక్షంలో గ్రామసభ, వేతనదారుల విచారణ జరగాల్సి ఉంది. ఇటువంటివేవీ జరగటంలేదు. నిబంధనలు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఉపాధి గ్రూపుల పనులపై పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏడాది ఎక్కడా పనులు జరుగుతున్న తీరును పట్టించుకోవటం లేదు. ఇప్పటికే చాలా చోట్ల ఉపాధి వేతనాలు అందలేదు. వేసవిలో మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయాల్సి ఉన్నా.. ఎక్కడా అమలు జరగలేదు. పనుల్లో నాణ్యత, వేతనదారుల కొరత, పనుల కొరత, నూతన జాబ్‌కార్డుల అందజేత వంటివి ఈ కమిటీల సమక్షంలో జరగాల్సి ఉంది. ఇటువంటి కమిటీ నిర్వహణలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఉపాధి హామీ కూలీలు వాపోతున్నారు.


ఉపాధి సమస్యలపై అతిగతీ లేదు



ఉపాధి కూలీల సమస్యలు పట్టించుకునే నాథుడే లేడు. నెలలు తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలపై అడిగితే సమాధానం చెప్పేందుకు ఎవరూ ముందుకు రావటం లేదు. గత రెండేళ్ల నుంచి జాబ్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఇప్పటికీ అతిగతీ లేదు.

-బడుగు ప్రకాష్, సర్పంచ్, అల్లూరు

కమిటీల ఎంపిక పంచాయతీ స్థాయిలో జరగాలి



ఉపాధి హామీ కమిటీల నియామకం పంచాయతీ స్థాయిలో జరగాల్సి ఉంది. జన్మభూమి కమిటీలతోపాటు మిగిలిన సభ్యుల జాబితా పంచాయతీ నుంచి వస్తేనే వాటిని ఆమోదిస్తాం. ప్రస్తుతం పంచాయతీ స్థాయిలో ప్రజాప్రతినిధులు జన్మభూమి కమిటీల సూచనలతోనే పనులు చేపడుతున్నాం. సామాజిక తనిఖీ సమయంలో గ్రామసభలు ఏర్పాటు చేసి అన్నివర్గాల వారి సూచనలు తీసుకుంటున్నాం.

- సుబ్బరాజు, ఏపీఈవో

వ్యవసాయ కళాశాల విద్యార్థుల రిలే నిరాహారదీక్షలు



రిలే నిరాహారదీక్ష చేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ జారీచేసిన జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని కోరుతూ పట్టణంలోని వ్యవసాయ కళాశాల విద్యార్థులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. గురువారం వ్యవసాయ కళాశాల ప్రధాన గేటు ముందు విద్యార్థులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఐసీఏఆర్ ఆక్రిడేషన్ ఉన్న వ్యవసాయ కళావాలలో చదివినవారు మాత్రమే వ్యవసాయశాఖలో ఉద్యోగాలకు అర్హులని అన్నారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో కూడా ఇదేవిధానం అమలవుతోందన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐసీఏఆర్ ఆక్రిడేషన్ అవసరం లేదని పేర్కొంటూ తాజాగా 64 జీవోను విడుదల చేయటం విడ్డూరమన్నారు. నకిలీ యూనివర్సిటీల్లో చదవొద్దని ఒకవైపు ప్రభుత్వం చెబుతూనే మరోవైపు ఇటువంటి విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన వారికి ఎంపీఈవోలు, ఏవోలు, ఏడీఏ ఉద్యోగాలు కల్పించటం దారుణమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. జీవోనెంబర్ 64ను రద్దుచేసి పాతజీవో 16ను పునరుద్ధరించేవరకు రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ కళాశాల ల విద్యార్థులు ఆందోళన చేపడుతారని తెలియజేశారు.

13న అంజుమన్ కమిటీ సమావేశం

బాపట్ల: బాపట్ల అంజుమన్ ఎ ఇస్లామియా సర్వసభ్య సమావేశం ఈనెల 13న జరుగుతుందని కమిటీ నాయకులు గురువారం తెలిపారు. కమిటీ అధ్యక్షుడు షేక్ జిలానీ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. 13వ తేదిన ఉదయం 10 గంటలకు అంజుమన్ మసీదు ప్రాంగణంలో సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. అంజుమన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. ఉపాధ్యక్షులు మస్తాన్‌వలి, రశీదు, మహమ్మద్‌రఫీ, కరీముల్లా, నజీర్ పాల్గొన్నారు.

జీవో అమలుపై పునరాలోచించాలి

తెనాలి రూరల్ : పారిశుధ్య కార్మికుల పొట్ట గొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చే జీవో 279 అమలుపై ప్రభుత్వం పునరాలోచించాలని పారిశుధ్య కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామచంద్రయ్య డిమాండ్‌చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెం చేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం పెద్ద పెద్ద సంస్థలకు కోట్లాది రూపాయలు ఏవిధంగా ఇస్తుందో సమాధానం చెప్పాలన్నారు.

నేడు కన్యకాపరమేశ్వరి అమ్మవారికి లక్ష గాజుల అలంకరణ



అమ్మవారికి అలంకరించేందుకు గాజులను సిద్ధం చేస్తున్న భక్తులు

బాపట్ల టౌన్ : పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారికి లక్ష గాజుల అలంకరణ చేస్తున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షుడు తటవర్తి నారాయణ, ఉపాధ్యక్షుడు బూర్లె అనిల్‌కుమార్, కార్యదర్శి కోళ్ళపూడి సురేష్ తెలిపారు. గురువారం కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు మేలు జరగాలని పసుపతిహోమం, శ్రీచక్ర పూజ చేస్తున్నామని తెలిపా రు. అమ్మవారి ఆలయంలో గతంలో ఎప్పుడు జరగని విధంగా దాతల సహయంతో లక్ష గాజుల అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు, భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

గ్రామీణ విత్తన అభివృద్ధిపై రైతులకు శిక్షణ

పూండ్ల (బాపట్ల) : పూండ్ల గ్రామంలో బాపట్ల రైతుశిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ విత్తన అభివృద్ధి పథకంపై రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యవసాయాధికారి కేవీ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విత్తనాలు సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. సాగుచేస్తున్న వరి పైరు లక్షణాలను, విత్తనశుద్ధి విధానం, ఎరువుల వాడకం, సస్యరక్షణ చర్యలపై వివరించారు. కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఈవో అప్పారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విజేత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు

రెడ్డిపాలెం (పిట్టలవానిపాలెం) : భవనవారిపాలెం శివారు రెడ్డిపాలెం సెంటర్‌లోగల విజేత పాఠశాలలో విద్యార్థులకు గురువారం చందోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ (మిజిల్స్ రూబెల్లా) వ్యాధుల నివారణకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వం ఈ టీకాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో మొత్తం 250 మంది విద్యార్థులకు టీకాలు వేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది దేవమణి, సరోజని, రూతమ్మ, శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఎం.ఆర్ టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పంట చేలు కళకళ..

● ముమ్మరంగా వరినాట్లు
● నియోజకవర్గంలో 50 శాతానికిపైగా పూర్తి
● పట్టిసీమ నీటితో పంట కాల్వలకు జలకళ
● ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

నిజాంపట్నం: నదుల అనుసంధానం చేస్తూ గోదావరి జలాలను డెల్టా ప్రాంతానికి అందించటంతో ఈ యేడాది ఖరీఫ్ సాగు అనుకూలంగా ఉందని తీరప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సాగునీరుకు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. దిగువ ప్రాంతాలకు నీరు అందక వేల ఎకరాలు బీడుభూములుగా వదిలివేసిన దుస్థితి. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆసన్నమవుతున్న తరుణంలోనే పంట కాల్వలకు జలకళ రావటంతో రైతులు సకాలంలో నారుమళ్లు వేసి, నాట్లు వేసుకునేందుకు ఎంతో అనుకూలంగా ఉందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు 50 శాతానికి పైగా వరినాట్లు పూర్తయ్యాయి. సకాలంలో నాట్లు వేయటంతో ఖరీఫ్, రబీ సీజన్‌లో సంతృప్తికరమైన దిగుబడులు రావడానికి మంచి తరుణమని రైతులు పేర్కొంటున్నారు. దిగువ ప్రాంతాలకు సైతం కాల్వల ద్వారా నీరు రావటంతో అడవులదీవి, కొత్తపాలెం, దిండి, కళ్లిఫలం, మట్లపూడి, పెదపల్లి, రాంబొట్లవారిపాలెం, రాజుకాల్వ, లంకెవానిదిబ్బ పరిసర ప్రాంతాల్లో కూడా ఖరీఫ్ సాగు ముమ్మరంగా కొనసాగుతోంది. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారానే ఈ సంవత్సరం డెల్టాలో ఖరీఫ్ సాగు ముందస్తుగా మొదలైందని రైతులు ఆనందంగా చెబుతున్నారు.


నాట్లు వేస్తున్న కూలీలు, నారుమడులు తీస్తున్న రైతులు

సమృద్ధిగా సాగు నీరు..



గోదావరి జలాలు డెల్టాకు మళ్లించటంతో సమృద్ధిగా సాగునీరు అందుతోంది. సకాలంలోనే ఆరు ఎకరాల నాట్లు పూర్తి చేశాను. గత రెండేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది సాగునీరు సకాలంలో రావడంతో రైతులకు ఖర్చు తగ్గి సేద్యానికి అనుకూలంగా ఉంది.

- సీహెచ్ కృష్ణారావు, రైతు

ఖరీఫ్, రబీ పంటలు తీయొచ్చు ..



ముందస్తుగా సాగునీరు అందటంతో ఖరీఫ్, రబీలో ఆశించిన ఫలితాలు పొందొచ్చు. ఇప్పటికే చుట్టుపక్కల గ్రామాల్లో సగానికి పైగా నాట్లు పూర్తయ్యాయి. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నీరు అందటంతో రైతులకు భారం తగ్గింది.

- ఏసుబాబు, రైతు

చివరి భూములకూ సారునీరందిస్తాం..



నియోజకవర్గంలో చివరి భూములకూ సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాం. పట్టిసీమ ప్రాజెక్ట్ డెల్టా ప్రాంత రైతుల పాలిట వరం. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని మరిన్ని దిగుబడులు సాధించవచ్చు.

- యార్లగడ్డ బుచ్చిరావు, నీటి సంఘాల అధ్యక్షుడు

రేపు అంబేద్కర్ అవార్డుల ప్రదానోత్సవం

● దర్శకుడు దిలీప్ రాజా

తెనాలి కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన 100 ఎపిసోడ్ల అంబేద్కర్ సీరియల్‌లో నటించి ప్రతిభ చూపిన కళాకారులకు ఈ నెల 12న సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం.రామారావు అధ్యక్షతన స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ వేదికపై అంబేద్కర్ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు సీరియల్ దర్శకుడు, సెన్సార్ బోర్డు సభ్యుడు దిలీప్‌రాజా తెలిపారు. స్థానిక ప్రిన్స్ హోటల్‌లో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రను సజీవంగా సీరియల్‌లో చిత్రీకరించామన్నారు. దూరదర్శన్‌లో అంబేద్కర్ సీరియల్‌కు అత్యధిక రేటింగ్ ఉందన్నారు. కోటి 20 లక్షల మంది వీక్షకులు ఉన్నట్లు ధ్రువీకరించారన్నారు. సీరియల్‌లో నటించిన గోవాడ వెంకట్, భార్గవి, నరసింహరాజు, భార్గవ, బెజవాడ నాగమణి, సోమేష్ గౌడ్, అనేష్‌కుమార్, బి.వెంకట్, మాస్టర్ వార్షిత్, స్వప్న, శోభ, ఏలేశ్వరమ్, వసంత యామిని, భగత్‌సింగ్, జేపే మిర్, శృతి, టీనా చౌదరి, దావులూరి అరవింద ప్రసాద్, మోనాలిసా తదితరులతో ప్రధాన పాత్రలు పోషించిన ఎమ్మెల్యేలు గొల్లపల్లి సూర్యారావు, వి.అనిత, తంగిరాల సౌమ్య, హౌసింగ్ బోర్డు ఛైర్మన్ వర్ల రామయ్య, మరో 20 మంది టెక్నీషియన్లకు అంబేద్కర్ పురస్కారాలు ప్రదానం చేస్తారన్నారు. ముఖ్య అతిథులుగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొత్తపల్లి శ్యామ్యూల్, జవహర్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ విజయభగవాన్, మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల తదితరులు పాల్గొంటారని చెప్పారు. అంబేద్కర్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

ప్రత్యేక బ్రోచర్‌ను దిలీప్‌రాజా ఆవిష్కరించారు. సమావేశంలో పి.సురేష్, ముత్తు శ్రీరాములు, సామ్రాట్, చార్లి పాల్గొన్నారు.


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న దిలీప్‌రాజా తదితరులు

జగన్‌కు మతిభ్రమించింది : ఎమ్మెల్సీ అన్నం

బాపట్ల : ప్రతిపక్షనేతగా విఫలమైన జగన్ మతిభ్రమించి, అడ్డూ అదుపులేకుండా మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ధ్వజమెత్తారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత, స్థాయి జగన్‌కు లేవన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో నవ్యాంధ్రకు ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొస్తున్న చంద్రబాబుపై అక్కసు వెళ్లగక్కుతున్న జగన్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. సీఎం హోదాలో ఉన్న చంద్రబాబును నడిరోడ్డులో ఉరితీయాలంటూ మాట్లాడుతున్న జగన్‌కు రాజకీయ పరిపక్వత లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శిస్తున్న లక్ష కోట్లు దోచుకున్న జగన్‌ను లక్ష సార్లు నడిరోడ్డులో ఉరితీసినా తప్పులేదని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వంపై విషపూరిత వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌కు ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ అన్నం సతీష్ పిలుపునిచ్చారు.


మాట్లాడుతున్నఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

రేపల్లె: స్థానిక జేఎల్‌బీ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న నర్రా శ్రీలక్ష్మి కళాశాలలోని హాస్టల్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. హాస్టల్ భవనం నుంచి కింద పడటంతో విద్యార్థినికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన కళాశాల యాజమాన్యం, విద్యార్థులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. విద్యార్థుల మధ్య నెలకొన్న మనస్పర్థలే శ్రీలక్ష్మి ఆత్మహత్యాయత్నానికి దారితీశాయని కళాశాల యాజమాన్యం తెలిపింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సంఘటనపై వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.


నర్రా శ్రీలక్ష్మి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినందుకు

కుటుంబం వెలి

● తహసీల్దార్‌కు మొరపెట్టుకున్న చింతాయపాలెం వాసులు


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బాధితులు

కర్లపాలెం : తమ కుటుంబాన్ని గ్రామ పెద్దలు వెలివేశారంటూ చింతాయపాలెం గ్రామానికి చెందిన నల్లమేకల సుబ్బారావు కుటుంబ సభ్యులు గురువారం తహసీల్దార్‌నూనె వెంకటప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే.. గ్రామంలో తాము కొనుగోలు చేసిన భూమిలో వ్యవసాయం చేసుకుంటుండగా కృపానగర్‌కు చెందిన కొందరు నల్లమేకల సుబ్బారావు పై దాడి చేసి కుటుంబ సభ్యులను కొట్టి పొలంలో నుంచి నెట్టివేశారు. ఈ విషయంపై కర్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, దీంతో ఆగ్రహించిన చింతాయపాలెం గ్రామ పెద్దలు పమిడి శ్రీనివాసరావు, ఎలికా శ్రీను, నర్రా లక్ష్మయ్య, బుర్ల రాఘవులు, నక్కల వీరయ్య తదితరులు కలసి తమను వెలివేసినట్లు తీర్మానం చేశారని నల్లమేకల సుబ్బారావు తహసీల్దార్‌కు వివరించారు. తమ కుటుంబ సభ్యులతో మాట్లాడిన వారికి 5 వేల రూపాయలు జరిమానా విధిస్తామని బహిరంగ ప్రకటన చేశారన్నారు. అధికారులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని సుబ్బారావు తహసీల్దార్‌ను విన్నవించారు. కార్యక్రమంలో నల్లమేకల లక్ష్మి, నల్లమేకల రాంబాబు, నల్లమేకల సీతమ్మ, నల్లమేకల శ్రీనివాసరావులు ఉన్నారు.

బాపట్లకు చేరిన నమో వేంకటేశాయ రథయాత్ర


బాపట్ల రథం బజారుకు విచ్చేసిన రథయాత్ర

బాపట్లరూరల్ : హైదరాబాద్ నుంచి తిరుపతి వెళుతున్న నమో వేంకటేశాయ రథయాత్ర గురువారం రాత్రి స్థానిక రథం బజార్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వాహకులు హైదరాబాద్‌కు చెందిన శ్రీ వేంకటేశ్వర మహామంత్రపీఠం ఫౌండర్ పుల్లగోర్ల సాయిరెడ్డి ఉరఫ్ గోవింద్‌దాసు మాట్లాడుతూ శ్రీవారి మహామంత్రం పలుకుతూ రథయాత్ర హైదరాబాద్ నుంచి తిరుపతికి 18 రోజులు కొనసాగుతుందని తెలిపారు. 15వ తేదీ మంగళవారం తిరుపతిలోని ఎస్వీ డెయిరీ ఫామ్‌లో జపం హోమాదులు నిర్వహించి శ్రీ వేంకటేశ్వర దివ్య మహామంత్ర స్తూపంలో 7 కోట్ల జపాలను స్వామివారికి సమర్పించనున్నట్లు చెప్పారు. ఈ పుణ్య కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుబ్రహ్మణ్యంశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

'పీజీ అభ్యర్థుల జాబితా'గడువు పెంపు

ఏఎన్‌యూ : పీజీ సెట్ కౌన్సెలింగ్, స్పాట్, మేనేజ్‌మెంట్ కోటాలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో చేరిన పీజీ విద్యార్థుల తుది జాబితా సమర్పించాల్సిన గడువును ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు డైరెక్టర్ ఎం.రామిరెడ్డి తెలిపారు. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకళ్లు, కోర్సుల వారీగా విద్యార్థుల తుదిజాబితాతో పాటు కళాశాల అఫిలియేషన్ కాపీని జతచేసి కళాశాలల నిర్వాహకులు ఈ నెల 19వ తేదీలోపు అప్రూవల్ చేయించవల్సిందిగా కోరారు. వివరాలకు 9440258822 నెంబర్‌లో లేదా వర్సిటీ వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
నరసరావుపేట
4
గుంటూరు। శుక్రవారం 11 ఆగస్టు 2017
। నరసరావుపేట । నకరికల్లు । రొంపిచర్ల । ఫిరంగిపురం

ప్రజాకర్షణ గల నాయకుడు జగన్: వైసీపీ అధికార ప్రతినిధి

నరసరావుపేట టౌన్: ఎన్టీఆర్, వైఎస్ఆర్ తరువాత రాష్ట్ర చరిత్రలో గొప్ప విలువలు, వ్యక్తిత్వం, అత్యంత ప్రజాకర్షణ గల నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రాభవాన్ని తగ్గించాలనే కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచిన శాసనసభ్యులకు ఎరవేసి తన పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. రాజ్యాంగ విలువలను కాలరాసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఓబులరెడ్డి విమర్శించారు.

ఆక్రమణలు తొలగిస్తాం...అర్హులకు పట్టాలు ఇస్తాం

ఆర్డీవో గంధం రవీందర్


ఇందిరమ్మ కాలనీలో స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో గంధం రవీందర్

నకరికల్లు: ప్రభుత్వ భూముల్లో అనుమతి లేకుండా ఆక్రమించుకున్న నిర్మాణాలను తొలగిస్తామని ఆర్డీవో గంధం రవీందర్ అన్నారు. ఇంటి నివేశన స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. గురువారం నకరికల్లు ఎన్ఎస్పీ కాలనీలోని ఇందిరమ్మ కాలనీ, పోలీసు స్టేషన్ వెనుక వైపు గల సర్వే నెంబర్ - 49లో గల భూములను, నకరికల్లు శివారు శివాపురం తండాలోని ఎన్ఎస్పీ భూములను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ కాలనీలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మధ్యలో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులకు ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసేందుకు సిద్ధం చేయాలని తహసీల్దార్ ఎన్ లీలా సంజీవ కుమారిని ఆదేశించారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల, భవనాల ఆక్రమణలపై సమగ్ర నివేదిక తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు.

అద్దంకి - నార్కెట్‌పల్లి ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమించి తాత్కాలిక కట్టడాలను చేసి అద్దెలకు ఇచ్చే వారి వివరాలను సేకరించి ఆక్రమణ దారులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయాలని చూసినా, సొంతానికి వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయనతో పాటు తహసీల్దార్ ఎం లీలాసంజీవకుమారి, ఆర్ఐ షేక్ జానీ బాషా, సర్వేయర్ పవన్, ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయిలు ఉన్నారు.



బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులు

విద్యా సంస్థల బంద్ విజయవంతం

నరసరావుపేట టౌన్: విద్యా సంస్థల సమస్యలపై ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నేత ఎం సంపత్ మాట్లాడుతూ ఎయిడెడ్ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకుల ఉద్యోగాలను భర్తీ చేయాలని, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని డిమాండ్ చేశారు. పేద వారిని విద్యకు దూరం చూసే విధానాలు మానుకోవాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎంఎస్ దోనీ డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్స్, ఇండిపెండెట్ యాక్ట్ 2017 ఉపసంహరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు వైదన వెంకట్, పీ రవి, మల్లి, అశోక్, వెంకటేష్, హర్ష కుమార్, నవీన్, రాంబాబు, మదన మోహన్, తేజ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత వేల్పుల సింహాద్రి యాదవ్ తదితరులు

సీఎంపై ఎమ్మెల్యే వ్యాఖ్యలు బాధాకరం

టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్

నరసరావుపేట టౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్ అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ అలిపిరి సంఘటనలో చంద్రబాబుపై హత్యాయత్నంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, భూమా కరుణాకరరెడ్డి ప్రమేయం ఉందన్నారు. ఎర్రచందనం స్మగ్లర్ గంగిరెడ్డి ద్వారా ఆర్థిక సహాయం నక్సల్స్‌కు అందజేసి హత్యాయత్నం చేశారన్నారు. దీనికి సహాయపడిన భూమా కరుణాకరరెడ్డికి తరువాత కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి కట్టబెట్టారన్నారు. ఆ తరువాత పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఆయా విషయాలను తొక్కిపట్టారన్నారు. ఎమ్మెల్యే పదేపదే టీడీపీలో చేరిన వారిని రాజీనామా చేయమనటం దిగజారుడుతనం అన్నారు. అభివృద్ధి కోసం టీడీపీలో చేరారని, వారికి ప్రజలు ఐదు సంవత్సరాలు ఉండే విధంగా తీర్పునిచ్చారన్నారు. మీకు నమ్మకం ఉంటే వైఎస్ జగన్మోహనరెడ్డి, మీరు రాజీనామా చేసి ప్రజా ఆమోదం పొందాలని, చౌకబారు విమర్శలు చేయటం మానుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కొల్లి ఆంజనేయులు, మండల టీడీపీ అధ్యక్షుడు గంగుల పెద్దిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నరసింహారావు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారం.. బెదిరింపులపై కేసు నమోదు

నరసరావుపేట లీగల్: పట్టణంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తూ లింగంగుంట్లలో నివాసముండే వివాహితపై (22) అత్యాచారం జరిగినట్లు రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శావల్యాపురంనకు చెందిన వివాహిత 2015 జూలై 27న వినుకొండ వెళ్ళి తిరిగి వస్తూ పుట్టిలైన శావల్యాపురం వెళ్లేందుకు ఆటో ఎక్కింది. ఆటోలో తమ గ్రామానికి చెందిన యలమంద, మౌలాలి, ఆది, నత్తోడు అనే వారు ఆటోలో ఎక్కి ఆమెను బలవంతంగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలకు తీసుకువెళ్లి యలమంద, మౌలాలిలు తనపై అత్యాచారం చేశారని, ఈ సంఘటనను ఆది తన సెల్ ఫోన్‌లో చిత్రించాడని ఆమె రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయాన్ని బయటకు చెబితే వాటిని ఆన్‌లైన్‌లో పెడతామంటూ బెదిరించటంతో మిన్నకున్నానని ఆమె ఫిర్యాదులో పేర్కొంది.

మరలా ఇటీవల తాను నివాసం ఉంటున్న లింగంగుంట్లకు వెళ్తుండగా యలమంద తనపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, అసభ్యకరంగా మాట్లాడి, బెదిరిస్తుండటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం తెలిపారు.

ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ప్రచార జాతాపై ఆర్ఎస్ఎస్ దాడి దారుణం

నరసరావుపేట టౌన్: మధ్యప్రదేశ్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ప్రచార జాతపై ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడి దాడి దారుణమని సీపీఐ ఏరియా కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. గురువారం ఏంజల్ టాకీస్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ దిష్టి బొమ్మను దహనం చేశారు. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుంటే మతోన్మాదులు, ఆర్ఎస్ఎస్ గూండాలు చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. దాడి వెనుక ఉన్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ డౌన్ డౌన్, కేంద్ర ప్రభుత్వం డౌన్ డౌన్, ఖబడ్దార్ మతోన్మాదులారా అని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో వైదన వెంకట్, గుండాల హర్ష, మేకల సంపత్, పోలేపల్లి రవి, శ్రీరామకృష్ణ, వీర్ల అశోక్, వేముల కరుణబాబు, కే మణికంఠ తదితరులు పాల్గొన్నారు.


ఆర్ఎస్ఎస్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాధం
విజేత	లై
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:30, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ: 25, క్యాబేజి:30, కాకర:40, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:40, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8

శివారు గ్రామంపై శీతకన్ను

- చల్లగుండ్ల అడ్డరోడ్డులో సమస్యల తిష్ట
- అధ్వానంగా అంతర్గత రహదారులు
- శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల

నకరికల్లు: పంచాయతీల్లోని శివారు గ్రామ సమస్యలపై అధికారులు శీతకన్ను వేస్తున్నారని శివారు గ్రామ వాసులు వాపోతున్నారు. మండలంలోని చల్లగుండ్ల శివారు అడ్డరోడ్డులో సమస్యలు తిష్టవేశాయి. గుంటూరు బ్రాంచ్‌కెనాల్‌ను ఆనుకొని ఉన్న ఈ అడ్డరోడ్డును ఇంతకుముందు భాగ్యనగర్ అని, నరసింహనగర్ అని పిలిచేవారు. కాలక్రమంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డు విస్తరణతో, నరసరావుపేట, చిలకలూరిపేట వెళ్లే మార్గాల కూడలితో ఈ ప్రాంతం ఏర్పడింది. గ్రామంలోని మౌలిక వసతులు మాత్రం మెరుగుపడలేదు. కాగా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల 1972లో నిర్మించిన పాత భవనం శిథిలావస్థకు చేరింది. కాసు వెంగళరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో నరసరావుపేట సమితి పరిధిలో 45 ఏళ్లక్రితం ఈ భవనంను సాగి కోటేశ్వరరావు నిర్మించారు. నూతనంగా నిర్మించిన ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతి గదులకు మూడే గదులు ఉన్నాయి. అదనపు తరగతి గదులు నిర్మించాల్సి ఉంది.

అంతర్గత రహదారులు బురద, నీటితో నిండి అధ్వానంగా ఉంటున్నాయి. నివాసాల మధ్యనే ఎరువు దిబ్బలు, వరిగడ్డి వాములతో అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. గుంటూరు బ్రాంచ్‌కెనాల్ పక్కనే వ్యర్థాలు పడేస్తూ పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సైడ్ డ్రైన్స్ లేక మురుగు వీధుల్లో పారుతోంది. గ్రామంలోని సమస్యలను అధికారులు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


నీరు నిలిచి అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారి


నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనం

సీసీ రోడ్డు నిర్మాణం చేయాలి: మహబూబీ



చల్లగుండ్ల అడ్డరోడ్డులో సీసీ రోడ్ల నిర్మాణం చేయాలి. గుంటూరు బ్రాంచ్‌కెనాల్ పక్కన వ్యర్థాలు పడేసే వారిపై చర్యలు తీసుకోవాలి. పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక చొరవ చూపాలి.

సైడ్ డ్రైన్స్ నిర్మించాలి: వెంకటేశ్వరరావు



గ్రామంలో సైడ్ డ్రైన్స్ లేక వర్షపు నీరు రోడ్డుమీదకు వచ్చి చేరుతోంది. విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేవు. రోడ్లు మీద నడవాలంటే మురుగునీరుతో ఇబ్బందిగా ఉంటోంది. అధికారులు సమస్యలను పరిష్కరించాలి.

నేటి నుంచి పట్టణంలో ఒక్కపూట నీటి సరఫరా

నరసరావుపేట: నకరికల్లు వద్ద ఉన్న చెరువులో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో శుక్రవారం నుంచి పట్టణంలో ఒక్కపూట మాత్రమే తాగునీటి సరఫరా చేస్తున్నట్లు చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా గురువారం తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు తాగునీటి సరఫరా ఉంటుందని చెప్పారు. ప్రజలు తాగు నీటిని పొదుపుగా వాడుకొని పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన కోరారు.

చంద్రన్న బీమా అందజేత

నకరికల్లు: మండలంలోని కండ్లకుంటకు చెందిన వల్లెబోయిన నాగేశ్వరరావు భార్య లక్ష్మికి చంద్రన్న బీమా ఆర్థిక సాయం రూ.5 వేలును గురువారం అందజేశారు. ఈ కార్యక్రంలో బీమా మిత్ర కే సుజాత, ఎంపీటీసీ సభ్యుడు పెమ్మసాని బ్రహ్మంలు పాల్గొన్నారు.

డయల్ యువర్ చైర్మన్‌కు 11 ఫిర్యాదులు


డయల్ యువర్ చైర్మన్‌లో పాల్గొన్న నాగసరపు సుబ్బరాయ గుప్తా, మునిసిపల్ అధికారులు

నరసరావుపేట: మునిసిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమానికి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై 11 ఫిర్యాదులు అందాయి. వెంగళరెడ్డి కాలనీ మసీదు ప్రాంతంలో మురుగు కాలువలు నిర్మించాలని, రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. బరంపేట, సత్తెనపల్లి రోడ్డులలో నెలకొన్న కోతుల బెడదను అరికట్టాలని, సాంబశివపేటలో పైపులైన్ కోసం తవ్విన గోతులను పూడ్చి రోడ్లను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. వెంకటరెడ్డినగర్ లయన్స్ క్లబ్ స్కూల్ వద్ద అడ్డుగా ఉన్న మట్టి కుప్పలను తొలగించాలని కోరారు. స్టేషన్ రోడ్డులో పబ్లిక్ కుళాయి నుంచి నీరు వృథా అవుతున్నదని, దీనిని అరికట్టాలన్నారు. 31, 33 వార్డుల్లో ప్రధాన మురుగు కాలువపై వంతెన నిర్మించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భానుప్రతాప్, ఎంఈ జీ వెంకటేశ్వరరావు, డీఈ జే శివరామకృష్ణ, ఎస్ఎస్ ఈశ్వర్‌రెడ్డి, ఏఈలు ప్రవీణ్, రఫీ, మేనేజర్ వర్మ, టీపీఎస్ సునీత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సారథి, రాములు పాల్గొన్నారు.

నకరికల్లు ఎంపీడీవోగా శ్రీనివాసరావు నియామకం

నకరికల్లు: నకరికల్లు ఎంపీడీవోగా ఏ శ్రీనివాసరావును నియమించారు. బెల్లంకొండలో ఈవోపీఆర్‌డీగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు పదోన్నతి కల్పించి నకరికల్లు ఎంపీడీవోగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.



అగ్ని ప్రమాదాలు ఎదుర్కొనే పద్ధతులను ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు డెమో ఇస్తున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది

అగ్ని ప్రమాద నివారణపై ఎన్‌సీసీ క్యాడెట్లకు అవగాహన

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని బాల ఏసు చర్చిలో ఆరు రోజులుగా జరుగుతున్న ఎన్‌సీసీ శిబిరంలో అగ్ని ప్రమాద నివారణపై గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుంటూరు 25వ బెటాలియన్‌తో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు బాల ఏసు చర్చి నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రంగా ఉండటం ఎలా, వ్యాధులు నివారణ జరిపే విధానాలను నినాదాల ద్వారా అవగాహన కల్పించారు. సత్తెనపల్లి ఫైర్ స్టేషన్ నుంచి వచ్చిన పది మంది సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యతలు, జరిగినప్పుడు ఎదుర్కోవటం ఎలా అనే విషయాలపై సిబ్బంది డెమో నిర్వహించారు. అనంతరం క్యాడెట్స్ మధ్య సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు నిర్వహించారు. అదే విధంగా కబడ్డీ, ఖోఖో, రన్నింగ్ అంశాలలో ఫైనల్ జట్ల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్ ర్యాలీని కమాండెంట్ కల్నల్ సునీల్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.

కార్యక్రమంలో సూపరింటెండెంట్ కొల్లా రాజశేఖర్ బాబు, ఏడుగురు ఎన్‌సీసీ అధికారులు, 20 మంది మిలటరీ అధికారులు, ఆరు వందల మంది క్యాడెట్లు పాల్గొన్నారు.

17న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రొంపిచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే మాథ్యూబాబు గురువారం తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులతో శాఖల వారీగా సమీక్ష, స్వచ్ఛ భారత్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష, ఇంకుడు గుంతలు ఆవశ్యకతపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. అధ్యక్షుల అనుమతులతో ఇతర అంశాలను చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

పమిడిమర్రు పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సినేషన్

నరసరావుపేట కల్చరల్: మండలంలోని పమిడిమర్రు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను చిన్నారులకు ఆరోగ్య సిబ్బంది వేశారు. ఐదు నుంచి 15 సంవత్సరాల లోపు గల బాల బాలికలందరికీ వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో కోటప్పకొండ ఆరోగ్య కేంద్ర సిబ్బంది షేక్ నజిమున్నీసా, సీహెచ్‌వో కుమారి, పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయ శర్మ, హనుమంతరావు, మూర్తి, సుబ్బారావు, సైదువలి, జ్యోతి, సరస్వతిలు పాల్గొన్నారు.



ప్రాథమి కోన్నత పాఠశాలలో
చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

విద్యా సంస్థల బంద్

పొన్నూరు టౌన్: సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల బంద్ పాటించాయి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు. మెస్ చార్జీలు పెంచాలని, విద్యాహక్కు చట్టం అమలుచేయాలని డిమాండ్లతో బంద్ నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు కె.భార్గవ్ తెలిపారు. బంద్ సందర్భంగా పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి.సైదా, ఎస్.కె.ఆరీఫ్, కె.నరేంద్ర, ఎ.వెంకటేష్, సి.హెచ్.రామకృష్ణ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలులో మోడల్ పోలీస్‌స్టేషన్

- స్థలాన్ని పరిశీలించిన అధికారులు
- త్వరలో శంకుస్థాపన
- ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చొరవతో నిధుల మంజూరు



శ్లాబు వూడి బయటపడిన చువ్వలు



వర్షానికి పోలీస్‌స్టేషన్‌లో ఊడిపోయిన శ్లాబ్‌ముక్కలు

చేబ్రోలు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధునాతన పద్ధతిలో చేబ్రోలు గ్రామంలో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి సుమారు రూ. కోటి నిధులు మంజూరయ్యాయి. గుంటూరు అర్బన్ పరిధిలో నగరంపాలెం, పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌ల స్థాయిలో ఆధునిక టెక్నాలజీతో చేబ్రోలులో మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం చేయనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి సర్కిల్ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో స్థలపరిశీలన చేశారు. ప్రస్తుతం చేబ్రోలులో ఉన్న పోలీస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరటంతో పోలీసు అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి శిథిలావస్థలో ఉన్న పోలీస్‌స్టేషన్ శ్లాబు ఊడి పెచ్చులు రాలిపోతున్నాయి. శ్లాబ్ ఇనుప చువ్వలు బయటపడి పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందని పోలీసు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నూతన నిర్మాణం చేపట్టాలి

చేబ్రోలు సర్కిల్ పరిధిలో క్రైమ్ రేట్ ఆధారంగా మోడల్ పోలీస్‌స్టేషన్‌కు స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చొరవతో సుమారు ఒక కోటి నిధులు మంజూరయ్యాయి. పాత పోలీస్‌స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరటంతో సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని పోలీసు సిబ్బంది కోరుతున్నారు. సర్కిల్ పరిధిలో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, చేబ్రోలు మండలాలు ఉన్నాయి. చేబ్రోలు మండలం ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందటంతో ఆ ప్రాంతంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పరిశ్రమల్లో పనిచేయటానికి వలస కూలీలు అధికసంఖ్యలో నివాసం ఉంటున్నారు. దీంతోపాటు గుంటూరు, చీరాల జీబీసీ రోడ్డు, గుంటూరు-తెనాలి ఆర్ అండ్ బీ రోడ్డులో తరచూ ప్రమాదాలు చోటుచేసుకోవటంతో స్టేషన్‌లో అధికంగా కేసులు నమోదవుతున్నాయి. మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణం ఏర్పాటయితే పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు గ్రామం రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.



మోడల్ పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలిస్తున్న పోలీసు అధికారులు


సహజ వనరులను సంరక్షించుకోవాలి: ఎంపీపీ శైలజ



మొక్క నాటుతున్న ఎంపీపీ శైలజ తదితరులు

కాకుమాను: సహజ వనరులు సమృద్ధిగా ఉన్న దేశంలో ఆ వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. స్థానిక ఎస్సీ కాలనీలోని సినిమాహాల్ సెంటర్ రోడ్‌లో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశంలో వృక్ష సంపద అధికంగా ఉండేదని, కానీ నేటి సమాజంలో చెట్ల ప్రాముఖ్యం తగ్గిందన్నారు. మొక్కలు అధికంగా పెంచితేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు. ఎంపీడీవో బ్రహ్మయ్య మాట్లాడుతూ చెట్లు అధికంగా ఉండడం వల్ల పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. ఏపీఎం సంతోష్ మాట్లాడుతూ చెట్టు తన జీవితకాలం అంతటా పరోపకారం చేస్తుందని చెప్పారు. ఈవోపీఆర్డీ వరప్రసాద్ మాట్లాడుతూ చెట్లను పూజించే గొప్ప సంస్కృతి మన భారతీయులదేనన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ అగస్టీన్, నల్లమోతు పూర్ణచంద్రరావు, టీపీ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బ్రహ్మయ్య బాధ్యతల స్వీకరణ



కాకుమాను: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కుంభా బ్రహ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజుపాలెం సూపరింటెండెంట్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఎంపీడీవోగా ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అనర్హులుంటే తొలగిస్తాం

ఛైర్‌పర్సన్ డాక్టర్ హేమలత

పొన్నూరు టౌన్: అందరికీ ఇళ్ల పథక లబ్ధిదారుల్లో అనర్హులు ఉంటే వారిని తొలగిస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్‌నగర్ గృహ సముదాయాల కోసం గతంలో లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం, జన్మభూమి, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందచేశారన్నారు. ఈ దరఖాస్తుల నుంచి లబ్ధిదారులను ఎంపికచేసి ఒక్కసారి ఆర్పీలతో, మరోసారి మున్సిపల్ కార్యాలయ అధికారులతో విచారణ జరిపించి జాబితాను ప్రకటించామన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్ జరిగే సమయంలో ఒకటి, అర లబ్ధిదారులు అనర్హులు ఉంటే మొత్తం లబ్ధిదారుల జాబితానే అనర్హులని వైకాపా వారు వక్రీకరించి చెప్పటం సరికాదన్నారు. ప్రజల్లో దురభిప్రాయం కలిగించేందుకే వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎవరైనా అనర్హులైన లబ్ధిదారులు ఉన్నట్లు తేలితే తప్పనిసరిగా వారిని తొలగించి తీరుతామన్నారు. ఎవరైనా లబ్ధిదారుల కుటుంబ సభ్యుల పేరుతో గృహాలు ఉంటే వారే స్వచ్ఛందంగా తప్పుకోవాలని సూచించారు. త్వరలో వ్యక్తిగత స్థలాలు కలిగిన లబ్ధిదారులు 975 మందికి ఎన్టీఆర్ గృహాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కొందరు లబ్ధిదారులు తెలిసో తెలియకో అందరికీ ఇళ్ళు, ఎన్టీఆర్ గృహాలు రెండు పథకాలకు దరఖాస్తులు చేశారని వారికి ఒక్కటే గృహం వస్తుందని తెలిపారు. సమావేశంలో వైస్‌ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అహ్మద్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, కౌన్సిలర్లు దాసరి శ్రీను, షేక్ శిలార్‌బాషా, అనిశెట్టి వీరబాబు, షేక్ కరిముల్లా, నాయకులు షేక్ బాబ్జీ, వేముల శ్రీను, పి.నరేష్, కొండవీటి సుబ్రహ్మణ్యం, టి.దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడికి ఎలుకలను నివారించాలి



చేబ్రోలులో ఎలుకల నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేబ్రోలు: రైతులు తమ పంట పొలాల్లో ఉన్న ఎలుకలను వెంటనే నివారించగలిగితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో పి.సంధ్యారాణి అన్నారు. చేబ్రోలు, గొడవర్రు, గుండవరం, శేకూరు, శ్రీరంగపురం, తోట్లపాలెం గ్రామాల్లో గురువారం సామూహిక ఎలుకల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రోమోడయోలిన్ ఎలుకల మందును నూకలు, నూనెతో కలిపి రైతులకు అందించారు. రైతులు తమ పంట పొలాల్లోని ఎలుకలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఈ మందును వేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శివకుమారి, మస్తానమ్మ, చేబ్రోలు గ్రామసర్పంచి తోట నాగమల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఏఈవోలు సునీత, నాగశ్రీనివాసరావు, ఎంపీఈవోలు మాణిక్యారావు, సాల్మన్, వెంకటరెడ్డి, రమ్మ, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపిస్తే వైదొలుగుతా

- లేకుంటే రాజకీయాల నుంచి తప్పుకుంటారా?
- వైకాపా నాయకులకు వైస్‌ఛైర్మన్ ఆకుల సవాల్
- ఛైర్‌పర్సన్‌కు రాజీనామా పత్రం అందజేత

పొన్నూరు టౌన్: వైకాపా నాయకులు తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని లేదంటే వారు రాజకీయాల నుంచి తప్పుకోవాలని వైస్‌ఛైర్మన్ ఆకుల సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆరోపణలు నిరూపిస్తే పదవి నుంచి తప్పుకుంటానని ఆయన పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో వైస్‌ఛైర్మన్ మాట్లాడారు. వైకాపా నాయకులు చేసిన ఆరోపణలపై స్పందిస్తూ వైస్‌ఛైర్మన్ ఆకుల సాంబశివరావు తన రాజీనామా పత్రాన్ని ఛైర్‌పర్సన్‌కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే తన రాజీనామాను ఆమోదించాలని సూచించారు. శ్రీరంగపురం చానల్ అభివృద్ధి పనులు రూ. 1.20 కోట్ల టెండర్‌లో రూ. 2 కోట్ల అవినీతి జరిగిందని వైకాపా నాయకులు ఆరోపించారంటే వారి ఆరోపణల విలువ, వారి జ్ఞానం విలువ తెలియచేస్తుందన్నారు. తనపై రేషన్‌బియ్యం అక్రమాలకు పాల్పడిన కేసులు ఉన్నాయని చేసిన ఆరోపణలు సైతం నిరూపించాలని సవాల్ విసిరారు. అభివృద్ధి జరగటం ఇష్టం లేకే వైకాపా నాయకులు ఆరోపణల నాటకానికి తెరతీశారన్నారు. వైకాపా ప్రాతినిధ్యం వహించిన వార్డుల్లో రాజీనామాచేసి ఎన్నికలకు వెళదామని, ప్రజాతీర్పుకు అనుగుణంగా ముందుకు వెళదామని డిమాండ్ చేశారు. లోపాలను ఎత్తి చూపాలే కాని అల్లరి చేయటమే అజెండాగా వైకాపా నాయకులు ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు కౌన్సిల్ సమావేశాలే నిదర్శనమన్నారు. ఒక్కరోజుకూడా కౌన్సిల్‌లో వైకాపా నాయకులు ప్రజాసమస్యలపై చర్చించలేదని, రభస చేయటానికే చూశారని ఆరోపించారు. అభివృద్ధి విషయంలో రాజీలేకుండా ముందుకు సాగడమే తమ పార్టీ, నాయకుడు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ లక్ష్యమన్నారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



రాజీనామా పత్రాన్ని ఛైర్‌పర్సన్ హేమలతకు అందచేస్తున్న వైస్‌ఛైర్మన్ సాంబశివరావు

ప్రత్తిపాడు వార్తలు



ట్రైసైకిల్ పంపిణీ చేస్తున్న ఎంపీడీవో పి.బాలమ్మ

దాతలు స్ఫూర్తితో ముందుకు రావాలి

ప్రత్తిపాడు: సమాజాభివృద్ధిలో దాతలు పూర్తిగా ముందుకొచ్చినప్పుడే గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సాధ్యమవుతుందని ఎంపిడివో పి.బాలమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దాతలు అందించిన ట్రైసైకిల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నంతలో కొంత సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఏర్పడి పేదలను అదుకుంటున్నాయని, వ్యక్తిగతంగా తనకు ఉన్నంత దానిలో వృద్ధులకు చేయూత నందిస్తున్న రాజుపాలెంకు చెందిన కమ్మ నాగేమల్లేశ్వరరావును అభినందించారు. రాజపాలెం గ్రామాన్ని దత్తతకు తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఈవోపీఆర్‌డీ రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.

212 మంది రైతులకు బోనస్ పంపిణీ

వట్టిచెరుకూరు: పాల ఉత్పత్తులను ప్రోత్సహించడానికే రైతులకు బోనస్‌లు ఇస్తున్నట్లు సంగం డెయిరీ డైరెక్టర్లు మాకినేని బాబూజీ, దేవిరెడ్డి వెంకటసుబ్బయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రం వట్టిచెరుకూరులో 212 మంది రైతులకు రూ. 1,60,000 బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పాల పరిశ్రమ వెన్నుదన్నుగా చేయూత నిస్తుందన్నారు. అందులో భాగంగానే బోనస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ మాట్లాడుతూ రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సంగం డెయిరీ తన కార్యకలాపాలను నిర్వహిస్తోందన్నారు. వట్టిచెరుకూరు పాల సొసైటీ అధ్యక్షులు గుత్తా అంకమ్మ మాట్లాడుతూ మండలంలో పాల ఉత్పత్తిని పెంచడానికి పాలకవర్గ సభ్యులు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూట్ మేనేజర్ షేక్ మొహమ్మద్ హుసేన్, సొసైటీ కార్యదర్శి కుర్రా రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల అధ్యక్షుడిగా పూర్ణచంద్రరావు



కాకుమాను: కాకుమానుకు చెందిన టీడీపీ నాయకుడు నల్లమోతు పూర్ణచంద్రరావు పెదనందిపాడు ఎన్టీఆర్ సహకార ఎత్తిపోతల పథకం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా కొమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పర్చూరు బషీర్, డైరెక్టర్లుగా అబ్బయ్య, బాపయ్యచౌదరి, వెంకట్రావు, సింగయ్య నియమితులయ్యారు.

చెరువు ఆదాయం రూ. 4.32 లక్షలు

కాకుమాను: మండల పరిధి అప్పాపురంలో 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మంచినీటి చెరువులో 2017-18 చేపలు పట్టుకునేందుకు గురువారం వేలంపాట నిర్వహించారు. ఆదాయం రూ. 4.32 లక్షలు వచ్చిందని పంచాయతీ కార్యదర్శి జనార్ధనరాజు, సర్పంచి కొల్లా సామ్రాజ్యం ఒక ప్రకటనలో తెలిపారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు నివారిద్దాం

పెదనందిపాడు: ఒక్క టీకాతో రెండు వ్యాధులు నివారిద్దామని వైద్యాధికారి ప్రీతి అన్నారు. స్థానిక అశోక పాఠశాలలో గురువారం చిన్నారులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలు మధ్య వయస్సు గల పిల్లలు ఉన్న తల్లిదండ్రులు సమీప టీకా కేంద్రాలకు తీసుకువెళ్లి టీకాలు వేయించాలన్నారు. మండలంలో 16 గ్రామాల్లో 7800 మంది చిన్నారులు ఉన్నారని, వారిలో 4200 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌వో రమణానంద, అశోక పాఠశాల డైరెక్టర్ పోపూరి లక్ష్మీనారాయణ, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి ప్రీతి



టీకాలు వేస్తున్న వైద్యాధికారి ప్రీతి

సామరస్యానికి ప్రతీక గంధ మహోత్సవం

పొన్నూరు: హిందూ, ముస్లింల ఐక్యత, మత సామరస్యానికి గంధ మహోత్సవం ప్రతీకగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే, స్థానిక వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి వెంకటరమణ అన్నారు. గురువారం స్థానిక డఫ్‌పేటలోని ఇదార కమిటీ ఆధ్వర్యంలో శ్రీహజరత్ ఖ్వాజా బందనవాజ్ గేసూదరాజ్ షహబాజ్ బూలంద్ పర్వాజ్ స్మారకార్థం కడప 14 పీఠాధిపతి అయిన శ్రీహజరత్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీపుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టివుల్ ఖాదరి ఆశీస్సులతో భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని రావి ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ మత సామరస్యంతో మానవ సేవే మాధవ సేవగా భావించి పదుగురికి సేవలందించి దేవునిలో ఐక్యం చెందిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. ఇదార కమిటీ సౌజన్యంతో సుమారు నాలుగు వేల మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఇదార కమిటీ సభ్యులు పి.బాబూఖాన్, మొల్లా కరీమ్, మొల్లా సంధానీ, మొల్లా కరిముల్లా, షేక్ రినోబాబు, షేక్ అహ్మద్‌వలిలతోపాటు వైసీపీ నాయకులు షేక్ వాహిదుల్లా, చిగురుపాటి సుబ్బారావు, మందపాటి శేషగిరిరావు, బొనిగల వేణుప్రసాద్, షేక్ సుల్తాన్, షేక్ ఇనయతుల్లా, బొద్దులూరి రంగారావు, షేక్ షఫాయితుల్లా, నామా డేవిడ్, కృష్ణ, గేరా సుబ్బయ్య, గేరా సంజీవి, డక్కుమళ్ళ రవి, ఎండి.నాజర్, వార్డు కౌన్సిలర్లు, బోయిన శివ నాగరాజు, ఎం.విజయబాబు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ



అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ

కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి



బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న ఏవో ధనరాజ్

కాకుమాను: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలని స్థానిక ఎస్‌బీఐ, చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్‌ల అధికారులను మండల వ్యవసాయ శాఖ అధికారి ధనరాజ్ కోరారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్, చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంక్ మేనేజర్ సీహెచ్‌వీ సుబ్రహ్మణ్యం, ఏవో ధనరాజ్‌కు గురువారం పలు సూచనలు చేశారు. సాగు ధ్రువీకరణ పత్రాలు, కౌలు కార్డులు ఇచ్చిన భూ యజమాని బ్యాంక్‌లో రుణం తీసుకోకుండా ఉండాలని, యజమానికి కాని, కౌలుదారులలో ఒకరికి మాత్రమే రుణం ఇస్తామన్నట్లు తెలిపారు. రుణం కావాల్సిన రైతు ఇతర బ్యాంక్‌లలో రుణం లేదు అని ధ్రువీకరణ పత్రం రుణం ఇచ్చే బ్యాంక్‌లో ఇవ్వాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

● ఇద్దరికి గాయాలు

పొన్నూరు టౌన్: పచ్చలతాడిపర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సత్తెనపల్లికి చెందిన ఉదయభాస్కర్ స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం బాపట్ల సూర్యలంక బీచ్‌ని తిలకించి తిరిగి సత్తెనపల్లి వెళుతున్నాడు. ఈ క్రమంలో పచ్చలతాడిపర్రు వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ప్రమాదంలో ఉదయభాస్కర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరు యువకులకు స్వల్పగాయాలు కాగా 108లో చికిత్స నిమిత్తం పొన్నూరు ఆస్పత్రికి తరలించారు. రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడుబ్రోలు ఆస్పత్రికి తరలించారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ

పెదనందిపాడు: గుంటూరు నిర్మల హృదయం ఆశ్రమంలో గురువారం వృద్ధులకు టీడీపీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కొలసాని శ్రీనివాసరావు పండ్లు పంపిణీ చేశారు. జన్మదినోత్సవం సందర్భంగా పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు టీడీపీ నాయకులు, అభిమానులు దుశ్శాలువా, పూలమాలలతో ఆయనకు అభిందనలు తెలిపారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొలసాని శ్రీనివాసరావు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

భట్టిప్రోలు: మండల కేంద్రం భట్టిప్రోలులో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద యూటీఎఫ్ పతాకాన్ని ఎగురవేశారు. 1974 ఆగస్టు 10 తేదిన యూటీఎఫ్ ఆవిర్భవించిందని అప్పటి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు కలిగి ఉందని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు జీవీ సాంబశివరావు, బి రాంబాబు, మండలంలోని యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగుల చదువులపై ప్రభుత్వాల ఉదాశీన వైఖరి

ఎస్ఎఫ్ఐ రేపల్లె డివిజన్ కార్యదర్శి ఆర్య

రేపల్లె: ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునే పాఠశాలల, వసతి గృహాల అభివృద్ధిపై ఉదాసీన వైఖరితో ఉందని ఎస్ఎఫ్ఐ రేపల్లె డివిజన్ కార్యదర్శి బి.ఆర్య అన్నారు. గురువారం విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు పాఠశాలల బంద్ నిర్వహించి ప్రధాన వీధుల్లో విద్యార్థులు ర్యాలీ చేశారు. పాఠశాలలు, వసతిగృహాలకు దశలవారీగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలు, ఉపకార వేతనాలు, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలల పోకడలకు అడ్డుకట్ట వేయాలన్నారు. విద్యార్థులందరిని ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హేమంత్, అనీల్, వెంకటేశ్వరరావు, హేమసుందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలల బంద్ మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు

నిజాంపట్నంలో...

నిజాంపట్నం: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్‌కు మద్దతుగా గురువారం నిజాంపట్నంలో ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు సిద్దు, నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేయించారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు, పాఠశాలల వసతి గృహాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపకార వేతనాలు, కాస్మోటిక్ చార్జీలు పెండింగ్‌లో లేకుండా అందించాలన్నారు. బంద్‌కు మద్దతుగా నిజాంపట్నంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిజాంపట్నంలో పాఠశాలలో విద్యార్థులను బయటకు పంపిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ పాఠశాలలను మూసివేత దారుణం

చెరుకుపల్లి: ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేయటం దారుణమని ఎస్ఎఫ్ఐ రేపల్లె డివిజన్ కార్యదర్శి బి.ఆర్య అన్నారు. గత మూడు సంవత్సరాలుగా దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు చదువుకునే పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను ప్రభుత్వం దశలవారీగా రద్దు చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ నాయకులు మూసివేయించి బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆర్య మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఒక్కో యూనివర్సిటీకి వంద కోట్లు కేటాయించి అభివృద్ధి చేయాలని, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్ బాబు, సమీర్‌రెడ్డి, వీరాస్వామి, తరుణ్, బాలకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణా పశ్చిమడెల్టా ఉపాధ్యక్షుడు శరాబంది, నీటి సంఘాల అధ్యక్షులు

అభివృద్ధిని చూడలేకే

వైసీపీ నాయకుల అడ్డుపుల్లలు

కృష్ణా పశ్చిమ డెల్టా ఉపాధ్యక్షుడు శరాబందీ

రేపల్లె: అభివృద్ధిని చూడలేక అడ్డుపుల్లలు వేయాలని వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని కృష్ణా పశ్చిమ డెల్టా ఉపాధ్యక్షులు బి.శరాబందీ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా నదుల అనుసంధానం కార్యక్రమం చేపట్టి గోదావరి జలాలను కృష్ణా డెల్టా ప్రాంతానికి అందిస్తుంటే ఆ ప్రయోజనాలను చూసి వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా సాగునీటిని డెల్టాలో 14 లక్షల ఎకరాలకు సమృద్ధిగా అందిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జూలై నెలలో పట్టిసీమ ద్వారా సాగు నీటిని విడుదల చేసి రైతులకు కొంతమేర ఉపశమనం కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వందేనన్నారు. ఫలితంగా గతంలో కంటే అయిదు బస్తాలు అదనంగా రైతులు పండించి లబ్ధి పొందారన్నారు. ఈ యేడాది జూన్‌లోనే కాల్వలకు పట్టిసీమ ద్వారా సాగునీరు విడుదలచేసి సాగు ముమ్మరంగా సాగుతుంటే వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు పుడుతోందన్నారు. ముందస్తు ప్రణాళికతో పట్టిసీమను నిర్మించి దిగువ ప్రాంతాలకు సైతం సాగునీరు అందించి రైతులకు మేలు చేస్తుంటే దీనిపై మాజీ మంత్రి మోపిదేవి వెంకట రమణ రావు పట్టిసీమ ఒక మిథ్య అని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమన్నారు. పట్టిసీమ ద్వారా గత సంవత్సరంలో రైతులకు 2500 కోట్లు ఆర్థిక ఉపశమనం, ఈ యేడాది నాలుగువేల కోట్లు ఖర్చు రైతులకు ఆదా అవుతుందన్నారు. అభివృద్ధిని వైసీపీ నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు.

కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షుడు వీరవల్లి బసవ శంకరరావు, యార్లగడ్డ బుచ్చిరావు, కూచిపూడి మోహన్‌రావు, రాగం కల్యాణ్, యలవర్తి శివాజీ, జీవీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

257 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు



విద్యార్థినికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యురాలు రామలక్ష్మి, ప్రక్కన ప్రజాప్రతినిధులు

భట్టిప్రోలు: ప్రాణాంతకమైన తట్టు, పొంగు నుంచి చిన్నారులను రక్షించేందుకే టీకా మీజిల్స్ - రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయడం జరుగుతుందని వెల్లటూరు పీహెచ్‌సీ వైద్యురాలు సీహెచ్ రామలక్ష్మి అన్నారు. మండలంలోని పెసర్లంక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం 257 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా వ్యాక్సిన్‌ను వేయించాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం యోగానంద లక్ష్మీనరసింహాచార్యులు, హెల్త్ సూపర్‌వైజర్ జాలాది రవి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సినిమాగైడ్

శ్రీకృషా	గౌతమ్‌నంద
బసవేశ్వర	ఫిదా

'కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలి'

చెరుకుపల్లి: కాంట్రిబ్యూటరీ పెన్సన్ స్కీమ్ రద్దు చేయాలని ఏపీసీపీఎస్ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం మురళీమోహన్ అన్నారు. సెప్టెంబర్ ఒకటిన జరగనున్న మిలీనియం మార్చ్ గోడ పత్రికలను గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆయన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వల్ల రాష్ట్రంలో 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన 1,20,000 వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పనిభారం ఏ మాత్రం తగ్గించినప్పటికీ పెన్షన్ విధానంలో కోతలు విధించటంలో సీపీఎస్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటిన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య బాలికోన్నత పాఠశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించి సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు శ్యాముల్, రోశయ్య, పుల్లయ్య, బేబిసుజాత పాల్గొన్నారు.



మిలీనియం మార్చ్ గోడపత్రికలు విడుదల చేస్తున్న ఉద్యోగులు



ఎలుకల నివారణ మందును పంపిణీ చేస్తున్న మాచర్ల ఏడీఏ కబ్బిరెడ్డి, ఏవో వేణుగోపాల్

సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టాలి: ఏడీఏ

చెరుకుపల్లి, నిజాంపట్నం: పంట పొలాల్లో ఎలుకలు అధికంగా ఉండటంతో పంటనష్టం జరిగి దిగుబడులు తగ్గుతాయని ప్రత్యేక అధికారి, మాచర్ల ఏడీఏ బి.కబ్బిరెడ్డి అన్నారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహికంగా రైతులందరూ ఎలుకల మందు పెట్టినట్లయితే నిర్మూలనా శాతాన్ని అధికంగా పొందవచ్చన్నారు. బ్రోమోడయూనాన్ ఎలుకల నివారణ మందును వ్యవసాయ శాఖ వారు ఉచితంగా అందిస్తారన్నారు. రైతులు బియ్యం, నూకలు, వంటనూనెలో మందును కలిపి 2-3 సెం.మీ లోతులో ఎలుక కన్నంలో మందు మిశ్రమం ప్యాకెట్‌ను వేయాలన్నారు. ఏరోజు కలిపిన మందును ఆరోజు మాత్రమే వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వేణుగోపాల్, ఏఈవోలు తిరుపతమ్మ, పావని, లక్ష్మీప్రసన్న, శ్రీగౌతమి, ఎంపీఈవోలు నరేంద్ర, నరేష్, దివ్యశ్రీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఏవో ఆదాంబాబు, మాజీ సర్పంచ్ మోపిదేవి హర్‌నాథబాబు, ఏఈవోలు వంశీ, జాన్‌బీ, సుధీర్, ఎంపీఈవోలు భాగ్యశ్రీ, వెంకట రమణ, గోపి పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

సత్తెనపల్లి: ప్రైవేటు విద్యాసంస్థల్లో దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ వసతిగృహాల మూసివేతను నిలిపివేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌లో పాల్గొన్న సంఘాల నాయకులు మాట్లాడుతూ సేల్ ఫైనాన్స్ ఇండిపెండెంట్‌లో స్కూల్ యాక్ట్-17ను రద్దు చేయాలన్నారు. విద్యార్థుల స్కాలర్‌షిప్పును వెంటనే పెంచాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెండిం గ్ స్కాలర్ షిప్పు, రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. సమగ్ర చట్టాన్ని తేవాలన్నారు. ప్రభుత్వమే విద్యాసంస్థలను ఏర్పాటుచేసి కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందరికి హక్కుగా అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని కార్పొరేట్ సంస్థలకు ఇవ్వటాన్ని నిలిపివేయాలన్నారు. అన్ని విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. బంద్‌లో నాయకులు కంభాల ఆనంద్, బేతంచర్ల కళ్యాణ్, నాగుర్, పవన్, అజయ్, బీ రవి, అనుముల కృష్ణచైతన్య, ఎస్‌కే కరిష్మా, జి.ప్రదీప్, ఏ రమేష్, కిరణ్, వెంకటేష్, మల్లిఖార్జునరావు, గోపీనాయక్, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినతిపత్రాన్ని తహసీల్దార్ శంకరబాబుకు అందించారు.

కొర్రపాడులో ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరి మృతి

మేడికొండూరు: మండలంలోని కొర్రపాడు గ్రామంలో గుంటూరు-సత్తెనపల్లి రహదారిలో గురువారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని ఇదే గ్రామానికి చెందిన చట్టు ఆంజనేయులు (48) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పిడుగురాళ్ల నుంచి గుంటూరు వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు కొర్రపాడు వద్ద టీవీఎస్ మోపెడ్‌పై వెళుతున్న ఆంజనేయులును ఢీకొట్టింది. ప్రమాదంలో ఆంజనేయులుకు తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కొద్ది సేపటికే మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడున్నాడు. కేసును మేడికొండూరు పోలీసులు నమోదు చేశారు. ఇదిలా ఉండగా గతంలో ఉన్న స్పీడు బ్రేకర్‌ను ఇటీవల తొలగించారని, దీని కారణంగా కొర్రపాడు చలివేంద్రం వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

చంద్రన్న బీమా పథకం వరం

టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు

రెంటపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): సాధారణ, ప్రమాద మరణమైనా మృతుడి కుటుంబానికి చంద్రన్నభీమా పథకం ఆర్థికంగా తోడ్పాటునందిస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు అన్నారు. మండలంలోని రెంటపాళ్ళలో అనారోగ్యంతో మృతిచెందిన ఏకుల నరేష్ కుటుంబ సభ్యులకు గురువారం చంద్రన్నభీమా ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి తండ్రి యలమందకు మక్కపాటి రామచంద్రరావుతో పాటు ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మక్కపాటి భాస్కర్, ఈఓపీఆర్‌డీ వెంగళరావు, వీఆర్వో మస్తాన్, సీసీ వెంకటరెడ్డి, యానిమేటర్ రాధాకుమారి, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, భీమా మిత్ర రోజీ తదితరులు ఉన్నారు.

బస్సు చైతన్య యాత్ర

సత్తెనపల్లి: అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 16 వ తేదీ శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం నుంచి బస్సు చైతన్యయాత్ర ప్రారంభమౌతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టిన్ తెలిపారు. గురువారం ఆయన సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సెప్టెంబర్ 15 వరకు యాత్ర కొనసాగుతుందన్నారు. అనంతపురం జిల్లా హిందూపురం వరకు బస్సుయాత్ర కొనసాగుతుందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ బస్సు యాత్రను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు కంభాల శ్రీనివాస్, జీ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ముప్పాళ్ళ: మండలంలోని నార్నెపాడు ప్రభుత్వ పాఠశాలల నుంచి బదిలీపై వెళ్ళిన నలుగురు ఉపాధ్యాయులను ఎంపీపీఎస్‌లో గురువారం సహ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు రావిపాటి దేవేంద్రరావు పాల్గొన్నారు. జీ శ్రీనివాసరావు, డీ మరియరాజు, సీహెచ్ హనుమంతరావు, డేగల రాంబాబు తదితరులను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులను సన్మానించిన వారిలో హెచ్ఎం జీ ప్రకాషరావు, ఉపాధ్యాయులు పాపారావు తదితరులు ఉన్నారు.

అయ్యోమెట్రిక్


బయోమెట్రిక్ వేస్తున్న ఉపాధ్యాయుడు

పలు పాఠశాలల్లో సక్రమంగా అమలుకాని బయోమెట్రిక్


సత్తెనపల్లి: పాఠశాల విద్యలో పారదర్శకతతో పాటు సమయపాలన పాటించని ఉపాధ్యాయులకు చెక్ పెట్టే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ కేవలం ప్రకటనలకే పరిమితమైంది. అమలు అంతంతమాత్రంగానే ఉంటోంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి బయోమెట్రిక్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుశాతాన్ని బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయాల్సి ఉంది. తద్వారా ప్రతిరోజూ సక్రమంగా నిర్ణీత సమయానికి విధులకు హాజరై ఉపాధ్యాయులు పాఠాలు చెబుతారని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో సత్తెనపల్లి ప్రాంతంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు బయోమెట్రిక్ యంత్రాలను మండలాలవారీగా సరఫరా చేసి ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో బయోమెట్రిక్ విధానం అమలు కావటంలేదు. 75 శాతం హైస్కూళ్లలో అమలవుతుండగా కేవలం 60 శాతం మాత్రమే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలవుతోంది. సర్వర్, నెట్‌వర్క్ ఇబ్బందులతో ఈ విధానాన్ని అమలు చేయటంలో సమస్య ఏర్పడుతోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. సమయానికి బయోమెట్రిక్ వేయకపోతే సంబంధిత ఉపాధ్యాయుడు రెడ్ జోన్‌లోకి వెళతారు. నెలలో ఈ విధంగా మూడుసార్లు రెడ్‌జోన్‌లోకి వెళితే సాధారణ సెలవుగా నమోదవుతుంది. ఐదుసార్లు రెడ్‌జోన్లు నమోదైతే మెమో జారీచేస్తారు. పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులు తిరిగి సాయంత్రం కూడా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. అయితే ప్రధాన సర్వర్ పనిచేయటంలో అవరోధాలు ఏర్పడటంతో ఖచ్చితంగా సమయంలో అటెండెన్స్ నమోదుకావటంలేదని, ఫలితంగా పాఠశాలకు హాజరైన సమయానికి హాజరు నమోదు చేయలేకపోతున్నామంటూ పలువురు ఉపాధ్యాయులు వాపోతున్నారు.

బదిలీ ఉపాధ్యాయుల నమోదు ఎలా..

బయోమెట్రిక్ అమలు విధానంలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవటం సమస్యగా మారుతోంది. బదిలీ అయిన వారి వివరాలను ప్రధాన సర్వర్‌కు అనుసంధానించాల్సి ఉంది. ఆ దిశగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టలేదని తెలుస్తోంది. ప్రస్తుతం బయోమెట్రిక్ విధానంలో ఉపాధ్యాయుల హాజరు తీసుకోవటం కొంత సమస్యగా మారింది. మరోవైపు రూరల్ గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్య పేరుతో బయోమెట్రిక్ విధానం అమలుకావటంలేదు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టే సమయంలో ఎదురవుతున్న అవరోధాలను విజయవంతంగా ఎదుర్కొని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నిబంధనల మేరకే చవితి వేడుకలు

రూరల్ సీఐ కోటేశ్వరరావు



సత్తెనపల్లి: నిబంధనలు పాటించటం ద్వారా వినాయకచవితి వేడుకలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సత్తెనపల్లి రూరల్ సీఐ కోటేశ్వరరావు సూచించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీసుశాఖకు సహకరించాలన్నారు. వినాయకచవితి పండుగ నేపథ్యంలో ఆయన నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సత్తెనపల్లిరూరల్, ముప్పాళ్ళ, క్రోసూరు, అచ్చంపేట మండలాల్లోని నిర్వాహకులు నిబంధనలను పాటించాలన్నారు. ప్రతిమలు ఏర్పాటు చేయాలంటే నిర్వాహకులు ముందుగా సంబంధిత పోలీసు స్టేషన్లలో దరఖాస్తులు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ ప్రతిమల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, మైక్ వినియోగం నిమిత్తం సంబంధిత డీఎస్పీ అనుమతి తప్పనిసరన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా మండపాలు, ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం, జూదం, రికార్డింగ్ డ్యాన్స్ తదితర కార్యకలాపాలు మండపాల పరిసరాల్లో చేపట్టరాదన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ఆ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాక్స్ తరహా స్పీకర్లనే మండపాల్లో ఏర్పాటు చేసుకోవాలన్నారు.

పాత ధరలకే పప్పులు

జీఎస్టీ భారంలేకున్నా తగ్గని ధరలు

సత్తెనపల్లి: కేంద్ర ప్రభుత్వం పప్పుదినుసులపై వస్తు సేవల పన్నును మినహాయించినా వ్యాపారులు పాత ధరలకే విక్రయిస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చి రెండు నెలలు గడిచినా పన్నుల విధానంపై వినియోగదారులకు అవగాహన కలగటంలేదు. దీంతో సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, ముప్పాళ్ళ, పెదకూరపాడు మండలాల్లోని పలు వ్యాపారులు అధిక ధరలకు పప్పులు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జీఎస్టీ అమల్లోకి రాకముందు పప్పులపై రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి, దిగుమతి చేస్తే మరో 2 శాతం పన్నుతో పాటు మార్కెట్ కమిటీలకు ఒక శాతం మొత్తం 8 శాతం పన్నులు విధించేవారు. కానీ జీఎస్టీ అమలు తర్వాత మార్కెట్ ఒక శాతం పన్ను అమలుతప్ప మిగతా ఎలాంటి పన్నులు విధించటంలేదు. దీంతో ధరలు అమాంతంగా దిగి రావాల్సి ఉంది. అయితే జీఎస్టీ గురించి సామాన్య ప్రజలకు అంతగా తెలియకపోవటంతో వ్యాపారులు అందినకాడికి దోచుకుంటున్నారు. దీనివల్ల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందటంలేదు. వినియోగదారులను నిలువునా వ్యాపారులు దోపిడీచేస్తున్నా అధికార యంత్రాంగం చోద్యం చూస్తున్నదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఆఫీసర్స్ వాయిస్

75 శాతం సబ్సిడీపై షుగర్‌గ్రేడ్ విత్తనాలు

కొమెరపూడి పశువైద్యాధికారి నాగేశ్వరరావు



సత్తెనపల్లిరూరల్: పశు సంవర్ధకశాఖ ద్వారా ప్రభుత్వం పశు పోషకులకు 75 శాతం సబ్సిడీపై షుగర్‌గ్రేడ్ విత్తనాలను అందిస్తుందని కొమెరపూడి పశువైద్యాధికారి నాగేశ్వరరావు తెలిపారు. దీని అసలుధర కేజి రూ.420 కాగా రైతులకు రూ.85 కు అందిస్తామన్నారు. ఇది పచ్చిమేతగాను, మాగుడుగడ్డిలా నిల్వ ఉంచుకొని పశువులకు వేసుకోవచ్చన్నారు. ఈ గడ్డి పంచదారలా తియ్యగా ఉంటుందని, పాల ఉత్పత్తి పెరగటమేకాక ఆరోగ్యపరంగా పశువుకు మేలు చేస్తుందన్నారు. మామూ లు జొన్న విత్తనాలకంటే ఈ షుగర్‌గ్రేడ్ గడ్డిరకం విత్తనం అధిక దిగుబడి ఇస్తుందన్నారు. నాలుగు నుంచి 5 కోతల వరకు పంట వస్తుందన్నారు.

అవి బోరు బ్లాస్టింగ్‌లు కావు

క్వారీ యాజమానుల సంఘం అధ్యక్షుడు వీరయ్య



మేడికొండూరు: తాము గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న డీప్ హోల్ బ్లాస్టింగ్‌లపై కొందరు అపోహలు సృష్టిస్తున్నారని జిల్లా క్వారీ యాజమానుల సంఘం అధ్యక్షుడు లావు వీరయ్య స్పష్టం చేశారు. పేరేచర్లలో గురువారం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిరంగిపురం ప్రమాద సంఘటన అనంతరం అధికారులు ఇచ్చిన అనుమతి మేరకే డీప్ హోల్ బ్లాస్టింగ్ దానినే కంట్రోల్ బ్లాస్టింగ్ అని కూడా అంటారని చెబుతూ అవి ఎంతమాత్రం బోరు బ్లాస్టింగ్‌లు కానే కావని, అపోహలు విడనాడాలని కోరారు. ఈ బ్లాస్టింగ్ వల్ల గాలిలో కలిసే దుమ్ము ధూళి శాతం అతి తక్కువగా ఉంటుందని, భూ ప్రకంపనల స్థాయి కూడా నామ మాత్రంగా ఉంటుందని చెప్పారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని దాని వల్ల పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా బ్లాస్టింగ్ చేయవచ్చునని వివరించారు. డీప్ హోల్ బ్లాస్టింగ్‌లు క్వారీ యాజమాని పర్యవేక్షణ ఉండదని, సేఫ్టీ మైన్స్ శాఖ తరపును మైన్ మేట్, క్లాస్ 1 అధికారులను నియమించారని, వారి పర్యవేక్షణలోనే బ్లాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. కలెక్టర్‌తో జరిగిన పలు సమావేశాలలో బెంచ్ కటింగ్ విధిగా చేయాలని ఆదేశించారన్నారు. బెంచ్ కటింగ్ చేయాలంటే ఈ తరహా బ్లాస్టింగ్‌లు ఉత్తమమని నిర్ధారించిన తరువాతనే అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. కొందరు కావాలనే బోరు బ్లాస్టింగ్‌లుగా ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని వాటిని నమ్మవద్దని వీరయ్య విజ్ఞప్తి చేశారు.

ఐదు తరగతులు.. విద్యార్థులు ఐదుగురు..

ఉపాధ్యాయుడు ఒక్కరే

అధ్వాన్నంగా మరుగుదొడ్లు


అధ్వానంగా ఉన్న మరుగుదొడ్డి




పాఠశాలకు హాజరైన ఐదుగురు పిల్లలు

సత్తెనపల్లి: మండలంలోని రామకృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారు. ఈ పాఠశాలలో ఐదు తరగతులు నిర్వహించాల్సి ఉంది. ఐదు తరగతులకు మొత్తం విద్యార్థులు తొమ్మిది మంది కాగా వీరిలో గురువారం హాజరైంది మాత్రం ఐదుగురు. పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు చెత్త, చెదారంతో నిండిపోయి అధ్వానంగా ఉన్నాయి. మరుగుదొడ్లలో వ్యర్థాలు నిండిపోయి ఉన్నాయి. తలుపులు విరిగిపోయి ఉన్నాయి. సంబంధిత అధికారులు ఈ పాఠశాలలోని సమస్యలపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వర్షం వస్తే నిర్వహణ ఇబ్బందే



సత్తెనపల్లి: మండలంలోని కంటెపూడి యూపీ పాఠశాల పాత భవనంలో మూడు గదులు శ్లాబ్ పైపెచ్చులు ఊడుతున్నాయి. వర్షం వస్తే ఈ మూడు గదుల్లో కురుస్తోంది. వర్షం ఎక్కువగా వస్తే తరగతులు నిర్వహించటం కూడా ఇబ్బందే. మూడు గదుల్లో రెండు గదుల్లో తరగతులు, ఒక గదిలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. మరో 3 గదుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నారు. మొత్తం 94 మంది విద్యార్థులకు గాను హాజరుశాతం 70 మాత్రమే ఉంది. పాఠశాలకు పూర్తి స్థాయిలో ప్రహరీగోడ లేదు. సదరు అధికారులు పాఠశాలపై దృష్టిసారించి సమస్యలపై పరిష్కరించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

కంటెపూడి యూపీ పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడుతున్న దృశ్యం





ప్లాస్టిక్ పతాకాలను ఉపయోగించరాదు...

సత్తెనపల్లి: భారతదేశ జాతీయ పతాక కోడ్- 2002ను అనుసరించి పేపర్, ప్లాస్టిక్ ఇతర పదార్థాలతో చిన్నసైజు జాతీయ పతాకంను తయారుచేయుట, ఉపయోగించడాన్ని ప్రభుత్వం నిషేధించిందని మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘ పరిధిలోని కళాశాలలు, పాఠశాలలు, నాలుగు రోడ్ల కూడళ్ళు, ఇతర ప్రదేశాల్లో అటువంటి జాతీయ పతాకాలను ఉపయోగించుట, షాపుల్లో విక్రయించుట పూర్తిగా నిషేధించబడిందన్నారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, వ్యాపార సంస్థలు పూర్తిగా సహకరించాలన్నారు. ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

స్థానిక ఫిరోజి మందిర సమీపంలో కొలువుతీరిన త్రిశక్తి దుర్గాపీఠం 11వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 నుంచి 13 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పీఠాధిపతి వై హనుమంతరావు, ధర్మకర్త పీ లక్ష్మీ గురువారం విలేకరులకు తెలిపారు. మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

ముప్పాళ్ల: వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఈఓపీఆర్‌డీ ఏవీవీ కుమారి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని మురుగుకాల్వల్లో పూడికతీత పనులను చేపట్టి బావుల్లో క్లోరినేషన్ పనులను చేయాలన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శరవేగంగా బ్రిత్ సర్వే

సత్తెనపల్లిరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీరాజ్ ఇన్ఫర్‌మేటిక్ సిస్టం (బ్రిత్) సర్వే శరవేగంగా జరుగుతోంది. ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, సిబ్బంది ఇంటింటికి వెళ్ళి పొడవు, వెడల్పు కొలతలను తీసుకొని బ్రిత్ యాప్ లో నమోదుచేస్తున్నారు. వీటిని బట్టే సదరు ఇంటిపన్ను వస్తుందని కార్యదర్శులు చెబుతున్నారు. తద్వారా ఇంటిపన్ను పారదర్శకంగా అమలవుతుందన్నారు.

ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు

సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లి ప్రాంతంలో ఉన్న సుద్దబాయిడొంకలో గల స్థలంలో మున్సిపల్ కమిషనర్ బీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది గురువారం 'ఇది ప్రభుత్వ స్థలం' అని బోర్డు ఏర్పాటు చేశారు. ఈ స్థలాన్ని ఎవరు ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో గృహిణి మృతి

గుంటూరు (సంగడిగుంట): నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విద్యాలయ క్వార్టర్స్‌లో నివాసం ఉండే చుట్టు ప్రసన్న(32) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. కంచికచర్లకు చెందిన ఈమెకు 13 ఏళ్ల క్రితం సత్తెనపల్లికి చెందిన వెంకటేశ్వర్లుతో వివాహం కాగా ఇద్దరు పిల్లలు. వెంకటేశ్వర్లు రైల్వేలో ఉద్యోగం చేస్తుంటాడు. విధుల నిమిత్తం గురువారం కడపలో ఉన్నారు. వెంకటేశ్వర్లు తల్లికి, ప్రసన్నకు గురువారం వివాదమైంది. ఈ నేపథ్యంలో ఇంటిలో ఉరి వేసుకున్నట్లు ప్రసన్న అత్త తెలిపింది. వెంటనే జీజీహెచ్‌కు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ప్రసన్న సోదరులు జీజీహెచ్‌కు చేరుకొని మృతిపై అనుమానాలు వ్యక్తం చేసి పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మూడు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్

ముప్పాళ్ల: మండలంలోని మూడు గ్రామాల్లో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ శ్రీజ్యోతి తెలిపారు. తొండపి, దమ్మాలపాడు, గోళ్ళపాడు గ్రామాల్లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశామన్నారు. 1768 మంది విద్యార్థులకు గాను 1598 మందికి వేసినట్లు తెలిపారు. మొత్తం 90 శాతం వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రమణారావు, హెల్త్ సూపర్‌వైజర్లు పీటర్‌డామియేన్, భూపాల్‌రెడ్డి, సరోజినిదేవి తదితరులు పాల్గొన్నారు.

765 మంది ఎంఆర్ టీకాలు..

సత్తెనపల్లిరూరల్: మండలంలోని వెన్నాదేవి, కంకణాలపల్లి, గుడిపూడి, గుజ్జర్లపూడి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఫణిదం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఆరోగ్య సిబ్బంది ఆయా పాఠశాలలకు వెళ్ళి విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. 870 మంది పిల్లలకు టీకాలు వేయాల్సి ఉండగా 765 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు పెండెం మణిరావు, జీ రాణి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చుక్కల భూములకు 15 అర్జీలు

సత్తెనపల్లిరూరల్: వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో గురువారం చుక్కల భూముల గ్రామసభ జరిగింది. సత్తెనపల్లికి సంబంధించి 10.25 ఎకరాల విస్తీర్ణానికి రైతుల వద్ద నుంచి 12, వడ్డవల్లికి సంబంధించి 4.25 ఎకరాల విస్తీర్ణానికి మూడు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ శంకరబాబు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగేశ్వరరావు, విఆర్వో నరసింహారావు (స్వామి), రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

టాటా ఏస్‌ని ఢీకొన్న కారు

ఒకరికి తీవ్ర గాయాలు

పాకాలపాడు(సత్తెనపల్లిరూరల్): టాటా ఏస్‌ని కారు ఢీకొనటంతో డ్రైవర్‌కు గాయాలైన సంఘటన మండలంలోని పాకాలపాడు వద్ద గురువారం జరిగింది. క్రోసూరుకు చెందిన ఆది శ్రీను తన టాటా ఏస్ వాహనంపై సత్తెనపల్లి వస్తుండగా క్రోసూరు వైపు వెళ్తున్న కారు పాకాలపాడు వద్దకు రాగానే ద్విచక్రవాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న టాటా ఏస్‌ని ఢీకొంది. ప్రమాదంలో రెండు వాహనాల ముందు భాగాలు పూర్తిగా దగ్ధమవగా టాటా ఏస్ డ్రైవర్ ఆది శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. అతనికి కాలు విరిగింది. కారులో ఎయిర్‌బెలూన్లు తెరుచుకోవటంతో కారులో ఉన్నవారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం సత్తెనపల్లిలోని వైద్యశాలకు తరలించారు. సంఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నజీర్‌బేగ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పొన్నూరు టౌన్: పచ్చలతాడిపర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. సత్తెనపల్లికి చెందిన ఉదయభాస్కర్ స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై గురువారం బాపట్ల సూర్యలంక బీచ్‌ని తిలకించి తిరిగి సత్తెనపల్లి వెళుతున్నాడు. ఈ క్రమంలో పచ్చలతాడిపర్రు వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ప్రమాదంలో ఉదయభాస్కర్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరు యువకులకు స్వల్పగాయాలు కాగా 108లో చికిత్స నిమిత్తం పొన్నూరు ఆస్పత్రికి తరలించారు. రూరల్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. మృతదేహాన్ని నిడుబ్రోలు ఆస్పత్రికి తరలించారు.

వరాహాల.. వీర విహారం

- పట్టణంలో తగ్గని సంచారం
- పట్టివేత నామ మాత్రమే
- ఇళ్ల మధ్య రోత చేస్తున్నవైనం



చంద్రబాబునాయుడు కాలనీలో ఇష్టారాజ్యంగా..





స్వరాజ్ టాకీస్ వద్ద రోత చేస్తున్న గుంపు, ముత్తింశెట్టిపాలెంలో ఇళ్ల మధ్య సంచరిస్తున్న వరాహాలు

తెనాలి రూరల్ : పట్టణంలో వరాహాల సంచారాన్ని తగ్గించేందుకు పురపాలక సంఘం ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. వరాహాలను ఆరుబయట తిరగనీయవద్దని వాటి యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేసినా వారు పెడచెవిన పెడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదు. బహిరంగ ప్రదేశాలలో సంచరించే వరాహాలను పట్టించేందుకు కడప నుంచి ప్రత్యేకంగా కొందరిని పిలిపించారు. సుమారు 10 మంది వలల ద్వారా పట్టేందుకు ప్రయత్నిస్తుండగా వరాహాల యజమానులు వాటిని తరిమే పనిలో నిమగ్నమవుతున్నారు. పట్టేవారు పది మంది.. పట్టకుండా తోలేవారు 20 మందిలా పరిస్థితి తయారైంది. ఇళ్ల మధ్యలో నీరు నిలిచిన బురద ప్రాంతంలో వరాహాలను పట్టేందుకు వలలు వేస్తున్నారు. వాటి యజమానులు తోలి వేయడం తంతుగా మారడంతో పట్టేందుకు అవరోధంగా మారింది. పట్టేవారు నామమాత్రంగా అవకాశం ఉన్నవాటిని మాత్రమే పట్టగలిగారు. వరాహాలు పట్టే వాహనం కన్నా ముందుగా వాటి యజమానులు ద్విచక్ర వాహనాలపై వెళ్లి వాటిని తరిమే ప్రయత్నం చేస్తున్నారు. పురపాలక సంఘం వారు వరాహాలు నిర్మూలించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు వార్డు పర్యటనల సమయంలో కూడా వరాహాల యజమానులను హెచ్చరించిన సందర్భాలున్నాయి. ప్రత్యామ్నాయంగా ఉపాధి కావాలంటే వివిధ వృత్తులలో అవకాశంతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని చెప్పినా ఫలితం కానరావడం లేదు. కొంతకాలం క్రితం వరాహాల యజమానులతో స్వయంగా ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా సమావేశం ఏర్పాటు చేసి బహిరంగ ప్రదేశాలలో తిరగకుండా చూడాలని కోరారు. అయినా వరాహాల సంచారం మరలా పెరిగింది. చెత్తకుప్పల వద్ద, రోడ్లపై నానా రోత చేస్తున్నాయి. ఇళ్ల మధ్య సంచరించడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో వరాహాల దెబ్బకు ఎక్కడ వ్యాధుల బారిన పడతామోనని భయపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వరాహాలను పూర్తి స్థాయిలో నివారించాలని, ఊరి బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దళిత క్రైస్తవుల నిరసన ర్యాలీ



నిరసన ర్యాలీ చేస్తున్న దళిత క్రైస్తవులు

తెనాలి రూరల్ : దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ నవ దళిత క్రైస్తవ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సుద్దపల్లి నాగరాజు, బిషప్ పాముల ఐజయ్య తదితరులు క్షీరాభిషేకం చేశారు. ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం సమర్పించారు. నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం దళిత క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఐజయ్య మాట్లాడుతూ దివంగత సీఎం రాజశేఖర రెడ్డి దళిత క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని పార్లమెంట్‌లో బిల్లు పెట్టేం దుకు కృషిచేసినా అది మరుగున పడిపోయిందని అన్నారు. కార్యక్ర మంలో సమితి సభ్యులు వేమూరి చెంచయ్య, అక్కిదాసు కిరణ్, జక్రయ్య, అబ్రహం, మన్నవ ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



బంద్‌లో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

తెనాలి క్రైం : వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ గురువారం పట్ట ణంలో విజయవంతమైంది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.మనోజ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ తెనాలి కన్వీనర్ ఎం.కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకులు బంద్ పర్యవేక్షించారు. పాఠశాలల యజ మానులు బంద్‌కు సహకరించారు. ప్రభుత్వం బంద్ జరగకుండా విశ్వ ప్రయత్నాలు చేసినట్లు నాయకులు ఆరోపించారు. విద్య ప్రైవేటీకరణ ను ప్రోత్సహించడం మానుకోవాలని, వసతి గృహాల్లో మెస్ చార్జీలు, ఉపకార వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్‌కళ్యాణ్, కాళీకృష్ణ, రాకేష్, ధర్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు క్రాంతి, రాజేష్, అఖిల్, సతీష్ పాల్గొన్నారు.

జీవో అమలుపై పునరాలోచించాలి

తెనాలి రూరల్ : పారిశుధ్య కార్మికుల పొట్ట గొట్టి బడా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చే జీవో 279 అమలుపై ప్రభుత్వం పునరాలోచించాలని పారిశుధ్య కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామచంద్రయ్య డిమాండ్ చేశారు. స్థానిక మారీసుపేటలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు వేతనాలు పెంచేందుకు నిధులు లేవని చెప్పే ప్రభుత్వం పెద్ద పెద్ద సంస్థలకు కోట్లాది రూపాయలు ఏ విధంగా ఇస్తుందో సమాధానం చెప్పాలన్నారు. సీఐటీయూ నాయకుడు మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని ప్రైవేట్ వ్యక్తుల చేతికి అప్పగించడం శ్రేయస్కరం కాదని ఆరోపించారు. కార్యక్రమంలో మంగళగిరి పద్మ, మంద్రు మరియమ్మ, సుధాకర్, జయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి మంచినీటి కుళాయి కనెక్షన్
చైర్మన్ పెండేల వెంకట్రావు

తెనాలి రూరల్ : పట్టణంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేలా ప్రణాళికా సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు తెలి పారు. స్థానిక 12వ వార్డులో గురువారం కౌన్సిలర్ గుమ్మడి రాంబాబు, కమిషనర్ శకుంతల తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. చినరావూరు డొంకరోడ్డు, పెదకాకాని, రైస్ కాలనీ, రాజుల కాలనీ, బాలాజీనగర్ తదితర ప్రాంతాలలో ఆయన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రైస్ కాలనీలో రోడ్లు పల్లంగా ఉండటంతో వర్షం వచ్చినప్పుడు రోడ్డుపై నీరు నిలిచి దోమల విపరీతంగా పెరిగిపోతున్నాయని స్థానికులు తెలిపారు. చినరావూరు డొంకరోడ్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని, కమ్యూనిటీ హాలును పరిశీలించారు. రోడ్లు మెరక పెంచేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రైస్ కాలనీ శివారు ప్రాంతం లో ఖాళీ స్థలాలలో మొక్కలతో అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. వాటిని జేసీబీతో శుభ్రం చేయించనున్నట్లు తెలిపారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ చినరావూరు డొంకలో ప్రభుత్వ భవనాన్ని అంగన్‌వాడీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించి పట్టణాన్ని స్వచ్ఛ తెనాలిగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు యక్కల శ్రీమన్నారాయణ, శాఖమూరి కొండయ్య, అజయ్‌బాబు, టీపీబీవో శారద తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు

భట్టిప్రోలు : ఎలుకల నిర్మూలన సమర్థంగా నివారించేందుకు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని ఏడీఏ వెంకటేశ్వర్లు తెలిపారు. సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెదపులివ్రరు, రాచూరు, ఓలేరు గ్రామాలలో గరువారం బ్రోమోడయోలిన్‌ను పంపిణీ చేశారు. అనంతరం విషపు ఎర తయారీ విధానాన్ని ఆయన వివరించారు. కార్యక్రమాలలో ఏఓ చుక్కా విజయ్‌రాజ్, ఏఈఓలు పినపాటి మురళి, డి. మాధవి, కె.ప్రియాంక, ఎంపీఈఓలు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెనాలి రైతు బజారులో
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-37, వంకాయ-22, బెండ-14, మిర్చి- 27, కాకర-14, బీర-14, క్యాబేజి- 20, క్యారెట్-54, దొండ-12, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-33, గోరుచిక్కుడు-24, దోస-12, సొర-07, పొట్ల-5, అరటి(1)-5, చామ-26, పెద్దచిక్కుడు-34, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 30, కీర-26, బీన్స్-56, క్యాప్సికం-52, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5.00 గంటలకు అభిషేకం, 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమాగైడ్

పెమ్మసాని- ఇదేం దెయ్యం , **స్వరాజ్-** నక్షత్రం , **వీనస్-** దువ్వాడ జగన్నాథం, **గెయిటీ** - బాడీగార్డ్, **ప్రియ- ఫిదా**, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - గండికోట రహస్యం **లక్ష్మి-** లై, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** అవంతిక

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

బైక్‌ను ఢీకొట్టిన కారు

తెనాలి క్రైం : బైక్‌పై వెళుతున్న అక్క, తమ్ముడిని వెనక నుంచి వస్తున్న కారు ఢీకొంది. మహిళ గాయాల పాలయిన ఘటన గురువారం అంగలకుదురులో చోటుచేసుకుంది. తాలూకా హెడ్‌కానిస్టేబుల్ వివరాల ప్రకారం.. చుండూరు ఏటీ నగర్‌కు చెందిన దేవరకొండ బాబు తెనాలి వచ్చాడు. బైక్‌పై తన సోదరి పాలపర్తి సామ్రాజ్యంను గుంటూరుకు తీసుకువెళుతున్నాడు. అంగలకుదురు బరోడా బ్యాంకు ఎదురు కారు ఢీకొంది. స్థానికుల సమాచారంతో బాధితులను గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు నడిపే వారిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

16 నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె



తెనాలి టౌన్ : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్న డిమాండ్‌తో గ్రామీణ తపాలా ఉద్యోగులు ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు ఉద్యోగుల సంఘం తెనాలి డివిజన్ కార్యదర్శి మేడా ఏసు తెలిపారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల స్థితిగతులపై అధ్యయనం చేసిన కమలేష్ చంద్ర రిపోర్టును అమలు చేయకుండా, గ్రామీణ ఉద్యోగుల పట్ల కేంద్రం వివక్షత చూపుతుందని ఆరోపించారు. సమ్మెలో యూనియన్లకు అతీతంగా ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బి.కిరణ్ కుమార్, ఆర్.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, హరిప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త శివకుమార్



కొల్లిపర : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని నెరవేర్చలేదని వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం మున్నంగి పాలకేంద్రం బజారులో గడపగడపకు వైసీపీ నిర్వహించారు. తొలుత శివకుమార్ వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. శివకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగులను, డ్వాక్రా మహిళలను, రైతులను మోసం చేసినట్లు విమర్శించారు. ఎంపీపీ తోడేటి చంటి, జడ్పీటీసీ భట్టిప్రోలు వెంకటలక్ష్మి, సర్పంచులు వేమూరి దీనమ్మ, కట్టా భారతి, మండల ఉపాధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, బొల్లిముంత పోతురాజు, మాజీ ఎమ్మెల్యే ఎంవీ శివరామకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు ఆరిగ కోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, ఆరిమండ కృష్ణారెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, భీమవరపు రామిరెడ్డి, కల్లం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, మండ్రు రాజు, పిల్లి గంగాధర్, అడపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు

ఎన్‌సీసీ విద్యార్థుల రిహార్సల్స్

తెనాలి రూరల్ : స్థానిక రణరంగ చౌక్ వద్ద ఈ నెల 12న అమర వీరుల దినోత్సవం సందర్భంగా జరగనున్న కవాతులో భాగంగా గురువారం పట్టణంలోని పలు పాఠశాలల ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. 22వ ఆంధ్రా బెటాలియన్ సీవో జావెద్ అహ్మద్ మిర్ ఆధ్వర్యంలో కవాతు గాంధీచౌక్ నుంచి మెయిన్ రోడ్డు, మార్కెట్ మీదుగా రణరంగ చౌక్ వరకు సాగింది. ఎన్‌సీసీ ఉపాధ్యాయులు పర్యవేక్షణలో కవాతులో విద్యార్థిని, విద్యార్థులు జాతీయ జెండాలు చేపట్టి విజయానందం మధ్య రిహార్సల్స్ చేశారు. రణరంగ చౌక్ వద్ద క్విట్ ఇండియా ఉద్యమంలో అమర వీరులకు గౌరవార్థం చేయాల్సిన గౌరవ వందనం, అతిథులకు స్వాగతం పలకాల్సిన తీరు వంటి అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. 22వ బెటాలియన్ సీవో జావెద్ అహ్మద్ మిర్ మాట్లాడుతూ, క్విట్ ఇండియా ఉద్యమంలో అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరపడం సంతోషకరమని, దేశం కోసం వారు చేసిన త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అందులో భాగంగా వారి గౌరవార్థం కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ బి.విజయసారధి మాట్లాడుతూ ఏటా ఆగస్టులో అమర వీరుల స్మారక దినోత్సవాన్ని జరిపేలా కౌన్సిల్ తీర్మానం చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా 2015లో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహకారంతో రణరంగ చౌక్‌ను మరింత అభివృద్ధి పరిచామని వివరించారు. 12వ తేదీన అమర వీరుల స్మారక దినోత్సవం అందరూ జయప్రదం చేయాలని కోరారు. మాజీ సైనికోద్యోగి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి డిఫెన్స్ బ్యాండ్ తెప్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ఉపాధ్యాయులు నిరంజన్‌రావు, ఉమామహేశ్వరి, వెంకట్రావు, బి.వెంకట్, అశోకవర్ధన, సుంకర హరికృష్ణ, వన్ టౌన్ సీఐ బెల్లం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మెయిన్‌రోడ్డులో కవాతు రిహార్సల్స్ చేస్తున్న ఎన్‌సీసీ విద్యార్థులు

అమరవీరుల స్మారక దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

తెనాలి రూరల్ : స్థానిక రణరంగచౌక్‌లో ఈ నెల 12న జరగనున్న అమరవీరుల స్మారక దినోత్సవ ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, అసి స్టెంట్ కమిషనర్ విజయసారధి తదితరులు పరిశీలించారు. ఆ ప్రాంతంలో గోడ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. 12న సభా కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. చైర్మన్ మాట్లాడుతూ 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ఈ ప్రాంతానికి చెందిన ఏడుగురు ఆశువులు బాశారని, వారి స్మారకార్థం రణరంగ చౌక్‌లో స్థూపాలు ఏర్పాటు చేశారని వివరించారు. సభలో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా వస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులకు సన్మానాలు జరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తెనాలి సుధాకర్, దంతాల ప్రేమ్‌కుమార్, ఆలపాటి వెంకట్రామయ్య, కన గాల నాగభూషణం, సుంకర హరికృష్ణ, అమిరినేని రాజా, డీఈ ఏసయ్య, ఏఈ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రతిరోజూ వ్యాయామంతోనే ఆరోగ్యం



మాట్లాడుతున్న శివకుమార్, ప్రొఫెసర్ ఎల్లోవన్, స్టెల్లా మేరీస్

తెనాలి కల్చరల్ : ప్రతిరోజూ వ్యాయామం చేసి ఆరోగ్య వంతులు కావాలని ఏఎస్ఎన్ విద్యా సంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక జేఎంజే మహిళా కళాశాలలో గురువారం బెటర్ హెల్త్ అండ్ ఫిట్ నెస్ మేనేజ్‌మెంట్ త్రు ఫిజికల్ ఎడ్యుకేషన్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథి శివకుమార్ మాట్లాడుతూ తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహిం చాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్స్ హానికరం అన్నారు. విద్యా కేంద్రాలు క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. టీవీ, సెల్‌ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచిం చారు. వినోదానికి ఇస్తున్న ప్రాధాన్యత ఫిట్‌నెస్‌పై లేక పోవడంతో ఊబకాయం తదితర వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎల్లోవన్ మాట్లా డుతూ దైనందిన జీవింతలో వ్యాయామం తప్పనిసరి అన్నారు. మహిళలు ముఖ్యంగా ప్రతిరోజూ నడకతో పాటు చిన్నపాటి ఆసనాలు వేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశాభివృద్ధి అన్నారు. ఏఎన్‌యు వైస్ ప్రిన్సిపాల్ పి.జాన్సన్ సదస్సులు నిర్వహించి వ్యాయామ అవసరాలను వివ రించాలన్నారు. యూజీసీ సహకారంతో నిర్వహించిన సదస్సును కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ స్టెల్లా మేరీస్, ప్రిన్సిపాల్ సిస్టర్ షైనీ, కన్వీనర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెచ్‌వోడీ అరుణ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సిస్టల్ అమూల్‌మేరీ పర్యవేక్షించారు. సదస్సులో వివిధ కళాశాలలకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

వాహనాలపై కేసులు నమోదు

తెనాలి క్రైం : అపరిమితంగా వాహనంలో ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు తప్పవని రూరల్ ఎస్ఐ డి.జయకుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన నందివెలుగు ప్రధాన రహ దారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఓవర్ లోడుతో వెళుతున్న వాహనాలను గుర్తించి ఐదు కేసులు నమోదు చేశారు. ఆయా వాహనదారులను శుక్రవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు వివరించారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

కొల్లిపర : కొల్లిపర ఎంపీడీవోగా ఎల్.విజయలక్ష్మణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం డీఆర్‌డీఏ కార్యాలయంలో పని చేస్తున్న ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఎంపీడీవోగా పనిచేసిన కె. ఉమామహేశ్వరరావు పదవీ విరమణ చేశారు. పలువురు కార్యాలయ సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.

అట్టహాసంగా తైలాభిషేక మహోత్సవాలు



వాక్యోపదేశం చేస్తున్న రెవరెండ్ డాక్టర్ అబ్దుల్ రజాక్ బాషా

తెనాలి క్రైం: నీతిమంతులు దేవునితో ఆశీర్వదింపబడతారని బైబిల్‌మిషన్ స్వస్థిశాల అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ అబ్దుల్ రజాక్ బాషా పేర్కొన్నారు. మండలంలోని హాఫ్‌పేట బైబిల్‌మిషన్ స్వస్థిశాల ఎదుట ప్రాంగణంలో గురువారం అట్టహాసంగా తైలాభిషేక మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వస్థిశాల వ్యవస్థాపక అధ్యక్షుడు రజాక్‌బాషా, తాడేపల్లిగూడెం వాస్తవ్యుడు రెవరెండ్ జాన్ ఏసురత్నం క్రీస్తు ఆరాధకులకు సభలో వాక్యోపదేశం చేశారు. దేవుడి రాజ్యం, నీతి, సమాధానం, పరిశుద్ధాత్మయందలి ఆనందమై ఉండునని తెలిపారు. ఈ విషయంలో ప్రభువైన క్రీస్తునకు దాసుడైన వాడు దేవునికి ఇష్టుడిగా చెప్పారు. దేవుడు మీ కన్నీళ్లను చూడట్లేదు అనుకోవద్దు మీ ప్రార్థనలు ఆలకించడం లేదని, మీ బాధలను ఆయన పరికించడం లేదని బాధపడవద్దన్నారు. సరైన సమయంలో నీతిమంతుడికి దేవుని సమాధానం తప్పనిసరిగా వచ్చి తీరుతుందని బోధ చేశారు. ప్రతి ఒక్కరూ నీతిమంతులై క్రీస్తు మార్గాన్ని అనుసరింపుమని ఆయన మీ కార్యములు నెర వేర్చునని వివరించారు. మధ్యాహ్న సమయంలో ఆరాధకులకు ఆశీ ర్వాద భోజనం అందజేశారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తైలాభిషేక మహోత్సవాలు వేడు కగా జరిగాయి. సభలను డి.సత్యబాబు పర్యవేక్షించారు. కార్యక్ర మంలో సంఘ కాపరులు, క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం



కొల్లిపర : పిల్లలకు తప్పనిసరిగా మీజిల్స్ రూబెల్లా టీకాలను వేయించాలని మండల వైద్యాధికారి రమావత్ శ్రీలతాబాయి అన్నారు. గురువారం కొల్లిపర ఎస్సీకాలనీలో మీజిల్స్ రూబెల్లా టీకాలను ఆరోగ్య శాఖాధికారులు ప్రారంభించారు. శ్రీలతాబాయి మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ సౌభాగ్యలత, ఆరోగ్య విస్తరణాధికారులు అందె బాలచంద్రమౌళి, ఎం.రాజయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక బలోపేతానికి కృషి మార్టులు



కొల్లిపర : మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కృషి మార్టులు దోహదపడతాయని డీఆర్‌డీఏ ఏపీఎం శ్రీమన్నారాయణ అన్నారు. గురువారం స్త్రీశక్తి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో కృషి మార్టుల ద్వారా నాణ్యమైన నిత్యావసర సరుకులను సరసమైన ధరలకు అందిస్తున్నట్లు చెప్పారు. డ్వాక్రా మహిళలు నూతనంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలంటే ముందుగా సొసైటీకి రూ.5 వేలు డిపాజిట్ చేయాలన్నారు.ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చంద్రన్న బీమాను అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ సీసీలు ప్రసన్నకుమార్, గోల్డ్‌మీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణ మందు పంపిణీ

వేమూరు : మండల కేంద్రం వేమూరులో మండల వ్యవసాయాధికారి రాగాల విజయబాబు అధ్యక్షతన గురువారం సామూహిక ఎలుకల నిర్మూలన మందును పంపిణీ చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలని, రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి బోసు, ఏఈవో శ్రీనివాస్, ఎంపీఈవోలు, రైతులు హాజరయ్యారు.

పద్యాల పోటీలు

అమృతలూరు: స్థానిక జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయశాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు పద్యాలు, వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలో జరిగిన పోటీల్లో సీనియర్స్‌లో శ్రావ్యశ్రీ, స్రవంతి, విజయసారధి జూనియర్స్‌లో సుమంత్, ఉదయ భాస్కర్, మృదుల, వర్ష, ఆయుషాదిసీమ, ప్రియాంక, సంతోషం, యశోదలక్ష్మీలు బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారి నాయుడమ్మ పర్యవేక్షించారు.

విద్యార్థులకు టీకాలు

కొల్లూరు : ఎలిమెంటరీ పాఠశాలలోని బాలబాలికలకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. గురువారం కొల్లూరులోని గౌడపాలెం, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఎనిమిది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎంఆర్ టీకాల వేశారు. 1193 మంది ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలకు ఎంఆర్ టీకాలు వేసినట్లు పీహెచ్‌సీ వైద్యుడు రవిబాబు తెలిపారు. ఇప్పటివరకు క్లష్టర్ పరిధిలో మొత్తం 5710 మంది పిల్లలకు టీకాలు వేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బంద్ విజయవంతం

కొల్లూరు : విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ బంద్ పిలుపు మేరకు గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మూతబడ్డాయి. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు బంద్‌లో భాగంగా మండల కేంద్రం కొల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూయించారు. ప్రైవేట్ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు మూసివేతను నిలిపివేయాలని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్, స్కాలర్‌షిప్‌లను పెంచాలన్నారు. పెండింగ్‌లోని స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేసి విద్యావ్యవస్థలోని అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొన్ని ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలలు కొనసాగడం గమనార్హం. బంద్‌లో ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ఓ విద్యార్థి సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు పంపిణీ

భట్టిప్రోలు : ఎన్టీఆర్, ఈఎంఎవై పథకంలో గృహాలు మంజూరయిన లబ్ధిదారులకు గురువారం ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. మండంలోని పెదలంక పాఠశాలలో గురువారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పెసర్లంకలో 20 ఎన్టీఆర్, 12 పీఎంఏవై, చింతమోటులో 8 ఎన్టీఆర్, పెదలంకలో 22 ఎన్టీఆర్, 5 పీఎంఏవై గృహాలకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేశారు. నిబంధనలకు లోబడి నిర్మాణాలను చేపడితే బిల్లులు చెల్లింపుల్లో ఇబ్బందులు ఉండవని అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకా సుధ, తహసీల్దార్ కేఎల్ ప్రసాద్, ఎంపీడీఓ గుమ్మడి సాంబశివరావు, హౌసింగ్ ఏఈ యు. గాంధీ, ఆయా గ్రామాల సర్పంచులు వేముపల్లి సునీత, పెదపూడి ప్రమీలారాణి, గోగినేని విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు శొంఠి సుబ్బారావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యోగా శిక్షణతో ప్రశంసలు


ధ్యానంలో నిమగ్నమైన విద్యార్థులు


ఏక పాదాసనంలో విద్యార్థులు

వేమూరు : మండలంలోని జంపని 8వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు యోగా శిక్షణ, క్రమశిక్షణల్లోనూ రాణిస్తున్నారు. ఇక్కడ సహ ఉపాధ్యాయినిగా పని చేస్తున్న తాడిపర్తి వెంకటలక్ష్మి 1 నుంచి 5 తరగతులు చదువుతున్న 47 మంది విద్యార్థులకు సుశిక్షణ ఇస్తున్నారు. గ్రామస్తులు, అధికారుల ప్రశంసలందుకుంటున్నారు. ఉదయం 9.15 నుంచి 9.20 గంటల వరకు విద్యార్థులతో ఓంకారం పలికిస్తారు. సాయంత్రం 3.15 నుంచి 3.45 గంటల సమయంలో ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలు, పలు రకాల ఆసనాలలో శిక్షణ ఇస్తున్నారు. భోజన విరామ సమయంలో మధ్యాహ్న భోజనానికి సహపంక్తిగా పిల్లల్ని చేర్చి, భగవంతుని ధ్యానం చేశాకే భుజించడం, ఉదయం ప్రార్థన సమయంలో సాయంత్రం బడి సమయం పూర్తి అయ్యే వేళలో దేశభక్తి గీతాలు పాడటం, నిత్యం దినపత్రికల్లోని వార్తా విశేషాలు తెలియపరచడం చేస్తుంటారు. పాఠశాలలో నేర్చుకున్న శిక్షణ, విద్యా విషయాలన్నింటిని ప్రతిరోజూ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేసేట్లు ఇక్కడ అలవరచడం విశేషం. పాఠశాలకు పెద్దలు, అధికారులు వచ్చినప్పుడు వారు చూపే క్రమశిక్షణ పద్ధతి ఎంతో ఆకట్టుకుంటోంది. అంతేకాదు ప్రతి తరగతిలోనూ, సబ్జెక్టుల వారీగా పోటీతత్వం అలవాటు చేశారు. ప్రతి నెలాఖరులో ఒక రోజున తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి పిల్లల స్థాయిని తెలియజేస్తున్నారు. పాఠశాల హెచ్‌ఎం వంకమామిడి జనార్ధనరావు ఇందుకు పూర్తిగా సహకరిస్తున్నారు. పాఠశాలకు గుర్తింపు రావడం, ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉపాధ్యాయినిని తల్లిదండ్రులు, అధికారులు ప్రశంసిస్తున్నారు. మండలంలోనే ఈ పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది అనడంలో అతిశయోక్తి లేదు.

సంస్కారవంతులు కావాలి..

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, దేశభక్తిని అలవరచుకోవడం ద్వారా సమాజంలో సంస్కారవంతులుగా గుర్తింపు పొందుతారని ఉపాధ్యాయిని వెంకటలక్ష్మి అన్నారు. ఆ మార్గంలో ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దాలన్నదే తన ఆకాంక్షగా తెలిపారు.


కర్ణ పీడాసనంలో వెంకటలక్ష్మి

పాఠశాలల బంద్



దుగ్గిరాల: విద్యార్థి సంఘాల బంద్ పిలుపుతో గురువారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలు యథావిధిగా ప్రారంభమవుతున్న సమయంలో ఎస్ఎఫ్ఐ నేతలు పాఠశాలలకు వచ్చి విద్యార్థులతో మాట్లాడి ఇళ్లకు వెళ్ళాలంటూ కోరారు. కళాశాలల, పాఠశాల విద్యార్థులతో కలిసి సమస్యలపై నినాదాలు చేశారు. వసతి గృహాల్లో సమస్యలపై స్పందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు పాఠశాల లకు వచ్చి నినాదాలు చేస్తుండగానే విద్యార్థులందరూ తరగతుల నుంచి బయటికి వచ్చేశారు.

శ్రీమహంకాళీ అమ్మవారికి పసుపు, కుంకుమల సమర్పణ



దుగ్గిరాల: మండలంలో కేఆర్ కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారికి భక్తులు పసుపు, కుంకుమలు సమర్పించారు. మంచికలపూడిలోని పోతురాజుస్వామి ఆలయం నుంచి మహిళలు ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకూ పసుపు, కుంకుమ, గాజులు, చీరెలతో తరలివచ్చారు. భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు గావించారు. మంచికలపూడి గ్రామస్తులు మూడో శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఆలయంలో అర్చకులు తారక్‌నాథ్‌శర్మ, సుబ్రహ్మణ్యశర్మలకు తాము తెచ్చిన పసుపు, కుంకుమలను అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు ధనుంజయ, మాధవరావు, కోటేశ్వరరావు, వై. స్టాలిన్, యార్లగడ్డ వెంకటరమణమ్మ, రోహిణికుమార్, పీతా జ్యోతిప్రియ జంపని మణికుమారి, కోసూరి కృష్ణప్రియ వందమందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు



దుగ్గిరాల: మండలంలోని పెదకొండూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 249 మందికి తట్టు, పొంగు నివారణకు మీజిల్స్, రూబెల్లా(ఎంఆర్) టీకాను వేశారు. ఈమని పీహెచ్‌సీకి చెందిన సూపర్‌వైజర్‌లు ఎన్.పద్మశ్రీ, కె. దుర్గాప్రసాద్, ఎస్వీ నరసింహం, హెచ్‌ఎం టి. శ్రీధర్, ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ, సునీల్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించరా..?


రహదారిపై వెళ్లుతున్న దమ్ముచక్రాల ట్రాక్టర్

పెదపూడి(అమృతలూరు): మండల పరిధిలో కోట్లాది రూపాయలతో ఇటీవల పలు ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. రహదారులపై దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు తిరగడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయి. వాటిని నిషేధించినట్లు అధికారులు పలుమార్లు హెచ్చరిస్తున్నా యజమానుల్లో మార్పులేదు. యథేచ్ఛగా దమ్ము చక్రాలను రోడ్లపై తిప్పుతున్నారు. రహదారులు దెబ్బతింటున్నాయని ప్రజలు చెబుతున్నారు. అధికారులు స్పందించి ట్రాక్టరు యజమానులకు అవగాహన కల్పించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

16న టీఎంల ఎంపిక

వేమూరు : రాష్ట్ర 32వ సబ్ జూనియర్ టెన్నికాయిట్ టోర్నమెంట్ ఈ నెల 19 నుంచి అనంతపూర్ జిల్లా కదిరిలో జరుగుతాయని గుంటూరు జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి కాట్రగడ్డ అరవిందకుమార్ తెలిపారు. జిల్లా తరపున పాల్గొనదలచిన బాలబాలికల టీంల ఎంపిక ఈ నెల 16వ తేదీ బుధవారం గుంటూరు ఆర్టీవో కార్యాలయం సమీప ఏపీ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు 2003 ఏప్రిల్ 1వ తేదీన కానీ, ఆ తర్వాత కానీ జన్మించిన వారై ఉండాలి. వివరాలకు ఎస్. చంద్రశేఖర్ సెల్ నెం.9652461361ను సంప్రదించాలన్నారు.

నూరు శాతం హాజరు ఉండాలి

ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు

కూచిపూడి (అమృతలూరు): అన్న అమృతహస్తంలో నూరు శాతం హాజరు ఉండాలని అందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు కృషి చేయాలని ఐసీడీఎస్ పీడీ సుఖజీవన్‌బాబు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని పెదపూడి, కూచిపూడి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు రిజిష్టర్ పరిశీలించారు. అన్న అమృత హస్తం మెనూ రుచి చూశారు. నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట సూపర్‌వైజర్ సుచిత్ర, హిమబిందు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి


సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుధ, సర్పంచులు

భట్టిప్రోలు : కార్పొరేట్ స్కూళ్ళకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ వాకా సుధ అన్నారు. పెదలంక పాఠశాలలో మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లోని ఏడు అంగన్‌వాడీ కేంద్రాలకు గురువారం పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామ సర్పంచులు గోగినేని విజయలక్ష్మి, పెదపూడి ప్రమీలారాణి, వేములపల్లి సునీత, ఎంపీటీసీ సభ్యుడు శొంఠి సుబ్బారావు, అమర్తలూరు సీడీపీఓ అనూరాధ, తహసీల్దార్ కేఎల్ ప్రసాద్, ఎంపీడీఓ గుమ్మడి సాంబశివరావు, సెక్రటరీ అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
వినుకొండ
16
గుంటూరు । శుక్రవారం 11, ఆగస్టు 2017

కొచ్చర్లలో గంగమ్మ కొలుపులు

ఈపూరు: మండలంలోని కొచ్చర్ల గ్రామంలో గురువారం గంగమ్మ కొలుపులను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో కొలుపులను నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గంగమ్మకు ఊరేగింపుగా బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాశం చినపుల్లయ్య, పసుపులేటి పెదకోటయ్య, ముువ్వా వీరయ్య, మేకల గోవిందు, ఓగెబోయిన రామస్వామి తదితరులున్నారు.

పెదకంచర్ల పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ సోమేపల్లి ఆదెయ్య తదితరులు

వినుకొండ రూరల్: మండలంలోని పెదకంచర్ల పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలు యక్కంటి కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు వై.రాజకుమార్‌కు గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సోమేపల్లి ఆదెయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి.శివకుమారి, ముత్తినేని హనుమంతరావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవం


యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

వినుకొండ: స్థానిక యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యూటీఎఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జెండాను జిల్లా కార్యదర్శి ఈ.వెంకటరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకొని రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా అవతరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎ.నాగేశ్వరరావు, బి.ప్రభాకర్, పీఏ జిలానీ, జి.రామారావు, జి.బాలకృష్ణ, ఎ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కనీస వసతుల్లేని ఉప్పరపాలెం

వినుకొండ రూరల్: పట్టణానికి అతి సమీపంలో ఉన్న ఉప్పరపాలెం గ్రామస్థులు కనీస వసతుల్లేక ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో 5 వేలు జనాభా నివసిస్తుండగా, 50వీధుల వరకు ఉన్నాయి. ప్రధాన రహదారి తప్ప మిగిలిన వీధుల్లో సీసీ రోడ్లు లేవు. డ్రైనేజీ నిర్మాణాలు లేక ఇళ్లలోని మురుగు నీరంతా వీధుల్లోకి వచ్చి చేరుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఆదేశాలిస్తున్నా, ఇక్కడి అధికారులు మాత్రం కనీసం పట్టించుకున్న దాఖలాల్లేవు. ప్రభుత్వాలు, పాలకులు మారినా మౌలిక సదుపాయాలు కల్పించడంలో పూర్తి వివక్షత చూపుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు స్తంభాలు ఉన్నా ఇళ్లకు విద్యుత్ సౌకర్యం, వీధి లైట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయని అంటున్నారు. వర్షాలు పడిన సమయంలో గ్రామంలో పారిశుధ్యం మరీ అధ్వానంగా ఉంటుందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



సీసీ రోడ్లు, డ్రెయినేజీ లేకపోవడంతో వర్షానికి చిత్తడిగా మారిన వీధులు



సీసీ రోడ్డు లేని ఉప్పరపాలెంలోని వీధులు

మౌలిక వసతులు కల్పించాలి..



గ్రామంలో కనీస మౌలిక వసతులు కల్పించాలి. సీసీ రోడ్లు లేక రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. వర్షం పడితే పరిసర ప్రాంతాలన్నీ చిత్తడిగా తయారవుతున్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని పరిశీలించి మౌలిక వసతులు కల్పించాలి.

- చిలకా కుమార్

రాత్రి వేళల్లో విషసర్పాలు..



రాత్రి వేళల్లో విషసర్పాల సంచారం ఎక్కువగా ఉంటుంది. వీధి లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. ఇళ్లల్లో వాడుకున్న నీరు, వర్షపు నీరు వీధుల్లోనే నిలిచి దుర్గంధం వెదజల్లుతూ ఉంది. దిక్కుతోచని స్థితిలో ఉన్నాం.

- గాదం అంకాలమ్మ

దళిత మైనార్టీలపై దాడులను అరికట్టాలి

● ఏఐవైఎఫ్ నాయకులు

వినుకొండ: మతోన్మాదులు దళిత మైనార్టీలపై చేస్తున్న దాడులను అరికట్టాలని ఏఐవైఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాంగ్‌మార్చ్ కార్యకర్తలపై మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో దాడికి నిరసనగా మతోన్మాద దిష్టిబొమ్మను గురువారం స్థానిక శివయ్యస్థూపం సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూదాల సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ దేశాన్ని మతోన్మాదుల బారి నుంచి కాపాడాలని, లేకపోతే ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు వాటిల్లుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా యువతకు ఉద్యోగాల కల్పనలో ఘోరంగా విఫలమయ్యారని, ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎస్. అంబేద్కర్, షేక్ కరీం, నాగాంజి, రవి, లక్ష్మయ్య, సత్యనారాయణ, దివాకర్, కోటి, కిరణ్ తదితరులున్నారు.


మతోన్మాద దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

మక్కెనకు నాదెండ్ల పరామర్శ

వినుకొండ: పితృ వియోగంతో బాధపడుతున్న డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావును పీసీసీ ఉపాధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ గురువారం స్థానిక రాజీవ్‌ఫౌండేషన్ కార్యాలయంలో పరామర్శించారు. మనోహర్ మాట్లాడుతూ చినరామయ్య కాంగ్రెస్‌వాదిగా పార్టీ బలోపేతానికి కృషి చేశారని, తండ్రి అడుగుజాడల్లో మక్కెన కూడా నడుస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారన్నారు. చినరామయ్య మృతి వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు.


చినరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మనోహర్

ఆటోలో తరలిస్తున్న గుట్కా ప్యాకెట్ల పట్టివేత

వినుకొండరూరల్: స్థానిక మార్కాపు రంరోడ్డులోని రావిచెట్టు వద్ద ఆటోలో గుట్కా ప్యాకెట్లు ఉన్నాయన్న సమాచారం మేరకు ఎస్ఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ బృందం గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక ఆటోలో గుట్కా ప్యాకెట్లను వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఏపీ07టీడీ 1820 ఆటోలో ఉన్న రూ.20వేలు విలువ చేసే నాలుగు బస్తాల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటిని జిల్లా ఫుడ్ఇన్‌స్పెక్టర్‌కు పంపించడం జరిగిందన్నారు. కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.


స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లతో ఎస్ఐ శ్రీనివాసరావు

ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలు

నూజెండ్ల : ఆటో ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పలపాడు గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద గురువారం జరిగింది. తెల్లబాడు గ్రామానికి చెందిన ఎన్. వెంకట్రావు వినుకొండ నుంచి వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని వినుకొండ ప్రభుత్వ సుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఈపూరు ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా నాగేశ్వరరావు

ఈపూరు: ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా నాగేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మేనేజర్‌గా పనిచేస్తున్న మనోజ్‌కుమార్ బదిలీపై వైజాగ్ వెళ్లారు. భీమవరం నుంచి నాగేశ్వరరావు బదిలీపై వచ్చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు సమస్యలు లేకుండా లావాదేవీలు సక్రమంగా జరిగేలా చూస్తానని అన్నారు. ప్రస్తుతం పంటల సాగు సమయం కాబట్టి పంట రుణాల కోసం వచ్చే రైతులు సమన్వయం పాటించాలని అన్నారు.

గ్రామసభలు

ఈపూరు: మండలంలోని బొగ్గరం, గుండేపల్లి గ్రామాల్లో గురువారం హౌసింగ్ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పల్స్ సర్వే సందర్భంగా గృహాలు లేని కుటుంబాలను గ్రామసభలో ప్రకటించి వివరాలు తెలుసుకున్నారు. అర్హులైన వారు ఎవరైనా ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమాల్లో హౌసింగ్ ఏఈ సాంబయ్య, జన్మభూమికమిటీ సభ్యులు తదితరులున్నారు.

సినిమా గైడ్

అరుణ	నక్షత్రం
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	లై

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ ఛైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలున్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411238

హాస్టళ్ల మూసివేతను నిలిపివేయాలి

విద్యాసంస్థల బంద్ విజయవంతం

వినుకొండ: సంక్షేమహాస్టళ్ల మూసివేతను నిలిపివేయాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఐక్యకార్యాచరణ పిలుపుమేరకు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు, మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. మాతృభాషలో విద్యాబోధనను కొనసాగించి జీవోనెం. 14ను రద్దు చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని విద్యాశాఖ అధికారులు అరికట్టాలని, దీనిపై సమగ్రచట్టం చేయాలని సూచించారు. ప్రభుత్వమే విద్యాసంస్థలను ఏర్పాటు చేసి కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కార్పొరేట్ శక్తులకు అందించకుండా కార్మికులకే అందించి సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కె.కరీంబాషా, కేవీ నాగాంజి, సంధాని, సత్యనారాయణ, రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు రామాంజనేయులు, బాలూనాయక్, సాగర్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

చుక్కల భూములపై 67 దరఖాస్తులు

తహసీల్దార్ కోటేశ్వరరావు

శావల్యాపురం: మండలంలో ఇప్పటివరకు చుక్కల భూములపై 67 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కారుమంచి గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు చుక్కల భూములపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ చుక్కల భూములు ఉన్న రైతులు మీసేవ ద్వారా ఫారం-3 పూర్తి చేసి తమ వద్ద ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అనంతరం వాటిని పరిశీలించి జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, సర్పంచ్ మల్లాపరపు నాగమ్మఏసయ్య, డీటీ పుల్లారావు, వీఆర్వో వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ కోటేశ్వరరావు

సమస్యలను పరిష్కరిస్తాం: తహసీల్దార్ సాంబశివరావు

నూజెండ్ల: గ్రామాల్లో రైతులు ఎదు ర్కొంటున్న రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తహసీల్దార్ కె.సాంబశివరావు అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గురువారం చుక్కల భూములపై గ్రామసభ నిర్వహించారు. ఈ సం దర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యలపై మీసేవలో దరఖాస్తు చేసుకోవడం ద్వారా సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాసరయ్య, వీఆర్వో కరిముల్లా, సర్పంచ్ రొడ్డా నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు సాయం

బొల్లాపల్లి: మండలంలోని గరికపాడు పంచాయతీ చక్రయపాలెం తండాలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద బాధితులు బాణావత్ బాలూనాయక్, చిన్న దేవిబాయి, బుజ్జినాయక్, భూక్యా బాలునాయక్ కుటుంబాలకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వంటసామాగ్రి, దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వాసుదేవరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు కె.గుండ్యానాయక్, కె.చంద్రునాయక్, వి.హేమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థికసాయం చేస్తున్న టీడీపీ నేతలు

రోడ్డుపై నిలిచిన వర్షపునీరు



రోడ్డుపై పారుతున్న వర్షపునీరు

శావల్యాపురం: శావల్యాపురం నుంచి కారుమంచి వెళ్లే రహదారికి ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో బుధ, గురువారాల్లో కురిసిన వర్షాలకు స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల రోడ్డు తటాకంలా మారింది. ఇటీవల వచ్చిన డీఎల్‌పీవో నీరు నిల్వ ఉండకుండా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని సమస్యను పరిష్కరించాల్సిందిగా గ్రామస్థులు కోరుతున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

● వైద్యాధికారి సునీల్‌నాయక్

వినుకొండరూరల్ : ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతిఒక్క విద్యార్థి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సునీల్‌నాయక్ సూచించారు. మండలంలోని ఉప్పరపాలెం, తిమ్మాయిపాలెం, పానకాలపాలెం, దొండపాడు, పిట్టంబండ గ్రామాల్లో 760మందికి గాను 656మంది విద్యార్థులకు గురువారం వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, ఏఎన్ఎంలు రాణి, నూర్జహాన్, ఆరోగ్య, ఆశ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహార లోపాలు లేకుండా చూడాలి

● ఎంపీడీవో రవికుమార్

నూజెండ్ల: గ్రామాల్లోని బాలింతలు, గర్భిణులు, పిల్లల్లో పౌష్టికాహారం లోపం లేకుండా చూడాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని ఎంపీడీవో టి.రవికుమార్ అన్నారు. మండలంలోని దాట్లవారిపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు కావాల్సిన వస్తువులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు నిరంతరం గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, చిన్నా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు

నూజెండ్ల: మండలంలోని తెల్లబాడు గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం పి.శివకుమారి, ఉపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు, రవితేజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ చిరంజీవి, హెచ్ఎం కోటేశ్వరమ్మ, కె.బాలకృష్ణరావు, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

నేడు మోడల్ పాఠశాల హాస్టల్ ప్రారంభోత్సవం

నూజెండ్ల: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించనున్నట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సుచిత్ర గురువారం తెలిపారు. మధ్యాహ్నం 2.30కు హాస్టల్‌ను ప్రారంభించడం జరుగుతుందని, 100 మంది విద్యార్థినులకు వసతి గృహం ద్వారా లబ్ధి చేకూరనుందన్నారు.

బొల్లాపల్లి ఆదర్శ పాఠశాల హాస్టల్..

బొల్లాపల్లి: స్థానిక ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను శుక్రవారం స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ కె.పాపయ్య గురువారం తెలిపారు. హాస్టల్ ప్రారంభం వల్ల విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయన్నారు.

కూరగాయల సాగు లాభదాయకం



నూజెండ్ల : కూరగాయల పంటలు రైతులకు లాభసాటి ఆదాయాన్ని చేకూరుస్తాయని ఉద్యానవన శాఖ అధికారి పి. శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పమిడిపాడు, రవ్వవరం గ్రామాల్లో సాగు చేస్తున్న కూరగాయల పైర్లను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తీగజాతి కూరగాయలైన సొర, బీర, పొట్ల, కాకర, దొండ తదితర పంటల సాగు ద్వారా రైతులకు ప్రతినిత్యం ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు ప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి, రైతులు గాంధీ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.